ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY





గురువారం 13 - 8 - 2026 | Thursday, August,13, 2026 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి : 16 సంచిక : 126 | VOL.No: 28 ISSUE NO : 126 | www.visionandhra.in



- పార్లమెంటరీ కమిటీ కీలక సిఫార్సు
- ప్రైవేట్ ఆసుపత్రుల రూమ్ చార్జీలపై పార్లమెంటరీ కమిటీ సిఫార్సు
- 3-స్టార్ హోటల్ అద్దెను ప్రామాణికంగా తీసుకోవాలని సూచన
- ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల చికిత్స ఖర్చులో భారీ వ్యత్యాసం
- వైద్య పరీక్షల ధరలను కూడా నియంత్రించాలని నివేదికలో సిఫార్సు

## ఆసుపత్రుల రూమ్ చార్జీలకు
# పరిమితి..

న్యూఢిల్లీ,ఆగస్టు,12:

**దేశంలోని మెట్రో నగరాల్లో ప్రైవేటు ఆసుపత్రులు వసూలు చేస్తున్న గది అద్దెలకు పరిమితి విధించాలని పార్లమెంటరీ స్థాయీ సంఘం సిఫార్సు చేసింది. ఆయా ఆసుపత్రుల సమీపంలోని 3-స్టార్ హోటళ్ల సగటు అద్దె కంటే ఈ ఛార్జీలు అధికంగా ఉండకూడదని స్పష్టం చేసింది. పెరుగుతున్న వైద్య ఖర్చులను అదుపులోకి తీసు కువచ్చి, రోగులపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా కమిటీ ఈ కీలక సూచనలు చేసింది. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖకు సంబంధించిన పార్లమెంటరీ స్థాయీ సంఘం తన 176వ నివేదికలో ఈ సిఫా ర్సులను పొందుపరిచింది.**

'ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల అందుబాటు-స్తోమత' పేరిట రూపొందించిన ఈ నివేదికను ఆగస్టు 7న పార్లమెంటు ఉభయ సభల్లో ప్రవేశపెట్టారు. ఆసుపత్రుల్లోని మౌలిక సదుపాయాలు,సేవలను బట్టి గదిఅద్దెల్లో భారీ వ్యత్యాసాలు ఉన్నాయని, తక్షణమే వీటిని హేతుబద్ధీకరించాలని కమిటీ సూచించింది. ఈ నిబంధన కేవలం ప్రాథమిక గది అద్దెకే వర్తిస్తుందని, రెసిడెంట్ డాక్టర్, నర్సింగ్, భోజనం ఖర్చులను ఆసుపత్రులు అదనంగా వసూలు చేసుకోవచ్చని స్పష్టంచేసింది. జాతీయన మూనా సర్వే (2025) గణాంకాలను కమిటీ ఈ సందర్భంగా ఉటంకించింది. ప్రభుత్వ ఆసుపత్రిలో సగటు చికిత్స వ్యయం రూ.6,631గా ఉండగా, ప్రైవేటు ఆసుపత్రుల్లో అదిరూ. 50,508గా ఉందని పేర్కొంది. ఉదాహరణకు, ముంబైలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో సింగిల్ రూమ్ అద్దె రోజుకు రూ.6,000నుంచి రూ.12,000వరకు ఉండగా, సమీపంలోని 3-స్టార్ హోటళ్లలోఅది రూ.2,500 నుంచి రూ.4,500 మధ్యే ఉందని నివేదికలో వివరించింది. గది అద్దెలతో పాటు ప్రైవేటు ఆసుపత్రులలోని కీలక చికిత్సలు, వ్యాధి నిర్ధారణ పరీక్షల ధరలను కూడా నియంత్రించేలా ఒక చట్టబద్ధమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. చికిత్స ప్రారంభించడానికి ముందే అంచనా వ్యయాన్ని రోగులకు వివరించాలని సూచించింది. అయితే,హోటళ్లతో ఆసుపత్రులను పోల్చడం సరికాదని,ఆసుపత్రుల్లోని వైద్య సేవలు, సిబ్బంది, మౌలిక సదుపాయాలు హోటళ్లతో పోలిస్తే భిన్నంగా ఉంటాయని కొన్ని ఆసుపత్రుల యాజమాన్యాలు అభిప్రాయపడ్డాయి. ప్రస్తుతం ఇవి సలహా పూర్వక సిఫార్సులు మాత్రమే కాగా, వీటి అమలు కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.



## సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు,
# రీల్స్‌తో జాగ్రత్తగా ఉండాలి
## మాజీ రాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ...
### ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ ఆవిష్కరించిన మోడీ

న్యూఢిల్లీ,ఆగస్ట్12:

భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయంఫ్ ఆఫ్‌ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గదర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక దిశలో రామ్‌నాథ్ గొప్ప కృషి చేశారని, ఆయన చేసిన సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయని తెలిపారు. 'నాకు కోవింద్ చాలా కాలంగా తెలుసు. ఆయన సామర్థ్యాలను నేను సుదీర్ఘకాలంగా తెలుసుకునే అవకాశం లభించింది. ఈఆత్మకథ భారత ప్రజాస్వామ్యం, సమాజానికి చిరస్మరణీయ వారసత్వంగా నిలుస్తుం ది. రాష్ట్రపతి పదవిలో ఉన్న సమయంలో కోవింద్ ఇచ్చిన సూచనలు,చూపిన ప్రత్యేకమైన ఆప్యాయత నాకు ఎంతో విలువైన ఆస్తిగా నిలిచాయి. ఆయన జీవిత అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్ల నుంచి దేశ యువత ఎంతో నేర్చుకోవచ్చు. ఆయన ఆలోచనలు, అనుభవాలను కొత్త తరం తెలుసుకోవాలి.పుస్తకాని కి ట్రయంఫ్ఆఫ్‌ది ఇండియన్‌రిపబ్లిక్ అనే పేరు పెట్టడంఎంతోసముచితం. కోవింద్‌జీవితంలో ఎదు రైన పోరాటాలు వ్యక్తిగతమైనవే కానీ.వాటి ఫలితం గా సాధించిన విజయం మాత్రం భారత గణతంత్రానికి,దేశ ప్రజాస్వామ్యానికే చెందుతుందన్న సందేశం ఈ శీర్షికలో ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు.

## గోదావరి నది జలాలను పూర్తిస్థాయిలో
# వినియోగించుకోవాలి



### గోదావరి జలాల వినియోగంపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు
కాళేశ్వరం బ్యారేజీల భద్రతపై ఎన్డీఎస్ఏ సూచనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం
భూ నిర్వాసితులకు పరిహారం వెంటనే చెల్లించేందుకు కార్యాచరణకు ఆదేశం

హైదరాబాద్,ఆగస్టు,12:

గోదావరి నది జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల ద్వారా నీటి ఎత్తిపోతల (లిఫ్ట్) ప్రక్రియను ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నీటిపారు దల శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సిఫార్సుల మేరకు ప్రస్తుతం సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలలో నీటిని నిల్వ చేయడం లేదని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఎన్డీఎస్ఏ మార్గదర్శకాలను అధికారులు కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.

దేవాదుల ప్రాజెక్టులో తొమ్మిది పంపుల ద్వారా నీటినిలిఫ్ట్ చేయడం కీలక మని, అక్కడ ఎదురవు తున్న చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

వివిధ ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతులకు చెల్లించాల్సిన పరిహారంపై కూడా ఈ సమావేశంలో సమీక్షించారు. ముంపునకు గురయ్యే గ్రామాలు, పెండింగ్ పరిహారం, సమగ్ర నివేదికలు అందజే యాలని రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులను ఆదేశించారు. బాధితులకు త్వరితగతిన పరిహారం చెల్లిస్తేనే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టులను నింపడానికివీలవుతుందని ఆయన పేర్కొన్నారు. గట్టు,గుడెందొడ్డి ఎత్తిపోతల పథకాల సామర్థ్యం పెంపుపై తగిన అధ్యయనం చేయాలని, గుడెం దొడ్డి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు కన్సల్టెంట్‌ను నియమించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మారిన పాక్ వ్యూహం..

## ఉగ్ర సంస్థలపై ఐఎస్ఐ పట్టు



- లష్కరే, జైష్, హిజ్బుల్ కార్యకలాపాలను నేరుగా పర్యవేక్షిస్తున్న ఐఎస్ఐ
- ఇప్పటివరకు ఈ మూడు సంస్థలకు వేర్వేరు కమాండ్ కేంద్రాలు
- ఇక్బాల్, ఒవైజ్ అనే ఇద్దరు ఐఎస్ఐ అధికారుల పర్యవేక్షణలో 3 సంస్థలు
- భారత్‌లోకి చొరబాట్ల విషయంలోనూ ఐఎస్ఐ కొత్త విధానం
- ముగ్గురితో కూడిన బృందాలను పంపుతున్నట్లు సమాచారం

జమ్మూకశ్మీర్,ఆగస్టు,12:

పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్ర సంస్థల కార్యకలాపాల తీరు మారినట్లు భారత నిఘా వర్గాలు గుర్తించాయి. ఆపరేషన్ సిందూర్‌తర్వాత లష్కర్-ఏ-తోయిబా, జైష్-ఏ-మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్‌ల కార్యకలాపాలపైపాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ నేరుగా పట్టు సాధించినట్లు సమాచారం. ఇప్పటివరకు ఈ మూడు సంస్థలకు వేర్వేరు కమాండ్ కేంద్రాలు ఉండేవి. చొరబాట్లు, ఇతర కార్యకలాపాలను ఆయా సంస్థల నేతలు,హ్యాండ్లర్లు పర్యవేక్షించేవారు. తాజాగా ఈ విధానాన్ని మార్చినట్లు అధికారులు తెలిపారు. బ్రిగేడియర్ ఇక్బాల్, కల్నల్ ఒవైజ్ అనేఇద్దరు ఐఎస్ఐ అధికారులు మూడు సంస్థల కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. వారి అనుమతి తర్వాతే కీలక చర్యలు ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.

చొరబాట్ల విషయంలోనూ ఐఎస్ఐ కొత్త విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో ఐదా రుగురు ఉగ్రవాదులు కలిసి చొరబడేందుకు ప్రయత్నించేవారు. ఇప్పుడు ముగ్గురితో కూడిన బృందాలను పంపుతున్నట్లు అధికారులు తెలిపారు. లష్కర్, జైష్, హిజ్బుల్ నుంచి ఒక్కొ క్కరు ఉండేలా బృందాలను ఏర్పాటు చేస్తున్న ట్లు చెప్పారు. నియంత్రణ రేఖ అవతల 500 మందికిపైగా ఉగ్రవాదులు భారత్‌లోకి చొర బడేందుకు సిద్ధంగా ఉన్నట్లు నిఘాసంస్థలు గతంలో గుర్తించాయి. ఆఫ్ఘనిస్థాన్, ఆఫ్రికాలో ఉన్న నెట్‌వర్క్‌ల ద్వారా యువతను ప్రభా వితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నట్లు చెప్పారు. ఎంపికైన యువతకు ఒంటరిగా దాడులు చేయడం, స్థానిక వస్తువులతో ఐఈడీల తయారీపై శిక్షణ ఇచ్చే అవకాశం ఉందని అధికారులు వివరించారు. దాడులకు పాకిస్థాన్ సంబంధం బయటపడకుండా జాగ్రత్త పడటమే ఈ వ్యూహం వెనుక ఉద్దేశమని తెలిపారు. ఉగ్ర సంస్థలపై నేరుగా నియంత్రణ తీసుకోవడం ద్వారా కార్యకలాపాల్లో సమన్వయం పెంచాలని ఐఎస్ఐ ప్రయత్నిస్తున్నట్లు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# కాంగ్రెస్ హత్యా రాజకీయాలు

### వెంకటేశం హత్య కేసులో కాంగ్రెస్ చోటామోటా నాయకులను అరెస్టు చేశారు: కేటీఆర్

సిరిసిల్ల, ఆగస్టు 12:

కాంగ్రెస్ హత్యా రాజకీయాలు చేస్తోం దని, వెంకటేశం హత్య కేసులో కాంగ్రెస్ చోటామోటానాయకులను అరెస్టు చేశారని, వారు పాత్రధారులని, అసలు సూత్రధారులను వదిలి పెట్టబోమని, సమగ్ర దర్యాప్తు జరిపి ఘటన వెనుక ఉన్న బాధ్యులు, సూత్రధారులు ఎవరైనా సరే వెలుగులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పోలీసులను కోరారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తారక రామానగర్‌కు చెందిన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం ఇటీవల హత్యకు గురయ్యాడు. ఆ కుటుంబాన్ని కేటీఆర్ పరా మర్శించి భరోసా కల్పించారు. వెంకటేశం కూతురు ప్రసన్న పేరుతో రూ 3 లక్షలబాండ్, కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రస న్న చదువు బాధ్యతలను తాను తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ హత్య ఘటనను రాజకీయ కోణంలో చూడ కుండా,



ఒక కుటుంబానికి జరిగిన అన్యాయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని పోలీసు అధికారులను కోరారు. ఇందులో రాజకీయా లు అవసరంలేదని, దీని వెనుక ఎంత పెద్దవాళ్లున్నా వారిని బయటకు తీసుకురా వాలని, బాధితకుటుంబానికిన్యాయం చేయాలని కోరారు. వెంకటేశం మృతిని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందన్న ఆరోపణ లను కూడా ప్రస్తావిస్తూ, ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు. వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు వదిలిపెట్టబోమని, నేరం వెనుక ఎవరు ఉన్నారు.. కుట్ర చేసింది ఎవరు.. నేరానికి పాల్పడింది ఎవరు అనే విషయాలను పూర్తిగా బయటకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## కళ్యాణలక్ష్మి,షాదీముబారక్‌లకు
# హైకోర్టు బ్రేకులు..!




## పథకాలు నిలిపివేత

హైదరాబాద్,ఆగస్టు 12:

తెలంగాణ రాష్ట్రంలో పేద వర్గాల మహిళల వివాహాల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక 'కల్యాణలక్ష్మి', 'షాదీముబారక్' పథకాల అమలుపై తెలంగాణ హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. శాసనసభలో ఎలాంటి చట్టబద్ధత కల్పించకుండా, కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని పంపిణీ చేయడం రాజ్యాంగ విరుద్ధమంటూ న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఎలాంటి చట్టపరమైన ఆమోదం లేకుండా జీవోల ద్వారా తెచ్చిన పథకాలకు నిధులు వెచ్చించడం చెల్లదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో గతంలోనే వివరణ ఇస్తూ కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించినప్పటికీ, నాలుగు వారాల గడువు ముగిసినా రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడాన్ని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఉన్నత న్యాయస్థానం, ఈ పథకాల అమలును నిలిపివేస్తూ స్టే విధిస్తూనే, తదుపరి విచారణను నాలుగు వారాల పాటు వాయిదా వేసింది.

# రెండు నియోజకవర్గాల మధ్య నలిగిపోతున్న ఊరుకొండ

## - ఓటు జడ్చర్లకు, పాలన కల్వకుర్తికి, జిల్లా నాగర్‌కర్నూల్‌కు.. - మండల గ్రామాల గందరగోళం..




**ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, విజన్ ఆంధ్ర, ఆగస్ట్ 12:** నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం పరిపాలనాపరంగా అతిపెద్ద గందరగోళానికి కేంద్రంగా మారింది. జిల్లా మహబూబ్‌నగర్‌కు, కలెక్టరేట్ నాగర్‌కర్నూల్‌కు, ఓటు జడ్చర్లకు, పాలన కల్వకుర్తికి అంటూ ప్రజలు నాలుగు వైపులా తిరుగుతున్న దుస్థితి ఏర్పడింది.

దాదాపు మండల గ్రామాలలో ఉన్న జనాభా ప్రకారం ఈ మండలం తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో కలిసింది. కానీ ఓటు హక్కు మాత్రం జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోనే ఉంది.

**కేసీఆర్ హయాంలో వచ్చిన రెవెన్యూ డివిజన్**

2016లో నూతన జిల్లాల ఏర్పాటు సమయంలో కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ కోసం అన్ని పార్టీల నాయకులు, తెలంగాణ ఉద్యమ నేతలు, విద్యార్థి సంఘాలు, యువత, ఉద్యోగులు గట్టిగా పోరాటం చేశారు. వారి కృషి ఫలితంగా ఊరుకొండతో పాటు వెల్దండ, చారగొండ, వంగూరు మండలాలను కలిపి కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ ఏర్పాటైంది. ఫలితంగా ఇప్పుడు ఊరుకొండ మండలానికి సంబంధించిన ఆర్డీవో, డిఎస్పి,పోలీస్ సర్కిల్, సబ్-రిజిస్ట్రార్, ఇతర అన్ని శాఖల కార్యాలయాలు కల్వకుర్తికే ఉన్నాయి. ఏ చిన్న పని ఉన్నా ప్రజలు 20 కి.మీ ప్రయాణించి కల్వకుర్తి వెళ్లాల్సి వస్తోంది.

**ఎవరిది బాధ్యత? తేలని సమస్య**

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి "ఓట్లు మా నియోజకవర్గంలో పడ్డాయి, అభివృద్ధి బాధ్యత మాది" అనే కోణంలో ఉన్న,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి "రెవెన్యూ డివిజన్ మా పరిధిలో ఉంది, మేము చూసుకుంటాం"అనే ధోరణిలో ఉన్న కానీ గ్రౌండ్‌లో మాత్రం రెండు వైపులా ఫైళ్లు పెండింగ్‌లో ఉంటున్నాయి అని అక్కడి ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. "ఓటు అడగడానికి ఒకరు, పని కోసం ఇంకొకరి దగ్గరికి వెళ్లాలంటే చివరికి మాకు మిగిలేది నిరాశే" అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనతో ఆశ**

కొద్ది రోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డి ఊరుకొండ పర్యటనలో స్థానిక దేవాలయ అభివృద్ధికి 10 కోట్లు ప్రకటించారు. నూతన మండలం కావడంతో ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీస్ శాఖ వంటి కార్యాలయాలు ఇంకా అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. నూతన భవనాల కోసం స్థల సేకరణ ప్రక్రియ ఇప్పుడు మొదలైంది.

**గ్రామ స్థాయిలో తీవ్ర ఇబ్బందులు**

రోడ్లు దాదాపుగా కొన్ని గ్రామీణ రోడ్లు బాగాలేక, వర్షానికి చాలా వరకు రాకపోకలు నిలిచిపోతాయి అని, తాగునీరు కోసం మిషన్ భగీరథ సరిగా కొన్ని చోట్ల అమలు కావడం లేదనే సమస్యలు ఉన్నాయని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. వేసవిలో బోర్లపైనే ఆధారపడే పరిస్థితి వస్తుందని అన్నారు. వైద్యం విషయంలో పీహెచ్ సి లో సిబ్బంది కొరత కూడా ఉంటుందని, అత్యవసరానికి కల్వకుర్తి లేదా నాగర్‌కర్నూల్ వెళ్లే జిల్లాకు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. అలాగే విద్య విషయంలో జూనియర్ కాలేజీ లేకపోవడంతో ఇంటర్ విద్యార్థులు రోజూ 20 కి.మీ ప్రయాణం చేసి కల్వకుర్తి మరియు మిడ్జిల్ వంటి మండలాలకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. పాలన పరంగా ఒక పని కోసం జిల్లా నాగర్‌కర్నూల్, రెవెన్యూ కోసం కల్వకుర్తి, రాజకీయం కోసం జడ్చర్ల అంటూ 3 చోట్ల తిరగాల్సిన దుస్థితి ఉందని అంటున్నారు.

**ఇద్దరు ఎమ్మెల్యేలకు ప్రజల విజ్ఞప్తి**

"రాజకీయాలు పక్కన పెట్టి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మరియు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి సంయుక్తంగా ఒక అభివృద్ధి కమిటీ వేసి ఊరుకొండను ఆదుకోవాలని,లేకుంటే గ్రామాల భవిష్యత్తు అంధకారమే" అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎండిపోతున్న పంటలు... ఎల్ నినో ప్రభావం..



**ఒంగోలు, :** మార్కాపురం జిల్లా కనిగిరి నియోజకవర్గంలో నిమ్మసాగు ఎక్కువగా ఉంది. మార్కాపురం, కనిగిరి, వైపాలెం, గిద్దలూరు, దర్శి, కొండేపి, కందుకూరు నియోజకవర్గాల్లో 4 వేల హెక్టార్లలో సాగుచేస్తుండగా.. కేవలం కనిగిరి ప్రాంతంలోనే 2 వేల హెక్టార్లు సాగు చేస్తున్నారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం నిమ్మసాగుపై చూయించింది. ఆగస్టు రెండో వారం వస్తున్నా ఇప్పటి వరకు చినుకు జాడ లేకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడకపోతే నిమ్మ చెట్లు ఎండిపోయే ప్రమాదం ఉంది.రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతం ఏదైనా ఉందంటే అది పశ్చిమ ప్రకాశమే.. ప్రస్తుత మార్కాపురం జిల్లా. వ్యవసాయం మినహా మరేయితర పరిశ్రమలు లేని ఏకైక జిల్లా మార్కాపురం. వ్యవసాయం కూడా కేవలం వర్షాల మీద మాత్రమే ఆధారపడాలి. వర్షాలు పడితేనే ఇక్కడ ప్రజలకు పంటలైనా, నీళ్లైనా.. ఏదైనా వర్షమే ఆధారం. ఎలాంటి పంట కాల్వలు లేని జిల్లా కూడా మార్కాపురమే! గతేడాది మొంథా తుఫాను పుణ్యమా అంట వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు నిండి నీటికి ఇబ్బంది లేకుండా ఉంది. కానీ, ఈ ఏడాది ఆగస్టు మొదటి వారం గడుస్తున్నా కనీసం చినుకు కూడా లేదు. ఈ ఎల్‌నినో ప్రభావం రైతులపై ఎక్కువగా పడింది.మార్కాపురం జిల్లాలో బోరు కింద పండించే పంటలు కంటే వర్షాల మీద ఆధారపడి పండేంచేవే ఎక్కువ. హార్టికల్చర్ కింద మాత్రం కనిగిరి, మార్కాపురం నియోజకవర్గాల్లో నిమ్మ సాగు మాత్రం కొన్ని ప్రాంతాల్లో ఉంది. ఇప్పుడు ఆ నిమ్మ సాగు కూడా ప్రమాదంలో పడింది. ఈ ప్రాంతం నుంచి బెంగళూరు, హైదరాబాద్‌కు నిమ్మకాయలు ఎక్కువగా ఎగుమతి అవుతుంటాయి. రోజుకు కొన్ని వందల బస్తాలను రైతులు ఎగుమతి చేస్తుంటారు.గతేడాది మొంథా తుఫాను తర్వాత చెప్పుకోదగ్గ వర్షాలు ఇప్పటి వరకు నమోదుకాలేదు. ఎండలు ఎక్కువగా నమోదు కావడం, వర్షాలు లేకపోవడంతో భూగర్భజలాలు అడుగంటాయి. దాంతో కనిగిరి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని నిమ్మ తోటలు ఎండిపోతున్నాయంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కనిగిరి, హనుమంతునిపాడు, వెలిగండ్ల, సీఎస్‌పురం, పామూరు, పీసీపల్లి మండలాల్లో రెండు వేల హెక్టార్లలో నిమ్మసాగు చేస్తున్నారు. ఏటా జూలై చివరి వారం నుంచి అయినా ఈ ప్రాంతంలో వర్షాలు నమోదయ్యేయి. కానీ ఈ ఏడాది ఇప్పటి వరకు చినుకు జాడే లేదు. దాంతో ఎండల ధాటికి నిమ్మకాయలు గిడసబారిపోతున్నాయి. కాయ పరిమాణం కూడా తక్కువగా ఉంటుంది. ఈ కారణంతో రూ. 80 నుంచి రూ. 100 పలకాల్సిన నిమ్మ ధర రూ. 50కు మించి పెరగడం లేదు. వర్షాలు పడకపోతే ఈ ఏడాది నిమ్మ చెట్లు పూర్తిగా ఎండిపోయే పరిస్థితికి వస్తాయంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# టార్గెట్ లోకేష్.. డీఎస్సీపైనే వైసీపీ పోరాటం

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయం ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్న శాసనసభ వర్షాకాల సమావేశాలతో కొత్త మలుపు తిరగనుంది. ఇటీవల కాలంలో అధికార కూటమి ప్రభుత్వంపై ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సమరశంఖం పూరిస్తూ వరుస ఉద్యమాలకు శ్రీకారం చుట్టింది. అందులో ముఖ్యంగా మెగా డీఎస్సీ నియామకాలపై అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు జరిగాయంటూ నిర్వహించిన నిరసనలు, సమావేశాలు, రిలే నిరాహార దీక్షలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వీధుల్లో పోరాడిన వైఎస్సార్‌సీపీకి, అభియోగాల్లో నిజాయితీ ఉంటే అసెంబ్లీ సమావేశాలకు వచ్చి ప్రత్యక్ష చర్చకు దిగాలి అని అధికార పక్షం విసిరిన చాలెంజ్ ఇప్పుడు ప్రధాన రాజకీయ పరీక్షగా మారింది.మెగా డీఎస్సీ వివాదంపై పారదర్శకమైన చర్చ జరపాలనే విజ్ఞప్తులతో వైఎస్సార్‌సీపీ నేతలు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని ఇటీవల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తోసిపుచ్చడం ప్రతిపక్షానికి ఊహించని చట్టపరమైన షాక్‌గా మారింది. రాజకీయ లబ్ధి కోసం వేసే పిల్‌లను అనుమతించలేమని న్యాయస్థానం స్పష్టం చేయడంతో, ఈ అంశాన్ని న్యాయపోరాటం కంటే సభా వేదికగానే తేల్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం తమ పారదర్శకతను నిరూపించుకునేందుకు సిద్ధంగా ఉన్నామని చెబుతుండటంతో, ఇప్పుడు వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ వేదికను వాడుకుంటుందా లేదా అనే అంశంపై సోషల్ మీడియా, రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు జోరందుకున్నాయి.అసెంబ్లీకి హాజరయ్యే విషయంలో వైఎస్సార్‌సీపీ ముందున్న అతిపెద్ద సవాలు ప్రతిపక్ష హోదా గుర్తింపు . తగినంత సంఖ్యాబలం లేదన్న కారణంతో స్పీకర్ స్థానం ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంతో వైఎస్సార్‌సీపీ గత సమావేశాలను బహిష్కరించింది. అయితే, ఇప్పుడు డీఎస్సీ వంటి అత్యంత ప్రజాదరణ పొందిన ఉద్యమం చేతిలో ఉండటంతో, నిరసనను సభ బయటకే పరిమితం చేస్తే.. ప్రభుత్వ సవాల్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకే వైఎస్సార్‌సీపీ పారిపోయింది అని అధికార పక్షం ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే అవకాశం ఉందని భావిస్తున్నారు.మరోవైపు, అధికార కూటమి నేతలు సైతం శాసనసభ వేదికగా ప్రతిపక్షాన్ని గణాంకాలతో నిలదీసేందుకు పక్కా నివేదికలతో సిద్ధమవుతున్నారు. తమ ప్రభుత్వంలో కల్పించిన ఉద్యోగ అవకాశాలు, స్పోర్ట్స్ కోటా పరిశీలన పద్ధతులను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సభ ముందు ఉంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు సభకు వస్తే డీఎస్సీతో పాటు శాంతిభద్రతల అంశం, ఇటీవల ఎమ్మెల్యేల అరెస్టుల వ్యవహారాలపై ఉభయ పక్షాల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటుచేసుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. వైఎస్సార్‌సీపీ ముందు ప్రస్తుతం రెండు మార్గాలు మిగిలాయి. మొదటిది, పాత పద్ధతిలోనే సభా బహిష్కరణ కొనసాగించడం, రెండవది, నిరసన ముద్రను దాటుకుని సభా వేదికపైకి వచ్చి స్పీకర్ స్థానాన్ని ప్రశ్నిస్తూనే డీఎస్సీ అక్రమాలపై మంత్రి నారా లోకేష్‌ను నేరుగా నిలదీయడం. ఈ రెండింటిలో వైఎస్సార్‌సీపీ ఎంచుకునే వ్యూహం రాబోయే రోజుల్లో ఆ పార్టీ పొలిటికల్ మైలేజ్‌ను నిర్ణయించనుంది. ఈ అవకాశాన్ని వైఎస్సార్‌సీపీ ఎంతవరకు సద్వినియోగం చేసుకుంటుందో లేక వీధిపోరాటాలకే తన వ్యూహాన్ని పరిమితం చేస్తుందో తెలియాలంటే ఈ నెల 17 వరకు వేచి చూడాల్సిందే. 2029 ఎన్నికల రేసులో ప్రధాన ప్రతిపక్షంగా తమ ఉనికిని మరింత బలంగా చాటుకోవడానికి వైఎస్సార్‌సీపీకి ఒక సువర్ణావకాశం అని చెప్పవచ్చు. వీధి పోరాటాల నుంచి శాసనసభ సభా వేదికకు ఈ పోరాటాన్ని తీసుకెళ్లడమే ప్రజాస్వామ్యబద్ధంగా ఆ పార్టీకి ఎక్కువ పొలిటికల్ అడ్వాంటేజ్‌ను తెచ్చిపెడుతుందని రాజకీయ వర్గాల అంచనా.

# బోనాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలకు సహకరించిన భాషా సాంస్కృతిక శాఖ

## - డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డిని సన్మానించిన ఎస్.పి. క్రాంతి కుమార్...



**హైదరాబాద్ డెస్క్, విజన్ ఆంధ్ర, ఆగస్ట్ 12:** ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగిన బోనాల పండుగ సందర్భంగా వివిధ దేవాలయాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖకు కృతజ్ఞతలు తెలియజేయబడ్డాయి. బోనాల ఉత్సవాల సందర్భంగా తమ అభ్యర్థన మేరకు పలు ప్రముఖ దేవాలయాల వద్ద జానపద కళారూపాలు, సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలను ఏర్పాటు చేసినందుకు భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి,ఐఏఎస్ ను ఎస్.పి. క్రాంతి కుమార్ బుధవారం సాంస్కృతిక శాఖ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డైరెక్టర్‌ను శాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేసి ధన్యవాదాలు తెలిపారు. బోనాల పండుగను ప్రజలకు మరింత వైభవంగా, సాంస్కృతికంగా చేరువ చేసేందుకు భాషా సాంస్కృతిక శాఖ తీసుకున్న చర్యలు అభినందనీయమని ఆయన కొనియాడారు.

**ఆలయాల్లో సాంస్కృతిక వైభవం**

బోనాల సందర్భంగా రాష్ట్రంలోని గోల్కొండ, లాల్ దర్వాజా, ఉజ్జయిని మహంకాళి, బాలకాంప్ తదితర ప్రధాన ఆలయాల వద్ద భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కళాకారులతో, స్థానిక జానపద కళాకారులతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. భక్తులకు బోనాలతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే కార్యక్రమాలు చూసే అవకాశం లభించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని పేర్కొన్నారు. డైరెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ "తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగను మరింత గొప్పగా నిర్వహించడమే మా లక్ష్యం. ప్రజల అభ్యర్థన మేరకు ఆలయాల వద్ద కార్యక్రమాలు ఏర్పాటు చేశాం. మున్ముందు కూడా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తాం" అని తెలిపారు.

# పెండింగ్ సమస్యలపై ఉద్యోగ సంఘాల ఫైట్



**విశాఖపట్టణం, :** ఆంధ్రప్రదేశ్‌లో గత కొంతకాలంగా మౌనంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు మళ్లీ ఆందోళన బాట పట్టేందుకు సిద్ధమవుతున్నాయి. నూతన ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సదుపాయాలు, పెండింగ్ బకాయిల పరిష్కారానికి సమయం ఇచ్చిన ఉద్యోగులు.. ఇప్పుడు తమ ప్రధాన డిమాండ్ల సాధనకు సమరశంఖం పూరిస్తున్నారు. 12వ వేతన సవరణ కమిషన్ ఏర్పాటు, మధ్యంతర భృతి ప్రకటన, నిలిచిపోయిన కరువు భత్యం బకాయిల విడుదలపై కాలయాపన జరుగుతోందంటూ ఏపీ ఎన్జీవో , ఏపీ జేఏసీ అమరావతి వంటి ప్రధాన సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. రెండేళ్లుగా నిశ్శబ్దంగా ఉన్నప్పటికీ, తమ ఆర్థిక, సర్వీసు హక్కుల సాధన కోసం ఇకపై ప్రత్యక్ష పోరాటాలు తప్పవని ఉద్యోగ నాయకులు హెచ్చరిస్తున్నారు.ఉద్యోగ సంఘాలు లేవనెత్తుతున్న డిమాండ్లలో 12వ పీఆర్‌సీ చైర్మన్‌ను తక్షణమే నియమించడంతో పాటు వేతన వ్యత్యాసాన్ని భర్తీ చేసేందుకు వీలుగా తక్షణ ఐఆర్‌ను ప్రకటించడం అత్యంత కీలకమైనవిగా మారాయి. వీటితో పాటు పాత పెన్షన్ విధానం అమలు లేదా సీపీఎస్, జీపీఎస్ వివాద పరిష్కారం, ఎంప్లాయీస్ హెల్త్ కార్డ్స్ బగ్గుమంటున్న లోపాలు, ఒప్పంద, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది క్రమబద్ధీకరణ, విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన పెంపుదలలు ప్రధాన ప్రతిబంధకాలుగా ఉన్నాయి. పొరుగు రాష్ట్రమైన తెలంగాణతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా తమ వేతన సవరణ ప్రక్రియను ప్రారంభించిన వేళ, ఏపీలో స్పష్టమైన గడువు లేకపోవడం ఉద్యోగ వర్గాల్లో తీవ్ర అసహనాన్ని నింపుతోందిఈ నిరసనలపై ప్రభుత్వం తరఫున ప్రతిస్పందనలు వెలువడుతున్నాయి. ఇటీవల ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం దాదాపు 21 ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా సమావేశమై వారి 50కి పైగా డిమాండ్లను ఆలకించింది. పెండింగ్ బకాయిల విడుదలకు చర్యలు తీసుకుంటామని, పీఆర్‌సీ, ఐఆర్ విజ్ఞప్తులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, గత ప్రభుత్వం వదిలివెళ్లిన భారీ ఆర్థిక లోటు, రూ. వేల కోట్ల పెండింగ్ బిల్లుల భారం కారణంగా వెంటనే నిధులు కేటాయించడం ప్రభుత్వానికి కత్తిమీద సాములా మారింది. రాజకీయ సమీకరణాల పరంగా పరిశీలిస్తే, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగుల పాత్ర అత్యంత నిర్ణయాత్మకమైనది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పీఆర్‌సీ అమల్లో జాప్యం, పోలీసు కేసుల నమోదు, పెండింగ్ బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఆగ్రహంతో ఉన్న ఉద్యోగ వర్గాలు కూటమి వైపు మొగ్గు చూపాయి. ప్రస్తుతం అదే ఉద్యోగులు మళ్లీ రోడ్డెక్కితే అది కూటమి ప్రభుత్వ రాజకీయ ఇమేజ్‌కు పెద్ద సవాలుగా మారే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. అందుకే ప్రభుత్వం సామరస్యంగా ఇరువర్గాల మధ్య చర్చల ప్రక్రియను నిరంతరం కొనసాగించే ప్రయత్నం చేస్తోంది. ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ ఈ ఉద్యోగ సంఘాల నిరసనలను తమకు అనుకూలంగా మలుచుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఎన్నికల ముందు ఉద్యోగులకు అసంఖ్యాక హామీలు ఇచ్చిన కూటమి నాయకులు, అధికారంలోకి వచ్చాక పీఆర్‌సీ, ఐఆర్ ఊసెత్తడం లేదు అని ఉద్యోగ సంఘాల డిమాండ్లకు మద్దతు ఇస్తూ, వారి నిరసనల ఆధారంగా రాజకీయాంశంగా మార్చేందుకు ప్రతిపక్షం వ్యూహరచన చేస్తోంది. సంవత్సరాల పాటు పెండింగ్‌లో ఉన్న 40 సమస్యలు సత్వరం పరిష్కరించాలని ఆర్థిక శాఖ అధికారులను ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతలు కలిశారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ ఆధ్వర్యంలో స్పెషల్ ఛీఫ్ సెక్రెటరీ రావత్, ఆర్థిక శాఖ కార్యదర్శి సత్యనారాయణతో ఈ సాయంత్రం సమావేశమయ్యారు. గతంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఇంతవరకూ అమలుకాలేదని వారికి వివరించారు. సెప్టెంబర్ 30లోగా సీపీఎస్‌పై నిర్నయం తీసుకుంటామని గతంలో చెప్పారని గుర్తు చేశాయి ఉద్యోగ సంఘాలు. డీఏల చెల్లింపునకు జీవోలు ఇచ్చినప్పటికీ ఇంతవరకూ అమలుకాలేదన్నారు. బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారనేదానిపై కూడా క్లారిటీ ఇవ్వడం లేదన్నారు. డీఏ బకాయిలు చెల్లించకున్నా ఉద్యోగుల ఖాతాల నుంచి ఇన్‌కంట్యాక్స్ కట్ చేశారని ఆర్థికశాఖాధికారులకు ఉద్యోగులు తెలియజేశారు. పీఆర్సీ చర్చల్లో డీఏల ప్రస్తావన రాకున్నా రిటైర్మెంట్ సమయంలో ఇస్తామని జీవోలు ఇచ్చారని... డీఏ బకాయిలను వడ్డీతో సహా చెల్లించాలని అధికారులను కోరారు. సమస్యలు పరిష్కారం కాకుంటే త్వరలోనే కలిసొచ్చే ఉద్యోగ సంఘాలతో కార్యాచరణ రూపొందిస్తామని అల్టిమేటం ఇచ్చారు. నెల రోజుల్లో సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని సూచించారుఏపీ ఉద్యోగ సంఘాల ఉద్యమం కేవలం ఒక సర్వీసు డిమాండ్ల పోరాటంగా కాకుండా రాష్ట్ర రాజకీయ స్థిరత్వాన్ని ప్రభావితం చేసే శక్తిగా రూపాంతరం చెందుతోంది. ఆర్థిక సంక్షోభం ఒకవైపు, ఉద్యోగుల ఆకాంక్షలు మరోవైపు ఉన్న తరుణంలో సీఎం చంద్రబాబు ప్రభుత్వం వ్యూహాత్మకంగా త్వరితగతిన పీఆర్‌సీ కమిషన్‌ను ప్రకటించి, కొంతమేర ఐఆర్‌ను కేటాయించడం ద్వారా మాత్రమే ఈ ఆందోళనల జ్వాలలను చల్లార్చగలదన్నఅంచనాలు ఉన్నాయి. మరి ప్రభుత్వం ఏం చేయబోతోంది

# మూడు దేశాలకు ఎగిరిపోవచ్చు... రెడీ అయిన భోగాపురం

విజయనగరం : భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఆగస్టు 16వ తేదీ నుంచి తొలి అంతర్జాతీయ విమానం ఎగరనుంది. ఆగస్టు 16న రాత్రి 11:05 గంటలకు స్కూట్ ఎయిర్‌లైన్స్ విమానం భోగాపురం రన్‌వేపై దిగి.. 12:05 గంటలకు సింగపూర్ బయల్దేరనుంది. అదేవిధంగా భవిష్యత్‌లో విశాఖపట్నం నుంచి వెళ్లే అంతర్జాతీయ విమాన సర్వీసులను ఇకపై భోగాపురానికి మళ్లించనున్నారు. వచ్చే ఏడాది జనవరి నుంచి భోగాపురానికి మరిన్ని అంతర్జాతీయ సర్వీసులు పెరిగే అవకాశం ఉంది.అంతర్జాతీయ స్థాయిలో నిర్మించి, అట్టహాసంగా ప్రారంభించిన భోగాపురం అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం నుంచి విమానాలు ఎగిరేందుకు సిద్ధమయ్యాయి. ప్రయాణికులతో మొదటి అంతర్జాతీయ సర్వీసు ఎగరనుంది. వాణిజ్య సర్వీసుల్లో తొలి విమానాన్ని సింగపూర్‌కు నడపనున్నారు. ఆగస్టు 16న రాత్రి 11:05 గంటలకు స్కూట్ ఎయిర్‌లైన్స్ విమానం భోగాపురం రన్‌వేపై దిగుతుంది. గంట తర్వాత 12:05 గంటలకు సింగపూర్ బయల్దేరుతుంది.విశాఖ నుంచి ఇతర దేశాలకు నడుపుతున్న కనెక్టింగ్ సర్వీసులు ఇకపై భోగాపురం నుంచే వెళ్లనున్నాయి. ప్రస్తుతం విశాఖ నుంచి ఎయిర్ ఇండియా, ఇండిగో సంస్థలు రోజుకు 30 - 32 విమానాలు నడుపుతున్నాయి. ఈ సర్వీసులన్నీ 16 నుంచి భోగాపురానికి బదిలీ అవుతాయి. ఇందులో హైదరాబాద్‌కు ఐదు, విజయవాడకు నాలుగు, బెంగళూరుకు రెండు, అదనంగా సోమ, మంగళ, బుధ, శనివారాల్లో ప్రత్యే విమనా సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి.ఎయిర్ ఇండియా అక్టోబర్ 24 వరకు నడిచే సర్వీసుల షెడ్యూల్‌ను తాజాగా విడుదల చేసింది. ఇండిగో సహా మరికొన్ని ఎయిర్ లైన్స్ తమ కొత్త టైమ్ టేబుల్‌ను త్వరలోనే ప్రకటించనున్నాయి. ఈ ఏడాది కొంచెం తక్కువ సర్వీసులే భోగాపురం నుంచి వెళ్తాయని, వచ్చే ఏడాది జనవరి నుంచి సర్వీసులు గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.కోవిడ్‌కు ముందు వరకూ విశాఖ నుంచి ఆరు అంతర్జాతీయ సర్వీసులు నడిచేవి. ప్రస్తుతం సింగపూర్‌కు మాత్రమే స్కూట్ ఎయిర్ లైన్స్ సంస్థ సోమ, బుధ, శుక్ర, శనివారాల్లో సర్వీసులు నడుపుతోంది. గతంలో అబుదాబి - యూఏఈకి నాలుగు రోజులు ఇండిగో సంస్థ సేవలు అందించేది. ఇప్పుడు నిలిచిపోయిన సర్వీసులను భోగాపురం నుంచి మళ్లీ పునరుద్ధరించేందు విమానయాన మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.భోగాపురం నుంచి విమాన సర్వీసులు పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆగస్టు 1వ తేదీన ఘనంగా ప్రారంభించారు. అల్లూరి సీతారామ రాజు పేరు మీద నిర్మించిన ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర ప్రజల భవిష్యత్‌ను మార్చేలా మారుతుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


సౌత్ కోస్ట్ రైల్వే
విశాఖపట్నం
Follow us on X @SCoRailway
వెబ్‌సైట్: scor.indianrailways.gov.in
PUB/SCoR-161
నోటీస్ నెం. eT-SrDME-VSKP 008-2026
భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు డివిజనల్ రైల్వే మేనేజర్ (మెకానికల్), సౌత్ కోస్ట్ రైల్వే, విశాఖపట్నం వారు, కింద పేర్కొన్న పనుల కోసం https://www.ireps.gov.in వెబ్‌సైట్ ద్వారా 'సింగిల్ ప్యాకెట్ సిస్టమ్'లో ఈ-బిడ్లను ఆహ్వానిస్తున్నారు.
**పని పేరు:** VSKP కోచింగ్ డిపోలో SS-I షెడ్యూల్ సమయంలో 'అప్పర్ గేర్' భాగాలపై ప్రత్యేక శ్రద్ధతో కూడిన నిర్వహణ పనులు. **పని అంచనా వ్యయం (రూ.):** 1,96,34,867.00. **టెండర్ పత్రం ధర (రూ.):** ఏమీ లేదు. **చెల్లించాల్సిన బయానా సొమ్ము (రూ.):** 3,92,700.00. **పని పూర్తి చేయడానికి గడువు కాలం:** 24 (ఇరవై నాలుగు) నెలలు. **టెండర్ ముగింపు తేదీ & సమయం:** 07.09.2026, 15:00 గంటలు.
ఈ-టెండర్లకు సంబంధించి పోస్ట్, కొరియర్, ఫ్యాక్స్ లేదా స్వయంగా సమర్పించే మాన్యువల్ ఆఫర్లు అవి సంస్థ లెటర్ హెడ్‌పై ఉన్నా లేదా సమయానికి అందినప్పటికీ - స్వీకరించబడవు. అటువంటి మాన్యువల్ ఆఫర్లు ఏవైనా ఉంటే, వాటిని ఎటువంటి పరిశీలన లేకుండానే తిరస్కరించడం జరుగుతుంది.
పైన పేర్కొన్న ఈ-టెండర్‌కు సంబంధించిన పూర్తి సమాచారం మరియు టెండర్ పత్రాలు https://www.ireps.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.
గమనిక: ఈ టెండర్‌కు సంబంధించి ఏవైనా మార్పులు లేదా సవరణలు జారీ చేయబడితే వాటిని తెలుసుకోవడానికి, టెండర్ ముగింపు తేదీకి 10 రోజుల ముందు ఆసక్తి గల టెండర్లు వెబ్‌సైట్‌ను https://www.ireps.gov.in మళ్లీ సందర్శించాలని సూచించడమైనది.
డివిజనల్ రైల్వే మేనేజర్ (మెకానికల్), విశాఖపట్నం
SCoR-A186
తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కోసం మరియు టెండర్ డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేసుకోవ డానికి, దయచేసి https://www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.

# సంపాదకీయం

## ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్..


జర్మనీలోని ఉల్మ్ అనే ప్రాంతంలోనే ఒక యూదు కుటుంబంలో హెర్మన్–పౌలిన్ దంపతులకు 14 మార్చి 1879 రోజు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జన్మించారు. చిన్నతనంలో మాట్లాడడమే కష్టంగా ఉండేది. కుటుంబం పలు ప్రాంతాలకు మారిన తర్వాత పావియా నగరంలో స్థిరపడ్డాడు. చిన్నతనంలో మతపరమైన వ్యక్తిగా మారిన తర్వాత పిల్లల సైన్స్ సిరీస్ పుస్తకాలను చదవడంతో మత విశ్వాసాలకు విరుద్ధంగా శాస్త్రీయ కోణంలో ఆలోచించడం మొదలు పెట్టాడు. 1880లో మునిచ్‌కు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ కుటుంబం మారిన తర్వాత అక్కడే ప్రాథమిక పాఠశాల విద్య చదివారు. సిట్జర్‌లాండ్‌లో మాధ్యమిక విద్య, జురిచ్‌లో పాలిటెక్నిక్ పూర్తి చేసాడు. 1905లో జురిచ్ యూనివర్సిటీ నుంచి పి హెచ్‌డి పట్టా అందుకున్నారు. జురిచ్/బెర్న్/చార్లెస్/హంబోల్ట్/లైడెన్/ఆక్స్‌ఫర్డ్ లాంటి పలు యూనివర్సిటీల్లో ప్రొఫెసర్‌గా పని చేస్తూ పరిశోధనలు కొనసాగిస్తూ 1916లో "సాధారణ సాపేక్షత సిద్ధాంతాన్ని" ప్రతిపాదించారు. స్విస్, జర్మన్, అమెరికా పౌరసత్వాలు కలిగిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ చేసిన పరిశోధనా ఫలితాల ఆధారంగా 1921లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారు. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఒక శరణార్థిగా ఇతర శరణార్థుల చేయూతను ఇచ్చారు. జాత్యహంకారాని వ్యతిరేకంగా గళం ఎత్తిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ చిన్నతనంలో ఆలస్యంగా మాట్లాడడం ప్రారంభించారు. ప్రసిద్ధ ఆవిష్కరణలు చేస్తూనే పేటెంట్స్ క్లర్క్‌గా పని చేశారు. మానవత్వ సంక్షోభాల బారినపడిన అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపడానికి "ఐఆర్‌సి (ఇంటర్నేషనల్ రిలీఫ్ అసోసియేషన్)"ను స్థాపించి ప్రపంచ శాంతి స్థాపనకు పునాదులు వేశారు. జర్మనీకి చెందిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ భౌతికశాస్త్రంలో ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తగా "సాధారణ సాపేక్షత సిద్ధాంతాన్ని (జనరల్ థియరీ ఆఫ్ రిలెటివిటీ)" ప్రతిపాదించడంతో పాటు "ద్రవ్యరాశి–శక్తి తుల్యతానియమాన్ని (మాస్ ఎనర్జీ ఈక్వివలెన్స్)" లేదా అందించారు. ఒక తత్వశాస్త్రవేత్తగా కూడా ప్రభావవంతమైన కృషి చేశారు. క్వాంటం థియరీ పరిణామ క్రమంలో అతి ముఖ్యమైన "ఫోటో ఎలెక్ట్రిక్ ఎఫెక్ట్"ను కనిపెట్టి 1916లో నోబెల్ బహుమతిని పొందారు. స్టాటిస్టికల్ మెకానిక్స్, క్వాంటం థియరీ, పార్టికల్ థియరీ, అణువుల చలనాల గూర్చి లోతైన అధ్యయనాలు చేశారు. హిట్లర్ అధికారంలోకి వచ్చాక జర్మనీ వదిలి అమెరికాలోకి బెర్లిన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో ఆచార్యులుగా పని చేసారు. సాధారణ సాపేక్షత సిద్ధాంతంతో పాటు ప్రత్యేక సాపేక్షత సిద్ధాంతం, బ్రౌనియన్ మోషన్ సిద్ధాంతం, ఐన్‌స్టీన్ ఫీల్డ్ సమీకరణం, కాస్మలాజికల్ సిద్ధాంతం, బోస్–ఐన్‌స్టీన్ గణాంకాలు, బోస్–ఐన్‌స్టీన్ కండెన్సేట్, గురుత్వాకర్షణ తరంగం, ఏకీకృత క్షేత్ర సిద్ధాంతం, ఈపిఆర్ పారడాక్స్, సమిష్టి వివరణ లాంటి పలు అంశాలను కనుగొన్నారు. తన జీవితకాలంలో 300లకు పైగా శాస్త్రీయ పరిశోధనా వ్యాసాలు, 150కి పైగా ఇతర వ్యాసాలను వివిధ అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించి ప్రపంచ భౌతిక శాస్త్రవేత్తలకు దారి దీపంగా నిలిచారు. 2014లో ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ పరిశోధనలకు చెందిన 30,000 శాస్త్రీయ పత్రాలను విడుదల చేయడం కూడా జరగడం మహా అద్భుతం. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ శాస్త్ర పరిజ్ఞానానికి మెచ్చిన అంతర్జాతీయ పౌర శాస్త్ర సమాజం నోబెల్ బహుమతితో పాటు మాక్స్ ప్లాంక్ మెడల్, 20వ శతాబ్దపు ప్రముఖ వ్యక్తి, బర్నార్డ్ మెడల్, మాట్యూచి మెడల్, కోప్లీ మెడల్, రాయల్ ఆస్ట్రనామికల్ సొసైటీ బంగారు పతకం లాంటి అనేక పురస్కారాలను పొందారు. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఒక నోబెల్ బహుమతి గ్రహీత మాత్రమే కాదని, ఆయన ఒక ప్రపంచ శాంతి దూతగా నిలిచాడని ఆయన సుసంపన్న జీవితం వివరిస్తున్నది. మితిమీరిన జాతీయతావాదం ఒక శిశు వ్యాధి లాంటిదని, దానితో ప్రమాదమని ప్రచారం చేశారు. జర్మనీకి చెందిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ భౌతికశాస్త్రంలో ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తగా "సాధారణ సాపేక్షత సిద్ధాంతాన్ని (జనరల్ థియరీ ఆఫ్ రిలెటివిటీ)" ప్రతిపాదించడంతో పాటు "ద్రవ్యరాశి–శక్తి తుల్యతానియమాన్ని (మాస్ ఎనర్జీ ఈక్వివలెన్స్)" లేదా "ఇ = ఎఇ2 సమీకరణం" అందించారు. ఒక తత్వశాస్త్రవేత్తగా కూడా ప్రభావవంతమైన కృషి చేశారు. క్వాంటం థియరీ పరిణామ క్రమంలో అతి ముఖ్యమైన "ఫోటో ఎలెక్ట్రిక్ ఎఫెక్ట్"ను కనిపెట్టి 1916లో నోబెల్ బహుమతిని పొందారు. స్టాటిస్టికల్ మెకానిక్స్, క్వాంటం థియరీ, పార్టికల్ థియరీ, అణువుల చలనాల గూర్చి లోతైన అధ్యయనాలు చేశారు. హిట్లర్ అధికారంలోకి వచ్చాక జర్మనీ వదిలి అమెరికాలోకి బెర్లిన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో ఆచార్యులుగా పని చేసారు. సాధారణ సాపేక్షత సిద్ధాంతంతో పాటు ప్రత్యేక సాపేక్షత సిద్ధాంతం, బ్రౌనియన్ మోషన్ సిద్ధాంతం, ఐన్‌స్టీన్ ఫీల్డ్ సమీకరణం, కాస్మలాజికల్ సిద్ధాంతం, బోస్–ఐన్‌స్టీన్ గణాంకాలు, బోస్–ఐన్‌స్టీన్ కండెన్సేట్, గురుత్వాకర్షణ తరంగం, ఏకీకృత క్షేత్ర సిద్ధాంతం, ఈపిఆర్ పారడాక్స్, సమిష్టి వివరణ లాంటి పలు అంశాలను కనుగొన్నారు. తన జీవితకాలంలో 300లకు పైగా శాస్త్రీయ పరిశోధనా వ్యాసాలు, 150కి పైగా ఇతర వ్యాసాలను వివిధ అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించి ప్రపంచ భౌతిక శాస్త్రవేత్తలకు దారి దీపంగా నిలిచారు. అణుశక్తి, ఆయుధాల అవసరం లేదని ప్రపంచ శాంతి పాఠాలను ప్రచారం చేసిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఆధునిక భావాలు నేటి తరం పౌరులకు దారి దీపాలుగా నిలుస్తున్నాయని గమనించారు. ఐన్‌స్టీన్ అద్భుత మేధస్సు నేటి డిజిటల్–ఏఐ యుగానికి కూడా పునాదిగా మారిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఆయన శాస్త్రీయ ఆవిష్కరణలను ఆకళింపు చేసుకుంటూ ముందుకు సాగాలని నేటి యువతను కోరుకుందాం.

# ఆత్మవిశ్వాసంతోనే పరీక్షల్లో విజయం



ప్రతి విద్యార్థి విద్యా ప్రయాణంలో పదవ తరగతి బోర్డు పరీక్షలు అత్యంత కీలకమైన దశగా భావించబడతాయి. విద్యార్థి భవిష్యత్ విద్యా దిశను నిర్దేశించే ఈ పరీక్షలు కేవలం మార్కుల పోటీ మాత్రమే కాకుండా క్రమశిక్షణ, సమయ పాలన, మానసిక స్థైర్యం, శ్రద్ధ వంటి విలువలను కూడా పరీక్షిస్తాయి. ఈ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలంటే కేవలం చదువు మాత్రమే సరిపోదు. చదువు విధానం, సమయ నిర్వహణ, ప్రశ్నలకు సమాధానాలు రాయడంలో సరైన పద్ధతి, పరీక్ష అనంతరం సమాధానాలను పరిశీలించుకునే అలవాటు వంటి అంశాలు కూడా సమానంగా అవసరం. పరీక్షల సమయంలో చాలా మంది విద్యార్థులు ఆందోళన, భయం, ఒత్తిడి వంటి భావోద్వేగాలకు లోనవుతుంటారు. అయితే పరీక్షలను భయపడాల్సిన అవసరం లేదు. సరైన ప్రణాళికతో, క్రమబద్ధమైన చదువుతో, సమయపాలనతో ముందుకు సాగితే పరీక్షలు సులభంగా ఎదుర్కోవచ్చు. విద్యార్థులు ముందుగా పరీక్షలను ఒక బాధ్యతగా కాకుండా ఒక అవకాశంగా చూడాలి. తమ సామర్థ్యాన్ని నిరూపించుకునే వేదికగా భావిస్తే భయం తగ్గి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. పరీక్షలకు ముందు పునశ్చరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి. పాఠ్యాంశాన్ని మొదటిసారి చదవడం ఒక దశ అయితే, దాన్ని మళ్లీ మళ్లీ పునశ్చరణ చేయడం ద్వారానే అది మనసులో స్థిరపడుతుంది. ముఖ్యమైన సూత్రాలు, నిర్వచనాలు, గణిత సమీకరణాలు, తేదీలు, చారిత్రక సంఘటనలు వంటి అంశాలను చిన్న నోట్ల రూపంలో రాసుకొని తరచుగా చదవడం చాలా ఉపయోగకరం. దీనివల్ల పరీక్షల సమయంలో త్వరగా గుర్తు చేసుకునే అవకాశం ఉంటుంది. పరీక్షల సమయంలో సమయ నిర్వహణ అత్యంత కీలకమైన అంశం. ప్రశ్నాపత్రం చేతికి వచ్చిన వెంటనే తొందరపడి రాయడం ప్రారంభించకుండా మొదట కొన్ని నిమిషాలు తీసుకొని మొత్తం ప్రశ్నా పత్రాన్ని పూర్తిగా చదవాలి. అందులోని ప్రశ్నల స్వభావం, మార్కుల విభజన, ఎంపిక ప్రశ్నలు వంటి అంశాలను అర్థం చేసుకోవాలి. తదనంతరం ఏ ప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలో ముందుగానే నిర్ణయించు కోవాలి. సాధారణంగా ఎక్కువ మార్కులున్న ప్రశ్నలకు కొంత ఎక్కువ సమయం కేటాయించాలి. అయితే ఒక్క ప్రశ్నపైనే ఎక్కువ సమయం ఖర్చు చేయకుండా సమతౌల్యం పాటించడం అవసరం. విద్యార్థులు ముందుగా బాగా తెలిసిన ప్రశ్నలతో సమాధానాలు రాయడం ప్రారంభిస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. మొదటి కొన్ని సమాధానాలు సులభంగా రాయగలిగితే మిగిలిన ప్రశ్నలకు సమాధానాలు రాయడంలో కూడా ఉత్సాహం పెరుగుతుంది. తెలియని ప్రశ్నలపై ఎక్కువగా ఆలోచిస్తూ సమయాన్ని వృథా చేయకుండా, తాత్కాలికంగా వదిలి తరువాత ప్రయత్నించడం ఉత్తమం. సమాధానాలను రాయడంలో స్పష్టత, క్రమబద్ధత, సరళత ఎంతో ముఖ్యమైనవి. పరీక్షా పత్రాన్ని మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులు సమాధానాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా రాయాలి. అర్థం కాని రీతిలో పొడవుగా రాయడం కన్నా సూటిగా, స్పష్టంగా, పాయింట్ల రూపంలో రాయడం ఉత్తమం. ముఖ్యమైన పదాలను అండర్లైన్ చేయడం, ఉపశీర్షికలుగా విభజించడం, అవసరమైన చోట చార్టులు లేదా చిత్రాలు గీయడం ద్వారా సమాధానాన్ని మరింత స్పష్టంగా చేయవచ్చు. అక్షరాల స్పష్టత కూడా మంచి మార్కులు పొందడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కొంతమంది విద్యార్థులు త్వరగా రాయాలనే ఆలోచనతో అక్షరాలను గందరగోళంగా రాస్తారు. దీనివల్ల పరీక్షా పత్రాన్ని చదవడం మూల్యాంకనాధికారులకు కష్టమవుతుంది. అందువల్ల వేగం మరియు స్పష్టత మధ్య సమతౌల్యం పాటించాలి. ప్రతి పదం చదవడానికి సులభంగా ఉండేలా రాయడం మంచిది. గణిత శాస్త్రం మరియు విజ్ఞాన శాస్త్రాల వంటి విషయాల్లో ప్రతి దశను స్పష్టంగా చూపించడం చాలా ముఖ్యమైనది. కేవలం తుది సమాధానం రాయడం మాత్రమే సరిపోదు. సమస్యను పరిష్కరించే ప్రతి దశను క్రమపద్ధతిలో చూపిస్తే పూర్తి మార్కులు పొందే అవకాశం ఉంటుంది. అదే విధంగా విజ్ఞాన శాస్త్రంలో అవసరమైన చిత్రాలు, లేబుల్స్ సరిగా గీయడం కూడా మంచి మార్కులకు దోహదపడుతుంది. సమాధాన పత్రంలో తప్పులను తగ్గించడానికి విద్యార్థులు చివరి కొన్ని నిమిషాలను తప్పనిసరిగా సరి చూసుకోవడానికి కేటాయించాలి. తొందరలో రాసినప్పుడు కొన్ని చిన్న తప్పులు జరగడం సహజం. సంఖ్యలలో పొరపాట్లు, పదాల తప్పులు, ప్రశ్న నంబర్లలో గందరగోళం వంటి లోపాలు ఉండే అవకాశం ఉంటుంది. పరీక్ష సమయం ముగిసే ముందు సమాధాన పత్రాన్ని పూర్తిగా పరిశీలిస్తే ఈ తప్పులను సరిచేసుకునే అవకాశం ఉంటుంది. పరీక్షల సమయంలో మానసిక ప్రశాంతత కూడా అత్యంత అవసరం. ఒత్తిడిని తగ్గించడానికి విద్యార్థులు సరైన నిద్ర, సమతుల్య ఆహారం తీసుకోవాలి. అయితే ఒక్క ప్రశ్నపైనే ఎక్కువ సమయం ఖర్చు చేయకుండా సమతౌల్యం పాటించడం అవసరం. విద్యార్థులు ముందుగా బాగా తెలిసిన ప్రశ్నలతో సమాధానాలు రాయడం ప్రారంభిస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. మొదటి కొన్ని సమాధానాలు సులభంగా రాయగలిగితే మిగిలిన ప్రశ్నలకు సమాధానాలు రాయడంలో కూడా ఉత్సాహం పెరుగుతుంది. తెలియని ప్రశ్నలపై ఎక్కువగా ఆలోచిస్తూ సమయాన్ని వృథా చేయకుండా, తాత్కాలికంగా వదిలి తరువాత ప్రయత్నించడం ఉత్తమం. సమాధానాలను రాయడంలో స్పష్టత, క్రమబద్ధత, సరళత ఎంతో ముఖ్యమైనవి. పరీక్షా పత్రాన్ని మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులు సమాధానాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా రాయాలి. అర్థం కాని రీతిలో పొడవుగా రాయడం కన్నా సూటిగా, స్పష్టంగా, పాయింట్ల రూపంలో రాయడం ఉత్తమం. రాత్రి పొద్దుపోయే వరకు చదివి అలసటకు గురికావడం కన్నా, క్రమబద్ధమైన విశ్రాంతి తీసుకోవడం ఉత్తమం. ఆరోగ్యకరమైన శరీరంలోనే చురుకైన మనస్సు ఉంటుంది అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. పరీక్షల ముందు రోజు కొత్త పాఠాలను చదవడం కన్నా ఇప్పటికే చదివిన విషయాలను పునశ్చరణ చేయడం మంచిది. కొత్త విషయాలను చదవడం వల్ల గందరగోళం పెరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల ఇప్పటికే నేర్చుకున్న అంశాలను మళ్లీ ఒకసారి గుర్తు చేసుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. పరీక్షా కేంద్రానికి సమయానికి ముందుగానే చేరుకోవడం కూడా చాలా ముఖ్యమైన అంశం. ఆలస్యంగా రావడం వల్ల తొందర, ఆందోళన పెరుగుతుంది. పరీక్ష ప్రారంభానికి కనీసం అరగంట ముందే కేంద్రానికి చేరుకుంటే మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. అవసరమైన హాల్ టికెట్, పెన్నులు, పెన్సిళ్లు, గణక యంత్రం (అనుమతి ఉన్నపక్షంలో) వంటి వస్తువులను ముందుగానే సిద్ధం చేసుకోవాలి. ఇతర విద్యార్థులతో పోల్చుకోవడం కూడా అనవసరమైన ఒత్తిడిని పెంచుతుంది. ప్రతి విద్యార్థికి తనకు తానుగా చదివే విధానం ఉంటుంది. ఇతరులు ఎంత చదివారనే విషయంపై ఆలోచించకుండా తాము ఎంత సమర్థంగా సిద్ధమయ్యామనే విషయంపై దృష్టి పెట్టాలి. ఆత్మవిశ్వాసం, పట్టుదల ఉంటే ఏ పరీక్షనైనా విజయవంతంగా ఎదుర్కోవచ్చు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల పాత్ర కూడా ఇక్కడ ముఖ్యమైనది. వారు విద్యార్థులపై అనవసర ఒత్తిడి లేకుండా ప్రోత్సహించాలి. విద్యార్థుల్లో నమ్మకం పెంచే విధంగా మాట్లాడాలి. పరీక్షలు జీవితంలో ఒక దశ మాత్రమే కానీ అంతిమ గమ్యం కాదని వారికి తెలియజేయాలి. మొత్తానికి పదవ తరగతి బోర్డు పరీక్షలు విద్యార్థి జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి. సరైన ప్రణాళిక, సమయపాలన, పునశ్చరణ, సమాధానాల స్పష్టత, మానసిక ప్రశాంతత వంటి అంశాలను పాటిస్తే మంచి ఫలితాలు సాధించడం కష్టం కాదు. క్రమశిక్షణతో చదివి, ఆత్మవిశ్వాసంతో పరీక్షలను ఎదుర్కొంటే విజయ ద్వారం విద్యార్థుల ముందు తప్పకుండా తెరుచు కుంటుంది. ఈ దశలో సాధించిన విజయమే వారి భవిష్యత్ విద్యా ప్రయాణానికి బలమైన పునాది అవుతుంది.

# కెమెరాతో చరిత్రను చెక్కినవాడు!



'తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలెవ్వరు?' అన్నాడు శ్రీశ్రీ. ఈ వాక్యాన్ని చూశారో లేదో కానీ తాజ్ మహల్ నేపథ్యంలో రఘురాయ్ తీసిన ఎన్నో ఛాయాచిత్రాలు అదే భావాన్ని చెబుతాయి. 'ఛాయాచిత్రం ఒక కవిత చెప్పాలి, ఓ కథ వినిపించాలి, వీక్షకుడు దాని లోతులు కనుగొనేందుకు ఓ యోగిలా తదాత్మయంగా నిలబడిపోవాలి' అని చెప్పే ఆయన బొమ్మలన్నీ మనందరి జీవితాలకు ప్రతిబింబాలు ఉంటాయి. 'ఛాయాచిత్రం కేవలం నిశ్చల దృశ్యం కాదు, అది ఆ చిత్ర సందర్భాన్ని, ప్రకృతి అనుభూతిని, అంతరంగ శక్తిని వ్యక్తపరచాలి' అని ఆయనే మరో చోట అన్నారు. ఫిలిం కెమెరాతో పనిచేసిన రోజుల్లో తాను కోరుకున్న తీరులో ఆబ్జెక్ట్ ను కాప్చర్ చేసేందుకు గంటలు, రోజులు వేచి చూశానంటారు. దేశం గర్వించదగ్గ ఫోటోగ్రాఫర్, ఫొటో జర్నలిస్టు అయిన రఘురాయ్ ఏప్రిల్ 26 న ఢిల్లీలో కన్నుమూశారు. 23 వ ఏట పట్టుకున్న కెమెరాతో 60 ఏళ్ల ఆయన ప్రయాణం ఆ రోజుతో ముగిసింది.

రఘురాయ్ తన ఛాయాచిత్రాల కోసం పేరున్నవారికన్నా సామాన్యులనే ఎక్కువగా ఎంచుకున్నారు. ఫోటో చెప్పే విషయం ముఖ్యం కానీ ఫోటోలో ఉన్న వ్యక్తి కాదని ఆయన ఉద్దేశ్యం. రఘురాయ్ ఫౌండేషన్ లో ప్రదర్శనకు ఉంచిన చిత్రాలను చూస్తే ఆయన ప్రాధాన్యతలేమిటో అర్థమౌతాయి. భారతదేశంలోని మనుషులు, ప్రకృతి, చారిత్రక కట్టడాలు, పండుగలు, మేళాలు అన్ని 360 డిగ్రీల్లో ఆయన ఫోటోల్లో కనిపిస్తాయి. శ్రమజీవుల చెమట పనులు, కష్టజీవుల నివాసాలు, ముదిమి వయసు ముఖ రేఖల్లో దాగున్న జీవితానుభవాలు ఆయన ఫోటోల్లో దగ్గరగా చూడవచ్చు.

ఒక ఫోటో ఫ్రేమ్ లో ఏముండాలి, దాని నేపథ్యం ఎలా జత కావాలి, ఆ రెంటి మేళవింపుతో ఏం చెప్పాలి అనే కోణంలోనే రఘురాయ్ ఛాయాచిత్రాలు ఉంటాయి. 1942 లో పంజాబ్ ప్రావెన్సీ లోని ఓ గ్రామంలో పుట్టిన రఘురాయ్ సివిల్ ఇంజనీరింగ్ చేశారు. ఫొటోగ్రఫీ పై ఇష్టంతో 1966 లో స్టేట్స్ మన్ పత్రికలో ఫోటో జర్నలిస్టుగా చేరారు. 1967 లో ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీ టేబుల్ చుట్టూ గుమిగూడిన కాంగ్రెస్ నాయకుల ఫోటో సంచలనం సృష్టించింది. ఇందిర ఒక్కరే కూర్చొనగా మిగతా అందరు నిలబడడం ఆ ఫొటోలోని విశేషం. పదేళ్లు స్టేట్స్ మన్ లో పని చేసి తర్వాత ఫ్రీలాన్సర్ గా మారారు. బంగ్లాదేశ్ శరణార్థుల దుస్థితిపై 1972 లో ఆయన తీసిన చిత్రాలు చాలా పత్రికల్లో ప్రముఖంగా చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత పారిస్ లో వాటి ప్రదర్శన జరిగింది. ఆ చిత్రాల్లో రాయ్ చూపిన ప్రతిభ కారణంగా ఆయనకు 1977 లో 'మాగ్నమ్ ఫోటోస్' లో సభ్యత్వం లభించింది. ప్రపంచ స్థాయి ఫోటోగ్రాఫర్ల కూడలి అది. 1974 లో ఇందిరాగాంధీ జీవితంలో ఓ రోజు పేరిట దినమంతా ఆమెను ఫోటోలు తీస్తూ గడిపారు. తర్వాత అది పుస్తకంగా వచ్చింది. 1982 నుండి పదేళ్ళపాటు ఆయన ఇండియా టుడే లో ఫొటోగ్రఫీ విభాగానికి డైరెక్టర్ గా ఉన్నారు. 1984 లో సంభవించిన భూపాల్ గ్యాస్ లీక్ విషాదాన్ని ఆయన ఫోటోల్లో బంధించారు. విషవాయువు పీల్చి మరణించిన పసివాడి ఫోటో ఆ దుర్ఘటనకు అద్దంగా నిలుస్తుంది. మట్టిలో కప్పిపుచ్చిన ఆ పసివాడి ముఖంలో కళ్లు తెరిచి ఉండడం అందరిని కలచివేస్తుంది. ఆ ప్రాణం లేని చూపులో వేల ప్రశ్నలు కనిపిస్తాయి.

భారతీయ జీవన గతులను పట్టుకొన్న ఆయన ఫోటో వ్యాసాలు టైమ్, లైఫ్, న్యూయార్క్‌టైమ్స్, ది ఇండిపెండెంట్ లాంటి విదేశీ పత్రికల్లో కూడా వచ్చాయి. 1990 –97 దాకా వరల్డ్ ప్రెస్ ఫోటో పోటీకి జ్యూరీ మెంబర్ గా ఉన్నారు. 1972 లో ఆయనకు పద్మశ్రీ లభించింది. 1992 లో అమెరికా ఆయన్ని ఫోటోగ్రాఫర్ ఆఫ్ ది ఇయర్ గా ఎంపిక చేసింది. 1997 భారత సమాచార మంత్రిత్వ శాఖ ఆయనకు జీవిత సాఫల్య పురస్కారం అందించింది.

స్విట్జర్లాండ్, యు ఎస్ ఏ, ఫిన్ లాండ్, ఇటలీ, చెక్ రిపబ్లిక్, నెదర్లాండ్స్ తదితర దేశాల్లో ఆయన ఫోటోల ప్రదర్శన ఏర్పాటైంది.

ఆ రెంటి మేళవింపుతో ఏం చెప్పాలి అనే కోణంలోనే రఘురాయ్ ఛాయాచిత్రాలు ఉంటాయి. 1942 లో పంజాబ్ ప్రావెన్సీ లోని ఓ గ్రామంలో పుట్టిన రఘురాయ్ సివిల్ ఇంజనీరింగ్ చేశారు. ఫొటోగ్రఫీ పై ఇష్టంతో 1966 లో స్టేట్స్ మన్ పత్రికలో ఫోటో జర్నలిస్టుగా చేరారు. 1967 లో ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీ టేబుల్ చుట్టూ గుమిగూడిన కాంగ్రెస్ నాయకుల ఫోటో సంచలనం సృష్టించింది. ఇందిర ఒక్కరే కూర్చొనగా మిగతా అందరు నిలబడడం ఆ ఫొటోలోని విశేషం. పదేళ్లు స్టేట్స్ మన్ లో పని చేసి తర్వాత ఫ్రీలాన్సర్ గా మారారు. బంగ్లాదేశ్ శరణార్థుల దుస్థితిపై 1972 లో ఆయన తీసిన చిత్రాలు చాలా పత్రికల్లో ప్రముఖంగా చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత పారిస్ లో వాటి ప్రదర్శన జరిగింది. ఆ చిత్రాల్లో రాయ్ చూపిన ప్రతిభ కారణంగా ఆయనకు 1977 లో 'మాగ్నమ్ ఫోటోస్' లో సభ్యత్వం లభించింది. రఘురాయ్ : ఇండియా రిఫ్లెక్షన్స్ ఇన్ కలర్, రఘు రాయ్ : ఇండియా రిఫ్లెక్షన్స్ ఇన్ బ్లాక్ అండ్ వైట్ అనే వాటితో పాటు 50 కి పైగా ఆయన పుస్తకాలు వచ్చాయి.

కదలని కెమెరాతో కదిలించే చిత్రాలను సృష్టించిన రఘురాయ్ భారతీయ ఆత్మను ప్రపంచానికి చాటి చెప్పారు. తన కళ తన దేశానికే పరిమితమని నొక్కి చెప్పిన ఆయన మరే దేశంలోనూ ఫొటోలు తీయలేదు. పలుసార్లు హైదరాబాద్ ను సందర్శించిన ఆయన మూసీ ప్రాంతపు జీవనాలపై ఎన్నో ఫొటోలు తీశారు. హైదరాబాద్ చారిత్రక సంపద అంటే ఆయనకెంతో ఇష్టం. రఘు రాయ్ అరుదైన ప్రపంచ స్థాయి ఛాయా చిత్రకారుడే కాకుండా గొప్ప మానవతావాది.

# యుద్ధ సెగతో తయారీ రంగం కుదేలు...



అమెరికా యుద్ధోన్మాదం, అధిక టారిఫ్‌లు భారత తయారీ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోన్నాయి. ముఖ్యంగా పశ్చిమాసియాలో నెలకొన్న ఘర్షణతో మార్చి నెలలో తయారీ రంగ పీఎంఐ 53.9కి పడిపోయిందని హెచ్‌ఎస్‌బీసీ ఇండియా మ్యాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) వెల్లడించింది. ఇంతక్రితం నెల ఫిబ్రవరిలో 56.9 పాయింట్లుగా ఉండగా.. మార్చి నాటికి అది ఒక్కసారిగా 53.9 పాయింట్లకు తగ్గి నాలుగేండ్ల కనిష్టానికి దిగజారింది. జూన్ 2022 తర్వాత నమోదైన అత్యల్ప ఉత్పత్తి ఇదే కావడం గమనార్హం. సాధారణంగా 50 పైన ఫఈఎంఐ ఉంటే మెరుగ్గా.. దిగువన ఉంటే ప్రతికూలంగా ఉన్నట్లుగా గుర్తిస్తారు. గత రెండేండ్లలో ఎప్పుడూ లేనంతగా కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి సామర్థ్యం మందగించాయి. ముడిసరుకుల ధరలు మూడున్నరేండ్ల గరిష్టానికి చేరడం తయారీదారుల నడ్డి విరుస్తోంది. ఖర్చులు పెరిగినా పోటీ తట్టుకోవడానికి విక్రయ ధరలను పెంచలేకపోవడం వల్ల కంపెనీల లాభాలు ఆవిరవుతున్నాయి. డిమాండ్ తగ్గడం, ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి భారత పారిశ్రామిక వేగాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయని హెచ్‌ఎస్‌బీసీ విశ్లేషించింది. ''తీవ్రమైన మార్కెట్ పోటీ, ముడిసరుకుల ధరల పెరుగుదల, అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి వల్ల కొత్త ఆర్డర్ల ప్రవాహం నెమ్మదించింది. ముఖ్యంగా అల్యూమినియం, రసాయనాలు, ఇంధనం, జనపనార, తోలు, వస్త్రాలు, ఉక్కు వంటి వస్తువుల ధరలు గత మూడేండ్లలో ఎన్నడూ లేనంతగా పెరిగాయి. దీనివల్ల తయారీదారులపై పెట్టుబడి భారం పెరిగినప్పటికీ, వినియోగదారులకు చేరే తుది వస్తువుల ధరలను కంపెనీలు ప్రస్తుతానికి నియంత్రణలోనే ఉంచుతున్నాయి.'' అని హెచ్‌ఎస్‌బీసీ చీఫ్ ఇండియా ఎకనామిస్ట్ ప్రాంజల్ భండారీ పేర్కొన్నారు. కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి సామర్థ్యం 2022 మధ్య కాలం తర్వాత ఎన్నడూ లేనంత నిదానంగా నమోదవ్వడం ఆందోళన కలిగిస్తోంది. యుద్ధం కారణంగా అంతర్జాతీయ సరఫరా గొలుసు దెబ్బతినడం, మార్కెట్ పరిస్థితులు సవాలుగా మారడంతో డిమాండ్ భారీగా మందగించింది. ముడి ఖర్చులు ఆకాశాన్నంటుతున్నప్పటికీ, ఉన్న కస్టమర్లను కాపాడుకోవడానికి, కొత్త వారిని ఆకర్షించడానికి కంపెనీలు తమ విక్రయ ధరలను పెంచలేకపోతున్నాయి. దీనివల్ల తయారీదారుల లాభాల మార్జిన్లు కుంచించుకుపోతున్నాయి. అంతిమంగా పెరుగుతున్న వ్యయాలు, తగ్గుతున్న డిమాండ్‌తో భారత పరిశ్రమలు కుదేలవుతున్నాయి. ''తీవ్రమైన మార్కెట్ పోటీ, ముడిసరుకుల ధరల పెరుగుదల, అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి వల్ల కొత్త ఆర్డర్ల ప్రవాహం నెమ్మదించింది. ముఖ్యంగా అల్యూమినియం, రసాయనాలు, ఇంధనం, జనపనార, తోలు, వస్త్రాలు, ఉక్కు వంటి వస్తువుల ధరలు గత మూడేండ్లలో ఎన్నడూ లేనంతగా పెరిగాయి.

## టాటా పంచ్ ఈవీకి పోటీగా సరికొత్త ఎలక్రికిక్ కారు!




ఫ్రెంచ్ కార్ల తయారీ సంస్థ సిట్రోయెన్ త్వరలో భారత మార్కెట్లో ఒక కొత్త ఎలక్ట్రిక్ కారును విడుదల చేయనుంది. ఈ రాబోయే ఎలక్ట్రిక్ కారుకు సంబంధించిన టీజర్‌ను ఆ సంస్థ పంచుకుంది. రాబోయే ఈ ఎలక్ట్రిక్ కారు వజ3 అప్‌డేటెడ్ వెర్షన్. ముఖ్యంగా, ఈ ఎలక్ట్రిక్ కారు అప్‌డేటెడ్ డిజైన్, ఫీచర్లను పొందడంతో పాటు పేరులో కూడా మార్పు ఉంటుంది. ఈ కారు పేరు చివరన శని జోడించవచ్చు. గతంలో ఈ సంస్థ జ3శ, ఎయిర్‌క్రాస్ శ, బసాల్ట్ శ లను కూడా విడుదల చేసింది.
టీజర్ చిత్రాల ప్రకారం, అప్‌డేట్ చేయబడిన వజ3శలో సిల్వర్ స్కిడ్-ప్లేట్ లాంటి ఇన్సర్ట్‌లతో కూడిన కొత్త ఫ్రంట్ బంపర్, ాజుణ డేటైమ్ రన్నింగ్ ల్యాంప్స్, ాజుణ ఫాగ్ ల్యాంప్స్ ఉన్నాయి.
ఇతర విజువల్ అప్‌గ్రేడ్‌లలో ఇంటిగ్రేటెడ్ టర్న్ ఇండికేటర్లతో కూడిన రియర్‌వ్యూ మిర్రర్స్, కొత్త డ్యూయల్-టోన్ అల్లాయ్ వీల్స్ ఉన్నాయి. డిజైన్ మార్పులతో పాటు, సిట్రోయెన్ తన కొత్త వజ3శలో అనేక ఉత్తేజకరమైన ఫీచర్లను జోడించవచ్చు. కారు లోపలి డిజైన్‌ను పునఃరూపకల్పన చేయవచ్చు. ఈ కొత్త ఫీచర్లు మార్కెట్‌లోని ఇతర సరసమైన ఎలక్ట్రిక్ కార్లతో పోటీ పడటానికి వజ3శకు వీలు కల్పిస్తాయి.

## ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా మస్క్!



విద్యుత్తు కార్ల సంస్థ టెస్లా, అంతరిక్ష సేవల సంస్థ స్పేస్ ఎక్స్ అధిపతి.. అమెరికా అపర కుబేరుడు ఎలాన్ మస్క్ (54), ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్ (లక్ష కోట్ల డాలర్లు-రూ.90 లక్షల కోట్లు కలిగిన వ్యక్తి)గా అవతరించనున్నారు. ప్రస్తుతం ఆయన నికర విలువ 850 బిలియన్ డాలర్లు (సుమారు రూ.76.50 లక్షల కోట్లు)గా ఉంది. ప్రపంచ కుబేరుల్లో మస్క్ అగ్రగామిగా ఉన్నారు. ఫోర్బ్స్ అంచనాల ప్రకారం.. తన కృత్రిమమేధ (ఏఐ) సంస్థ ఎక్స్‌ఏఐ హోల్డింగ్స్‌లోకి వచ్చిన తాజా పెట్టుబడుల ఫలితంగా మస్క్ సంపద విలువ మరింత పెరిగింది. ఎక్స్‌ఏఐ హోల్డింగ్స్ విలువను 250 బిలియన్ డాలర్లు (సుమారు రూ.22.50 లక్షల కోట్లు)గా పరిగణించి, ఈ సంస్థలో ప్రైవేటు పెట్టుబడిదారులు 20 బి.డా. (సుమారు రూ.1.80 లక్షల కోట్లు) పెట్టుబడులు పెట్టారు. గతేడాది తన సామాజిక మాధ్యమ ప్లాట్‌ఫామ్ ఎక్స్ - ఏఐ అంకురమైన ఎక్స్‌ఏఐ హోల్డింగ్స్‌ను విలీనం చేసినప్పుడు, సంయుక్త సంస్థ విలువ 113 బి.డా. మాత్రమే. సంయుక్త సంస్థలో మస్క్‌కు 49% వాటా ఉంది. తాజా ప్రైవేటు పెట్టుబడుల నేపథ్యంలో, మస్క్ సంపద విలువ 62 బి.డా. అధికమైంది.
మొత్తం ఆయన సంపద విలువ 850 బి.డా.కు చేరింది. గతంలో వ్యక్తిగత సంపద విలువ 700 బి.డా. మించిన తొలివ్యక్తిగానూ మస్క్ చరిత్ర సృష్టించారు. ప్రపంచ కుబేరుల్లో మస్క్ అగ్రగామిగా ఉన్నారు. ఫోర్బ్స్ అంచనాల ప్రకారం.. తన కృత్రిమమేధ (ఏఐ) సంస్థ ఎక్స్‌ఏఐ హోల్డింగ్స్‌లోకి వచ్చిన తాజా పెట్టుబడుల ఫలితంగా మస్క్ సంపద విలువ మరింత పెరిగింది.

## బిఎస్ఎన్ఎల్ అద్భుతమైన రీఛార్జ్ ప్లాన్..ఏకంగా ఏడాది పాటు..




ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ తన లక్షలాది వినియోగదారులకు ఎంతో సరసమైన ధరలలో అనేక ప్రీపెయిడ్ ప్లాన్‌లను అందిస్తోంది. ఈ సంస్థ కేవలం నెలవారీ ప్లాన్‌లతోనే కాకుండా, దీర్ఘకాలిక ప్రీపెయిడ్ ప్లాన్‌లతో కూడా ప్రైవేట్ టెలికాం కంపెనీలకు గట్టి పోటీ ఇస్తోంది. ఈ క్రమంలోనే కంపెనీ దీర్ఘకాలిక వ్యాలిడిటీతో కూడిన ఒక ప్రీపెయిడ్ ప్లాన్‌ను రూ. 2,399 కే అందిస్తోంది. బిఎస్ఎన్ఎల్ రూ.2,399 రీఛార్జ్ ప్లాన్ బిఎస్ఎన్ఎల్ అందిస్తున్న ఈ రీఛార్జ్ ప్లాన్ రోజుకు 2+దీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. ప్రతిరోజూ 100ామీ సందేశాలను కూడా పంపవచ్చు. అదనంగా, ఈ ప్లాన్ దేశవ్యాప్తంగా అన్ని నెట్‌వర్క్‌లకు అపరిమిత వాయిస్ కాలింగ్‌ను అందిస్తుంది.
అన్నింటికన్నా ముఖ్యంగా, దీని వ్యాలిడిటీ 365 రోజులు! కాబట్టి, ఒకసారి ఈ ప్లాన్ కొనుగోలు చేస్తే, మళ్లీ సంవత్సరం మొత్తం వరకు రీఛార్జ్ చేయవలసిన అవసరం ఉండదు. ఈ ప్లాన్ ఎవరికి ఉత్తమమైనది? దీర్ఘకాలిక వ్యాలిడిటీని కోరుకునే కస్టమర్లకు ఈ ప్లాన్ అనువైనదని కంపెనీ చెబుతోంది. నెలవారీ రీఛార్జ్‌లను నివారించాలనుకుంటే కూడా ఇది ప్లాన్ బెస్ట్ ఆప్షన్! ఒక సంవత్సరం వ్యాలిడిటీతో ఈ ప్లాన్ విద్యార్థులకు, సీనియర్ సిటిజన్లకు, సెకండరీ సిమ్ ఉపయోగించే వారికి కూడా అనువైనదిగా ఉండవచ్చు

## ఏథర్ రిజ్టా ఎలక్ట్రిక్ స్కూటర్ ధరలు పెంపు!



ఏథర్ ఎనర్జీ భారత ఎలక్ట్రిక్ మార్కెట్లో అత్యధికంగా సేల్ అవుతున్న తన ఎలక్ట్రిక్ స్కూటర్ అయిన రిజ్టా ధరను పెంచింది. రిజ్టా దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఎలక్ట్రిక్ స్కూటర్లలో ఒకటి. మాస్-మార్కెట్ విభాగంలో ఈ స్కూటర్ టీవీఎస్, బజాజ్ వంటి బ్రాండ్‌లతో పోటీపడుతుంది. తాజా అప్డేట్ ప్రకారం, ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ బేస్ వేరియంట్ ధర సుమారుగా రూ.3,000 పెరగగా, హైయర్ వేరియంట్ ధర ఇప్పుడు సుమారుగా రూ.4,000 అధికంగా నిర్ణయించారు. ధర పెరుగుదల తర్వాత బేస్ వేరియంట్ ధర రూ.1.21 లక్షల వద్ద కొనుగోలు చేయవచ్చు.
అలాగే, దీని టాప్ ఎండ్ మోడల్ ధర రూ.1.59 లక్షల ఎక్స్-షోరూమ్ ధరగా నిర్ణయించారు. కాగా, ఇప్పటికే పెరిగిన ధరలు అమల్లోకి వచ్చేశాయి.
పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులు, మార్కెట్ పరిస్థితులు దృష్ట్యా కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది.

## అత్యధిక మైలేజీనిచ్చే టాప్ 5 సిఎన్‌జి కార్లు..




ప్రస్తుతం భారతదేశంలో పెట్రోల్, డీజిల్ ధరల క్రమంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సిఎన్‌జి కార్లకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. తక్కువ మెయింటనెన్స్ ఖర్చులు, అద్భుతమైన మైలేజ్ కారణంగా చాలా మంది వినియోగదారులు సిఎన్‌జి మోడళ్లను ఎంచుకుంటున్నారు. ముఖ్యంగా, ప్రతిరోజు ఎక్కువ దూరం ప్రయాణించే వారికి సిఎన్‌జి కార్లు చాలా పొదుపుగా ఉంటాయని చెప్పవచ్చు. ఈ క్రమంలో తక్కువ బడ్జెట్‌లో నెలవారీ ఇంధన ఖర్చులను తగ్గించే కారును కొనాలని ప్లాన్ చేస్తుంటే మార్కెట్లో అనేక అద్భుతమైన సిఎన్‌జి ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. మారుతి సుజుకి, హ్యుందాయ్, టాటా వంటి కంపెనీలు ఒక కిలోగ్రామ్ సిఎన్‌జికి 30 కిలోమీటర్లకు పైగా మైలేజ్ ఇస్తాయి. ప్రస్తుతం మైలేజ్ విషయంలో అగ్రగామిగా ఉంటూ, వినియోగదారులలో బాగా ప్రాచుర్యం పొందిన ఐదు కార్లు ఏమిటో చూద్దామా?
అత్యధిక మైలేజీనిచ్చే సిఎన్‌జి కార్ల విషయానికి వస్తే, మారుతి సుజుకి అగ్రస్థానంలో ఉంది. ఈ కంపెనీకి చెందిన సెలెరియో సిఎన్‌జి 34.43 కి.మీ/కేజీ వరకు మైలేజీని అందిస్తూ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంది. దీని తర్వాత వాగన్‌ఆర్ సిఎన్‌జి 33.47 కి.మీ/కేజీ మైలేజీతో రెండవ స్థానంలో ఉంది. కొత్త డిజైర్ సిఎన్‌జి కూడా 33.73 కి.మీ/కేజీ వరకు తట్టుకునే మైలేజీని అందిస్తుంది. ఈ కార్లు తక్కువ ఇంధన వినియోగం, విశాలమైన క్యాబిన్, అద్భుతమైన పనితీరును కలిగి ఉంటాయి. అందుకే టాక్సీ ఆపరేటర్ల నుండి కుటుంబ వినియోగదారుల వరకు అన్ని వర్గాలలో వీటికి అధిక డిమాండ్ ఉంది.

## భారీగా పెరిగిన పసిడి, వెండి ధరలు




అమెరికా, ఇరాన్ దేశాల మధ్య తాత్కాలిక శాంతి ఒప్పందంపై సానుకూల సంకేతాల నేపథ్యంలో దేశీయంగా బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర రూ.1600 పెరిగి రూ.1,62,900 లకు చేరింది.
అలాగే కిలో వెండి ధర రూ.5000 పెరిగి రూ.2,74,700 లకు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ధర 1 శాతం పెరిగి 4530.72 డాలర్లకు చేరినట్లు మిరే అసెట్ షేర్‌ఖాన్ కమోడిటీస్ అధిపతి ప్రవీణ్ సింగ్ తెలిపారు.

## కొత్త రంగుల్లో ఆకట్టుకుంటున్న టీవీఎస్ జూపిటర్ 125




కొత్త స్కూటీ కొనాలనుకునేవారికి గుడ్ న్యూస్! టీవీఎస్ తన జనాదరణ పొందిన జూపిటర్ 125ను మరింత స్టైలిష్‌గా మార్చేందుకు రెండు కొత్త అందమైన రంగులలో విడుదల చేసింది. భారత మార్కెట్లోనే హోండా యాక్టివా తర్వాత అత్యధికంగా అమ్ముడయ్యే ఈ రెండవ మోడల్ జూపిటర్..హోండా యాక్టివా 125, సుజుకి యాక్సెస్ 125, హీరో డెస్టినీ 125 వంటి స్కూటర్లతో నేరుగా పోటీపడుతుంది. కొనుగోలుదారుల విభిన్న అభిరుచులకు అనుగుణంగా టీవీఎస్ జూపిటర్ 125 అనేక వేరియంట్లలో అందుబాటులో ఉంది. వీటిలో డ్రమ్-అల్లాయ్, డిస్క్, డీటీ ఎస్ఎక్స్‌సీ, టాప్-స్పెక్ స్మార్ట్‌కనెక్ట్ ఉన్నాయి. కంపెనీ 'ఐవరీ మ్యాట్ కాపర్ బ్రాంజ్', 'ఐవరీ ఎలైట్ గ్రీన్' అనే రెండు కొత్త రంగులను విడుదల చేసింది. ముఖ్యంగా, ఈ రెండు కొత్త షేడ్స్ కేవలం జూపిటర్ 'డీటీ ఎస్ఎక్స్‌సీ' వేరియంట్‌లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి.
టీవీఎస్ జూపిటర్ 125 కొత్త 'డీటీ ఎస్ఎక్స్సీ' వేరియంట్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ.86,750. నివేదికల ప్రకారం, ఈ వేరియంట్‌లోని అన్ని రంగులు ఈ ధరకే లభిస్తాయి. అత్యంత చౌకైన జూపిటర్ 125 మోడల్ 'డ్రమ్-అలాయ్'. ఇది ఇండిబ్లూ, వైట్, టైటానియం గ్రే అనే మూడు రంగులలో వస్తుంది. టాప్-స్పెక్ 'డిస్క్' వేరియంట్ ధర రూ.83,900. అత్యంత అధునాతన ఫీచర్లను అందించే టాప్-స్పెక్ స్మార్ట్‌కనెక్ట్ వేరియంట్ ధర రూ.89,060 నుండి ప్రారంభమవుతుంది.
టీవీఎస్ జూపిటర్ 125లో బ్లూటూత్ కనెక్టివిటీ ఫీచర్ ఉంది. అలాగే స్మార్ట్‌ఫోన్‌ను స్కూటర్‌కు కనెక్ట్ చేసి, డిజిటల్ స్క్రీన్‌పై టర్న్-బై-టర్న్ నావిగేషన్, కాల్‌డమెసేజ్ అలర్ట్‌ల వంటి సమాచారాన్ని చూడవచ్చు. అంతేకాకుండా ఫ్యూయల్ ట్యాంక్ ముందు భాగంలో ఉండటం వల్ల తరచుగా సీటు దిగాల్సిన అవసరం ఉండదు. మరోవైపు..రెండు హెల్మెట్‌లను సులభంగా ఉంచడానికి సరిపడా పెద్ద బూట్ స్పేస్‌ను ఇది అందిస్తుంది.
డిస్క్, డీటీ ఎస్ఎక్స్‌సీ, టాప్-స్పెక్ స్మార్ట్‌కనెక్ట్ ఉన్నాయి. కంపెనీ 'ఐవరీ మ్యాట్ కాపర్ బ్రాంజ్', 'ఐవరీ ఎలైట్ గ్రీన్' అనే రెండు కొత్త రంగులను విడుదల చేసింది. ముఖ్యంగా, ఈ రెండు కొత్త షేడ్స్ కేవలం జూపిటర్ 'డీటీ ఎస్ఎక్స్‌సీ' వేరియంట్‌లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. టీవీఎస్ జూపిటర్ 125 కొత్త 'డీటీ ఎస్ఎక్స్సీ' వేరియంట్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ.86,750. నివేదికల ప్రకారం, ఈ వేరియంట్‌లోని అన్ని రంగులు ఈ ధరకే లభిస్తాయి. అత్యంత చౌకైన జూపిటర్ 125 మోడల్ 'డ్రమ్-అలాయ్'. ఇది ఇండిబ్లూ, వైట్, టైటానియం గ్రే అనే మూడు రంగులలో వస్తుంది. సౌకర్యం, భద్రత కోసం..అల్లాయ్ వీల్స్, ఫ్రంట్ డిస్క్ బ్రేక్ ఆప్షన్, సౌకర్యవంతమైన పొడవైన సీటు, ఫోన్‌ను ఛార్జ్ చేయడానికి ఒక ఖూదీ పోర్ట్ వంటి అవసరమైన అన్ని ఫీచర్లను అందుబాటులో ఉన్నాయి.

# టెక్నో, ఒలింపియాడ్, ఇంటర్నేషనల్ పేర్లపై విద్యశాఖ నిఘా



**హైదరాబాద్,** : మీరుండే ఏరియాలోనో, ఊర్లోనో ఉండే ప్రైవేటు స్కూల్స్ పేర్లను ఎప్పుడైనా గమనించారా..? కచ్చితంగా ప్రైవేట్ స్కూల్ పేర్లలో ఇంటర్నేషనల్, టెక్నో, ఒలింపియాడ్, టాలెంట్ వంటి పదాలు కనిపిస్తాయి. అయితే అటువంటి పదాలను స్కూల్ నేమ్ బోర్డులో వాడొద్దనే రూల్ ఉందనే విషయం తెలుసా..? అటువంటి పేర్లు ఉపయోగించరాదని రాష్ట్ర ప్రభుత్వం 2009లో జారీ చేసిన జీవో నెం.91 స్పష్టంగా పేర్కొన్నప్పటికీ.. చాలా జిల్లాల్లో ఇప్పటికీ వందలాది పాఠశాలలు ఈ నిబంధనను ఉల్లంఘిస్తున్నట్లు తేలింది. ప్రభుత్వం నిషేధించిన ఈ పేర్లను కొనసాగిస్తూ కొన్ని విద్యాసంస్థలు తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పాఠశాల విద్యాశాఖ అధికారిక డేటాబేస్ ఆధారంగా నిర్వహించిన విశ్లేషణ ప్రకారం.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని మొత్తం 3,697 పాఠశాలల్లో కనీసం 601 స్కూల్స్ అంటే దాదాపు 16.3 శాతం విద్యాసంస్థలు, నిషేధిత పదాల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పదాలను తమ పేర్లలో కొనసాగిస్తున్నాయని తేలింది. వీటిలో అత్యధికంగా మోడల్ అనే పదం 210 పాఠశాలల పేర్లలో ఉండగా.. టాలెంట్ 73, ఇంటర్నేషనల్ 72 పాఠశాలల పేర్లలో కనిపించింది. అదనంగా కాన్సెప్ట్, ఎక్సలెన్స్, బ్రిలియంట్, క్రియేటివ్ వంటి పదాలు కూడా విస్తృతంగా వినియోగంలో ఉన్నట్లు గుర్తించారు.2009లో జారీ చేసిన జీవో-91 ప్రకారం.. ఇటువంటి పేర్లు పాఠశాలలు పెట్టుకుంటే ఇతర సంస్థల కంటే మెరుగైన విద్య అందిస్తున్నాయనే తప్పుడు అభిప్రాయాన్ని తల్లిదండ్రుల్లో కలిగిస్తాయని ప్రభుత్వం పేర్కొంది. ఈ పేర్లను ఆధారంగా చేసుకుని అధిక ఫీజులు వసూలు చేసే అవకాశం ఉందన్న కారణంతో ఈ నిబంధన తీసుకొచ్చారు. అయినప్పటికీ దాదాపు 17 సంవత్సరాలు గడిచినా ఆ ఉత్తర్వుల అమలు పూర్తిస్థాయిలో జరగలేదని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. విద్యావేత్తలు ఈ ధోరణిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ తరహా పేర్లు విద్యా నాణ్యతకు కొలమానం కావని, కేవలం తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ఉపయోగించే మార్కెటింగ్ వ్యూహాలేనని మాజీ జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ శాంతా సిన్హా పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్య కూడా ఒక వస్తువులా మారిపోయిందని, పిల్లలకు మంచి విద్య అందించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను కొందరు విద్యాసంస్థలు బ్రాండింగ్ ద్వారా వినియోగించుకుంటున్నారని ఆమె వ్యాఖ్యానించారు.తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వై శేఖర్ రావు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇంటర్నేషనల్, మోడల్, టెక్నో వంటి పదాలను చూసి చాలా మంది తల్లిదండ్రులు ఆ పాఠశాలలు మెరుగైన విద్య అందిస్తాయని భావిస్తున్నారని, కొందరు యాజమాన్యాలు ఈ అభిప్రాయాన్ని మార్కెటింగ్ సాధనంగా ఉపయోగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటి అమలులో నిర్లక్ష్యం కనిపిస్తోందని, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు.ఈ విషయంపై హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య స్పందిస్తూ.. రెండు సంవత్సరాల క్రితం నిబంధనలను ఉల్లంఘించిన పలు పాఠశాలలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత కొన్ని విద్యాసంస్థలు తమ పేర్లను మార్చుకున్నాయని..ప్రస్తుతం కొత్తగా గుర్తింపు కోసం వచ్చే పాఠశాలలకు నిషేధిత పదాలతో పేర్లకు అనుమతి ఇవ్వడం లేదని చెప్పారు. ఇదిలా ఉండగా, కొందరు తల్లిదండ్రులు కూడా పాఠశాల పేర్లు తమ నిర్ణయాన్ని ప్రభావితం చేస్తున్నాయని అంగీకరిస్తున్నారు. ఇంటర్నేషనల్, టెక్నో వంటి పదాలు కనిపిస్తే అక్కడ మెరుగైన పాఠ్యాంశాలు, ఆధునిక సౌకర్యాలు ఉంటాయని చాలామంది భావిస్తారని చెబుతున్నారు.మరోవైపు ప్రైవేటు స్కూల్స్ యాజమాన్య సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ రాజు మాత్రం కేంబ్రిడ్జ్ లేదా ఐబీ సిలబస్ బోధించే పాఠశాలలు ఇంటర్నేషనల్ అనే పదాన్ని ఉపయోగించడంలో తప్పు లేదని అభిప్రాయపడ్డారు. అయితే కేవలం పేరు ఆధారంగా కాకుండా పాఠశాల బోధనా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, అధ్యాపకుల నాణ్యత, విద్యార్థుల ఫలితాలు వంటి అంశాలను పరిశీలించిన తర్వాతే తల్లిదండ్రులు నిర్ణయం తీసుకోవాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

# లెక్క తేలింది...ఎస్ ఐ ఆర్

## 56 లక్షల తొలగింపు.. పెండింగ్ లో19 లక్షలు




**హైదరాబాద్,** : తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియలో తుది దశకు చేరుకుంది. ఇప్పటివరకు సుమారు 56 లక్షల మంది ఓటర్లను తొలగింపు కోసం గుర్తించగా.. మరో 19 లక్షల ఎన్యుమరేషన్ ఫారాలు ఇంకా డిజిటైజేషన్ కోసం పెండింగ్‌లో ఉన్నాయి. పూర్తిగా ఇతర ప్రాంతాలకు మారినవారు.. చనిపోయినవారు, రెండు చోట్ల ఓట్లు ఉన్నవారు, గుర్తించలేని ఓటర్లు.. ఈ తొలగింపు జాబితాలో ఉన్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆగస్ట్ 10లోపు పెండింగ్ ఫారాల పరిశీలన పూర్తి అయిన తర్వాత లెక్క తేలుతుందని అధికారులు తెలిపారు.తెలంగాణలో జరుగుతున్న ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) శరవేగంగా కొనసాగుతోంది. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు సుమారు 56 లక్షల మంది ఓటర్లను తొలగింపు కోసం గుర్తించారు. రాష్ట్రంలోని మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లలో ఇది సుమారు 16.5 శాతం కావడం గమనార్హం. అయితే ఈ లెక్కలు ఇంకా ఫైనల్ కావని.. మిగిలిన 19 లక్షల ఫారాల పరిశీలన పూర్తి అయిన తర్వాత ఇందులో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశముందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.ప్రస్తుతం దాదాపు 19 లక్షల ఎన్యుమరేషన్ ఫారాలు ఇంకా డిజిటైజేషన్‌కు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి మొత్తం ఓటర్లలో సుమారు 5.6 శాతం కావడం గమనార్హం. ఈ ఫారాల డేటా నమోదు ప్రక్రియ ఆగస్ట్ 10వ తేదీ లోపు పూర్తికానుందని అధికారులు పేర్కొన్నారు. ఆ తర్వాత ఈ ఓటర్ల వివరాలను పరిశీలించి వారు ఉంటుందో లేక తొలగింపు జాబితాలో చేర్చాలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. అందువల్ల తొలగింపు జాబితాలో ఉన్న వారి సంఖ్య ఇంకా పెరగవచ్చని లేదా తగ్గవచ్చని అధికారులు స్పష్టం చేశారు.ఇక ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి తొలగింపు కోసం గుర్తించిన ఓటర్లలో అత్యధికంగా.. గతంలో ఉన్న ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిపోయిన ఓటర్లే ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఇలా మారిన వారి సంఖ్య సుమారు 34.2 లక్షలు ఉంటుందని.. అంటే రాష్ట్ర మొత్తం ఓటర్లలో సుమారు 10.1 శాతమని తెలుస్తోంది. అదే సమయంలో 8.9 లక్షల మంది ఓటర్లు మరణించినట్లు గుర్తించారు. మరో 6.3 లక్షల మంది వారు నమోదు చేసిన అడ్రస్‌లలో లేనివారు లేదా గుర్తించలేని వారిగా నమోదు చేశారు. మిగిలిన 6.2 లక్షల మంది డూప్లికేట్ ఓటర్లు లేదా ఇప్పటికే వేరే ప్రాంతంలో నమోదు అయినవారిగా గుర్తించారు.ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో సేకరించలేని ఎన్యుమరేషన్ ఫారాలు కూడా భారీ సంఖ్యలో ఉన్నాయని తెలుస్తోంది. మరీ ముఖ్యంగా హైదరాబాద్ మహానగర పరిధిలోని పట్టణ నియోజకవర్గాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తున్నట్లు ఒక రిపోర్ట్ వెల్లడించింది. అదే ప్రాంతంలో డిజిటైజేషన్ కోసం ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫారాల సంఖ్య కూడా ఎక్కువగా ఉందని చెబుతోంది. అయినప్పటికీ ఇప్పటివరకు మొత్తం ఓటర్లలో 4 వంతులకు పైగా డిజిటైజేషన్ పూర్తి కావడం ఎస్ఐఆర్ ప్రక్రియ వేగంగా సాగుతోందని అర్థం అవుతోంది.అయితే ప్రస్తుతం ఉన్న గణాంకాలు తాత్కాలికం మాత్రమేనని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. ఆగస్ట్ 10వ తేదీ నాటికి మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తి అవుతుందని.. ఆ తర్వాతే తుది జాబితా రెడీ అవుతుందని తెలిపారు. ఆ తర్వాత అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు కొనసాగించేలా.. అనర్హులైన నమోదులను తొలగించేలా ఎన్నికల సంఘం తుది చర్యలు చేపట్టనుందని పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో 'నో టాలరెన్స్' జోన్లు.. ట్రాఫిక్ రద్దీకి చెక్

హైదరాబాద్, : హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు కీలక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రధాన రహదారులపై ఇష్టారాజ్యంగా వాహనాలను నిలిపివేయడాన్ని అరికట్టేందుకు నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాలను నో టాలరెన్స్ జోన్లుగా ప్రకటించే ప్రతిపాదనను ముందుకు తీసుకొచ్చారు. ఈ జోన్లలో రహదారులపై వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులు, మున్సిపల్ అధికారులు నిర్ణయించారు. ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే అక్రమ పార్కింగ్‌ను పూర్తిగా నియంత్రించడం ద్వారా నగరంలో వాహనాల రాకపోకలను వేగవంతం చేయడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశంగా అధికారులు పేర్కొంటున్నారు.పురపాలక శాఖ ఆదేశాల మేరకు బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధ్యక్షతన హైదరాబాద్ యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (హుమ్టా) వర్కింగ్ గ్రూప్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, హుమ్టా ఎండీ బి. జీవన్‌బాబు, జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ పరిధిలోని జోనల్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నగర ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు అమలు చేయాల్సిన పలు ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా రద్దీ ప్రాంతాల్లో ఆధునిక పార్కింగ్ సదుపాయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. చార్మినార్ బస్టాండ్ వద్ద నిర్మిస్తున్న మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ తరహాలో నెక్లెస్ రోడ్‌తో పాటు ఇతర రద్దీ ప్రాంతాల్లో కూడా పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంలో మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించాలని సూచించారు. దీంతో రహదారులపై అక్రమ పార్కింగ్ తగ్గి ట్రాఫిక్ ప్రవాహం మెరుగుపడుతుందని అధికారులు భావిస్తున్నారు.పాదచారుల భద్రతకు కూడా ప్రాధాన్యం ఇస్తూ పలు కొత్త ప్రతిపాదనలు చేశారు. ఆరాంఘర్ చౌరస్తాలో స్కైవాక్నిర్మించడంతో పాటు బండ్లగూడ ఆరె మైసమ్మ దేవాలయం వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించనున్నారు. అత్తాపూర్ నుంచి ఆరాంఘర్ వరకు రహదారిని విస్తరించి సర్వీస్ రోడ్లను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. అలాగే మెహిదీపట్నం నుంచి పంజాగుట్ట మీదుగా కూకట్‌పల్లి వరకు, మరోవైపు నానల్‌నగర్ నుంచి టోలిచౌకి వరకు రహదారి ఆక్రమణలను తొలగించి పాదచారుల కోసం నిరంతర కాలిబాటలను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు.ట్రాఫిక్ ప్రమాదాలకు కారణమవుతున్న సమస్యాత్మక యూటర్న్‌ల వద్ద ప్రత్యేక బారికేడ్లు, డివైడర్లను ఏర్పాటు చేసి వాహనాల కదలికలను క్రమబద్ధీకరించనున్నారు. ఉప్పల్ కూడలిలో ఏర్పాటు చేసిన నమూనా తరహాలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద కూడా స్కైవాక్ లేదా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించే అవకాశాలను పరిశీలిస్తున్నారు. అదేవిధంగా ప్రతి ప్రధాన రహదారిపై కంట్రోల్డ్ ఆన్-స్ట్రీట్ పార్కింగ్ సదుపాయాలను కల్పించడం ద్వారా పార్కింగ్‌ను తగ్గించాలని అధికారులు భావిస్తున్నారు.నగర మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రద్దీ కూడళ్లలో ఉన్న 11 కేవీ, 33 కేవీ విద్యుత్ లైన్లను దశలవారీగా భూగర్భ కేబుళ్లుగా మార్చే ప్రతిపాదన కూడా సమావేశంలో చర్చకు వచ్చింది. రహదారి విస్తరణ, పాదచారుల సౌకర్యాలు, పార్కింగ్ నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమన్వయంతో అమలు చేస్తే హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని అధికారులు అభిప్రాయపడ్డారు.

# కొలిక్కి ఫోన్ ట్యాపింగ్ కేసు




హైదరాబాద్, : తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రస్తుతం అత్యంత కీలకమైన చివరి ఘట్టానికి చేరుకుంది. ఈ కేసులో వేగంగా విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం ఆగస్టు 15 నాటికి నాంపల్లి కోర్టులో భారీ అదనపు ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు వేగంగా సన్నాహాలు చేస్తోంది. దాదాపు 600 మందికి పైగా బాధితులు, సాక్షుల వాంగ్మూలాలు , ఇప్పటికే అరెస్ట్ అయిన నిందితుల కన్ఫెషన్ స్టేట్‌మెంట్స్ ఆధారంగా పక్కా సాంకేతిక ఆధారాలతో ఈ అదనపు అభియోగపత్రాన్ని సీనియర్ అధికారులు రూపొందించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.ఈ ఛార్జ్‌షీట్ దాఖలు ద్వారా దేశ చట్టపరమైన చరిత్రలోనే ఒక అరుదైన మైలురాయి నమోదు కాబోతోంది. సాధారణంగా కేసులలో ప్రయోగించే ఐపీసీ సెక్షన్లతో పాటు చట్టవిరుద్ధంగా వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛపై నిఘా పెట్టినందుకు గాను ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ కింద అత్యంత కీలకమైన సెక్షన్లను జోడిస్తూ ఈ ఛార్జ్‌షీట్ సిద్ధం చేశారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి రక్షణ నిఘా వ్యవస్థలను రాజకీయ స్వలాభం కోసం వాడారనే తీవ్ర ఆరోపణల నేపథ్యంలో టెలిగ్రాఫ్ చట్టం కింద నమోదు చేస్తున్న సెక్షన్లు నిందితులకు చట్టపరంగా పెద్ద చిక్కులు తెచ్చిపెట్టే అవకాశం ఉంది.గత కొద్ది నెలలుగా కొనసాగుతున్న విచారణలో సిట్ అధికారులకు లభించిన సాంకేతిక ఆధారాలు , డిజిటల్ ఫోరెన్సిక్ డేటా ఈ కేసులో ప్రాణవాయువులా మారాయి. రాజకీయ నాయకులు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తలు, మీడియా ప్రతినిధులతో సహా నగరంలోని పలువురు ప్రముఖుల ఫోన్‌లను నిబంధనలకు విరుద్ధంగా ట్యాప్ చేసినట్లు సేకరించిన ఆధారాలు స్పష్టం చేస్తున్నాయి. నిందితులు డేటాను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించినప్పటికీ, రికవర్ చేసిన హార్డ్ డిస్క్‌లు, కన్ఫెషన్స్ ఆధారంగా బలమైన సాక్ష్యాధారాల నెట్‌వర్క్‌ను సిట్ రూపొందించింది. ఈ సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ కేవలం క్రిమినల్ పరిణామాలకు మాత్రమే పరిమితం కాకుండా, తెలంగాణ రాజకీయ చిత్రాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే సూచనలు కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన పలువురు ఉన్నతాధికారుల పాత్ర, పొలిటికల్ మాస్టర్‌మైండ్స్ చుట్టూ ఈ విచారణ ఉచ్చు బిగుస్తోంది. ఆగస్టు 15న ఛార్జ్‌షీట్ కోర్టు ముందుకొస్తే, ఇప్పటివరకు తెరవెనుక ఉన్న పలువురు ప్రముఖుల పేర్లు అధికారికంగా వెలుగులోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది.ఈ అదనపు అభియోగపత్రంలో రాజకీయ నేతల పేర్లు ఉంటాయా అన్నది కీలకంగా మారింది. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వంటి వారి పేర్లు గతంలో ప్రచారం లోకి వచ్చాయి. నేరం రుజువైతే ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ కింద వచ్చే శిక్షలు నిందితులకు తీవ్రమైన పరిణామాలను మిగుల్చుతాయి. ఈ కేసులో చట్టపరమైన లొసుగులు లేకుండా పక్కాగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయం చేసుకుంటూ సీబీఐ తరహాలో సిట్ అధికారులు తమ నివేదికలను అలైన్ చేస్తున్నారు. ఆగస్టు 15 నాటికి నాంపల్లి కోర్టులో సమర్పించబోయే అదనపు ఛార్జ్‌షీట్ తెలంగాణ పొలిటికల్ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. 600 మందికి పైగా సాక్షుల వాంగ్మూలాలు, ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం సెక్షన్లు మరియు రికవర్ చేసిన డిజిటల్ సాక్ష్యాధారాలతో సిట్ సిద్ధం చేసిన ఈ విచారణ నివేదిక ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అసలు సూత్రధారులకు ఉచ్చు బిగిస్తుందో లేదో వేచి చూడాలి!

# సింగరేణికి ఒడిశా నైనీ బొగ్గు



మంచిర్యాల : సింగరేణి కొల్లరీస్ కంపెనీ లిమిటెడ్ చరిత్రలో మరో మైలురాయిని నమోదు చేసుకుంది. ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాక్ నుంచి బయలుదేరిన తొలి బొగ్గు రైల్వే రేక్ మంచిర్యాల జిల్లా జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (ాుఖఖ) కి విజయవంతంగా చేరుకుంది. ఇది తెలంగాణ రాష్ట్ర భద్రతలో చరిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. ఈ తొలి రేక్ లో 59 బాక్స్ వ్యాగన్లు ఉన్నాయి. వీటిలో సుమారు 4 వేలు టన్నుల అత్యుత్తమ జీ-10 గ్రేడ్ బొగ్గు ఉంది. ఒడిశా నుంచి 1131 కిలోమీటర్ల దూరం ప్రయాణించి జైపూర్ ాుఖఖకి చేరుకుంది. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ, ఎం.తిరుమల రావు రేక్ కు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అన్ లోడింగ్ ప్రక్రియ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ాుఖఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జనరల్ మేనేజర్, గుర్తింపు పొందిన , ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు, అధికార సంఘ ప్రతినిధులు , ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టం సందర్భంగా సింగరేణి యాజమాన్యానికి అధికారులకు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కోసం కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తొలి రైల్ రేక్ రావడం మనందరకీ గర్వకారణం అన్నారు మల్లు భట్టి విక్రమార్క. సింగరేణి చరిత్రలో ఇది చారిత్రక ఘట్టం అన్నారు. తెలంగాణ విద్యుత్ అవసరాలు తీర్చడంలో, రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి పాత్ర ఎనలేనిది అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం సింగరేణిని మరింత బలోపేతం చేస్తూ, ప్రపంచ స్థాయి సంస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. నైనీ బొగ్గు బ్లాక్ ను 2015లో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సింగరేణికి కేటాయించింది. దాదాపు తొమ్మిదేళ్లు నిలిచిపోయిన ఈ ప్రాజెక్టును ప్రస్తుత ప్రభుత్వం వేగవంతం చేసింది. 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తి అధికారికంగా ప్రారంభమైంది. ఈ బ్లాక్ లో 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఏడాదికి కోటి టన్నుల ఉత్పత్తి సామర్థ్యం, 36ఏళ్ల గని జీవితకాలం ఉంది. నాణ్యమైన జీ 10 గ్రేడ్ బొగ్గు ాుఖఖకి నిరంతర సరఫరా అందించడంలో రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తికి దీర్ఘకాలిక స్థిరత్వం లభించనుంది. సింగరేణి అధికారులు ఈ విజయాన్ని సంస్థ విస్తరణలో కొత్త అధ్యాయంగా అభివర్ణించారు. ఇతర రాష్ట్రాల్లో మైనింగ్ కార్యకలాపాలు ప్రారంభించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎదరగడానికి ఇది మొదటి అడుగు అని పేర్కొన్నారు. నైనీ బొగ్గు సరఫరాతో ాుఖఖ ఇందన భద్రత పెరగడమే కాకుండా, రాష్ట్ర విద్యుత్ రంగం మరింత బలపడనుంది. ఈ చారిత్రక ఘట్టం సింగరేణి ఉద్యోగులు, కార్మికుల కృషికి నిదర్శనం. తెలంగాణ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సమన్వయంతో మరిన్ని అభివృద్ధి పథకాలు ముందుకు సాగనున్నాయని అన్నారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.

# మళ్లీ తెరపైకి కావేరి అంశం



**బెంగళూరు,** :ఈ సమస్య ఇప్పటిది కాదు. దశాబ్దాలు నాటిది. ఇంతవరకు పరిష్కార మార్గం దొరకలేదు. పరిష్కరించే బాధ్యత ఎవరూ తీసుకోలేదు.. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చేసుకున్నారు.అందువల్లే ఈ సమస్య మళ్లీ రిపీట్ అయింది. ఈసారి రాచ పుండు మాదిరిగా ఇబ్బంది పెడుతోంది. రెండు రాష్ట్రాల మధ్య ఇబ్బంది కరమైన వాతావరణానికి కారణమవుతోంది. దక్షిణాది రాష్ట్రాలలో ప్రముఖమైనవి తమిళనాడు, కర్ణాటక. ఈ రెండు రాష్ట్రాల మధ్య కావేరి నదీ జలాల వివాదం చాలా సంవత్సరాలుగా కొనసాగుతోంది.ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. తమిళనాడులో కూడా కాంగ్రెస్ పార్టీ సపోర్ట్ తో విజయ్ ప్రభుత్వానికి కొనసాగిస్తున్నారు. కావేరి జలాల వివాదం నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రాల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఈ వివాదం కాంగ్రెస్ పార్టీకి జీవన్మరణ సమస్యగా మారిపోయింది. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. తమిళనాడులో అధికార పార్టీకి సపోర్ట్ చేస్తోంది. రెండు రాష్ట్రాలలో నాయకులకు బలమైన సెంటిమెంట్లను కాంగ్రెస్ పార్టీకి ఏం చేయాలో అర్థం కావడం లేదు . ఇందులో ఏమాత్రం పొరపాటు జరిగినా సరే కాంగ్రెస్ పార్టీ దుకాణం సర్దుకోవాల్సిందే .ఇటీవల రివర్ రెగ్యులేషన్ కమిటీ కీలక ఆదేశాలు జారీ చేసింది. దాని ప్రకారం తమిళనాడు రాష్ట్రానికి రోజు 3500 క్యూసెక్కుల కావేరి నది నీటిని విడుదల చేయాలి. ఈ ఆదేశాలు రావడమే ఆలస్యం కర్ణాటకలో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. వర్షాలు లేకపోవడంతో సరిగ్గా నీటి నిల్వలేదని.. ఇలాంటి సమయంలో నీరు విడుదల చేయడం కష్టమని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే క్లారిటీ ఇచ్చారు. అయితే పరిస్థితి చేయి దాటిపోతున్న నేపథ్యంలో నేరుగా కర్ణాటక వచ్చి శివకుమార్ తో మాట్లాడాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నిర్ణయించారు. అయితే కర్ణాటక రాష్ట్రంలో అక్కడి ప్రజలు.. ఇతర సంఘాల నుంచి తిరుగుబాటు విపరీతంగా ఉండడంతో విజయ్ పర్యటనను రద్దు చేసుకోవాలని శివకుమార్ సూచించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కర్ణాటక రాష్ట్రానికి అసలు రావద్దని శివకుమార్ విజయ్ కి సూచించారు.తమిళనాడు రాజకీయాలను కావేరి నది నీటిని వేరుగా చూడడం సాధ్యం కాదు . కావేరి నది నీటి ఆధారంగానే తమిళనాడు రైతులు పంటలు సాగు చేస్తుంటారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కర్ణాటక ఒత్తిడికి తలవంచితే విజయ్ కి తమిళనాడు రాష్ట్రంలో ఇబ్బందికరమైన పరిణామం ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలోనే విజయ్ ప్రభుత్వం కావేరి నది జలాల వ్యవహారాన్ని సుప్రీంకోర్టులో తేల్చుకోవాలని భావించింది. మరోవైపు విజయ్ క్యాబినెట్ లో ఉన్న చాలామంది మంత్రులు కర్ణాటక ముఖ్యమంత్రి మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. కావేరి నది నీళ్లు విడుదల చేయకపోతే.. విజయ్ తన ప్రభుత్వానికి సంబంధించి కాంగ్రెస్ ఇచ్చిన సపోర్ట్ పై ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అక్కడ మీడియాలో వార్తలు వస్తున్నాయి.తమిళనాడు మంకుపట్టు వీడకపోవడం.. కర్ణాటక ప్రభుత్వం పట్టుదలతో ఉండడంతో కావేరి వివాదం కాంగ్రెస్ పార్టీకి చాలా ఇబ్బందికరంగా మారింది.

# చింతలపూడిలో కుంకుమపువ్వు సాగు

**ఏలూరు:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కుంకుమ పువ్వు సాగు చేయాలని నిర్ణయించింది. కుంకుమ పువ్వు సాగుకు సంబంధించి చేసిన ప్రయోగాలు విజయవంతం కావడంతో సాగు దిశగా చర్యలు తీసుకుంటోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో 30 ఎకరాల్లో కుంకుమ పువ్వు సాగు చేయాలని ప్లాన్ చేశారు. అనుమతులన్నీ రాగానే కుంకుమ పువ్వును సాగు చేసేందుకు 30 ఎకరాల భూమిని కేటాయించనున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కుంకుమ పువ్వు సాగు దిశగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. గతంలో ప్రయోగాత్మకంగా సాగు చేయగా మంచి ఫలితాలు రావడంతో అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి కేంద్రంగా కుంకుమ పువ్వు సాగు చేయనున్నారు. ఏపీ ప్రభుత్వం 30 ఎకరాల్లో కుంకుమ పువ్వు సాగుకు కేటాయించాలని భావిస్తోంది. వాస్తవానికి ముందు లంగసింగి ప్రాంతంలో కుంకుమ పువ్వు సాగు చేద్దామని భావించారు.. కానీ అక్కడ అనువైన భూమి లేకపోవడంతో చింతపల్లిలో సాగు చేయాలని నిర్ణయించారు.చింతపల్లిలో కుంకు పువ్వు సాగుకు సంబంధించి శాస్త్రవేత్తలు రెండేళ్లుగా చేస్తున్న ప్రయోగాలు విజయవంతం అయ్యాయి. ఈ ప్రాంతంలో ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలలో మూడు వేర్వేరు వాతావరణ పరిస్థితుల్లో సాగు చేయగా మంచి ఫలితాలు వచ్చాయి. చింతపల్లిలో కుంకుమ పువ్వు సాగుకు.. కృష్ణా జిల్లాకు చెందిన 'స్నాప్ గ్రీన్‌మ్యాన్స్ ప్రైవేట్ లిమిటెడ్' కంపెనీ ముందకు వచ్చింది. విశాఖపట్నంలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో ఒప్పందం కూడా చేసుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా గిరిజన మహిళలకు ఉపాధి అవకాశాలు దక్కుతాయంటున్నారు. ఏపీ ప్రభుత్వం కుంకుమ పువ్వు సాగు కోసం



కేటాయించే 30 ఎకరాల్లో.. 18 ఎకరాల్లో సాగు ఉంటుంది, 3 ఎకరాల్లో ఇండోర్ పర్యావరణ పరిరక్షణ, మిగిలిన 9 ఎకరాల్లో ప్రాసెసింగ్, పరిశోధన, శిక్షణ, పరిపాలనా భవనాలు వంటి వాటి కోసం కేటాయించారు.కుంకుమ పువ్వు సాగు పరిశ్రమ ఏర్పాటు కోసం దరఖాస్తు చేసిన వారికి కూడా మంచి అనుభవం ఉంది అంటున్నారు. ఏపీ ప్రభుత్వం ఈ అంశాలన్నీ పరిగణలోకి తీసుకుని చింతపల్లిలో కుంకుమపువ్వు సాగుకు అడుగులు వేస్తోంది. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, సుగంధ ద్రవ్య బోర్డు, సేంద్రీయ ధృవీకరణ, ఉద్యానవన శాఖ నుంచి అనుమతులు రాగానే భూమిని అధికారికంగా కేటాయిస్తారు. దేశవ్యాప్తంగా కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్? వంటి చల్లని ప్రాంతాల్లో ఎక్కువగా కుంకుమ పువ్వు సాగు చేస్తున్నారు. మనకు 100 టన్నుల డిమాండ్ ఉంటే.. దేశీయంగా కేవలం 3.46 టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి 300 టన్నులు ఉంటే.. ఇరాన్?, స్పెయిన్ దేశాలు ఒకటి, రెండు స్థానాల్లో ఉన్నాయి.

# వారసుడిగా విమర్శలు - లోకేష్ పనితీరుపై పొగడ్తలు



**విజయనగరం,** : విజయనగరం జిల్లా భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం ముగించుకుని తిరుగుపయనమైన సందర్భంలో.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ భుజం తట్టి "శభాష్ లోకేశ్! చాలా బాగా పనిచేస్తున్నావు.. ఇదే వేగం, స్ఫూర్తితో ముందడుగు వేయి" అని అభినందించడం కేవలం ఒక సాధారణ వీడ్కోలు మర్యాద మాత్రమే కాదు. భారత రాజకీయాల్లో సీనియర్ నేతల గుర్తింపు పొందడం అంత సులభం కాని తరుణంలో, ప్రధాని స్థాయిలో లభించిన ఈ ఆత్మీయ ప్రశంసా వాక్యాలు నారా లోకేశ్ పాలనా నైపుణ్యానికి, క్రమశిక్షణతో కూడిన పట్టుదలకు దక్కిన జాతీయ స్థాయి ముద్రగా చెప్పుకోవచ్చు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారసుడిగా రాజకీయ అరంగేట్రం చేసిన ప్రారంభంలో లోకేశ్ తీవ్ర ప్రతికూల విమర్శలను, సోషల్ మీడియా ట్రోలింగ్‌ను ఎదుర్కొన్నారు. వారసత్వం అనే నైతిక బరువుతో ప్రయాణం ప్రారంభించిన ఆయన, విమర్శలను ఎదురుదాడికి సాకుగా మార్చుకోకుండా పరిపాలనా సామర్థ్యం, పక్కా కార్పొరేట్ మేనేజ్‌మెంట్ స్కిల్స్‌తో తనను తాను మలచుకున్నారు. పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి చొచ్చుకెళ్లడం, మంగళగిరి నియోజకవర్గంలో రికార్డు విజయం సాధించడమే కాకుండా.. కార్నెగీ మెల్లన్, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయాల విద్యాభ్యాసం అందించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని పాలనలో సమర్థవంతంగా వినియోగిస్తూ ఒక ప్రొఫెషనల్ లీడర్‌గా ఎదిగారు.విజయనగరం భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం, యోగాంధ్ర ప్రపంచ రికార్డు కార్యక్రమాల నిర్వహణ, లేదా గతంలో ప్రధాని మోదీ ఏపీ పర్యటనల సమన్వయం ఇలా ప్రతి ఈవెంట్‌లోనూ లోకేశ్ చూపించిన ఆర్గనైజింగ్ స్కిల్స్ ప్రధానిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ గవర్నెన్స్, గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్‌తో పాటు విద్యాశాఖలో తెచ్చిన సంస్కరణలపై ప్రధాని మోదీ ముందే సమాచారం పొంది ఉండటంతోనే.. వేదికపై పబ్లిక్‌గా లోకేశ్‌ను ప్రశంసించారని స్పష్టమవుతోంది. ఇది ఒక యువ నాయకుడి కష్టానికి, పారదర్శక కార్యాచరణకు దక్కిన ప్రతిఫలం అనుకోవచ్చు. వారసత్వ రాజకీయాలను తీవ్రంగా వ్యతిరేకించే ప్రధాని మోదీ గతంలో లోకేష్ ను కూడా విమర్శించారు. కానీ ఇప్పుడు అభినందిస్తున్నారు. ప్రధాని శభాష్ అని అనడం వెనుక లోకేశ్ సొంతంగా సంపాదించుకున్న గుర్తింపే ప్రధాన కారణం. ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల వికాస శాఖల మంత్రిగా గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆంధ్రప్రదేశ్ వైపు ఆకర్షించడంలో లోకేశ్ నిరంతరం విదేశీ ప్రతినిధులతో సమావేశమవుతూ చురుగ్గా పనిచేస్తున్నారు. పెట్టుబడుల సేకరణ, నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పనలో ఆయన చూపుతున్న వేగం జాతీయ స్థాయిలో కూడా చర్చనీయాంశమైంది. మరోవైపు విపక్షాలు చేసే రాజకీయ విమర్శలకు సైతం లోకేశ్ ఇప్పుడు సంయమనంతో, సమాచార ఆధారిత సమాధానాలు ఇస్తూ ఒక సీనియర్ స్టేట్స్‌మన్‌లా వ్యవహరిస్తున్నారు. పార్టీలో తండ్రి చంద్రబాబు నాయుడి పక్కన ఒక బలమైన రెండో శ్రేణి నాయకత్వంగా నిలబడటమే కాకుండా, ఎన్డీయే కూటమి సమన్వయంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. పవన్ కల్యాణ్ వంటి జనసేన అధినేతతో, బిజెపి కేంద్ర నాయకత్వంతో సౌహార్ద్రపూర్వక సంబంధాలనునిర్వహిస్తూ కూటమికి బలమైన ఆధారంగా నిలిచారు.సొంత ప్రయాణంలో తండ్రి నీడ నుంచి బయటకు వచ్చి, తనదైన శైలిలో పాలన సాగిస్తూ, శభాష్ అని ప్రధాని చేత పటించుకోవడం ఒక యువ నేతకు అతిపెద్ద పొలిటికల్ మైలురాయి.

దేశంలోనే అత్యంత ప్రామిసింగ్ యంగ్ పొలిటీషియన్లలో ఒకరిగా ఎదిగిన లోకేశ్‌కు ప్రధాని ఇచ్చిన ఈ బూస్ట్, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, విద్యా వికాసంలో మరింత వేగాన్ని నింపడమే కాక.. జాతీయ స్థాయిలో ఆయన ప్రాధాన్యతను మరింత పెంచనుందనడంలో సందేహం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఐఎన్ఎస్ డేగ ఇక జ్ఞాపకమేనా

**విశాఖపట్టణం,** : ఆరు దశాబ్దాలకు పైగా విశాఖపట్నానికి విమానంలో వచ్చిన ప్రతి ప్రయాణికుడూ సాధారణ విమానాశ్రయంలో దిగలేదు... భారత నౌకాదళ వైమానిక స్థావరంలోనే అడుగుపెట్టాడు. మీ విమానం ల్యాండ్ అయిన అదే రన్‌వేపై ప్రతి ఉదయం హాక్ జెట్ శిక్షణ విమానాలు గర్జిస్తూ ఆకాశంలోకి దూసుకెళ్లేవి. టెర్మినల్ పక్కనే జలాంతర్గాములను వేటాడే హెలికాప్టర్లు నిలిపిన హ్యాంగర్లు కనిపించేవి. పౌర విమానాలు, యుద్ధ విమానాలు... రెండూ ఒకే రన్‌వేను పంచుకోవడం విశాఖకు మాత్రమే ప్రత్యేకమైన దృశ్యం. "విశాఖ అంటే అంతే" అన్నట్టే వైజాగ్ ఎయిర్పోర్ట్ ఆపరేషన్స్ సాగాయి.ఆగస్టు 1, 2026న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భోగాపురంలోని "అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని" ప్రారంభించారు. ఆగస్టు 17నుంచి అన్ని కమర్షియల్ విమాన సర్వీసులు అక్కడికి మారనున్నాయి. దీంతో ఆరు దశాబ్దాలుగా ప్రయాణికులను ఆహ్వానించిన ఐఎన్ఎస్ డేగా ఇకపై పూర్తిగా నావికాదళ విమాన స్థావరంగానే కొనసాగనుంది.ఈ సందర్భంగా ఒక ప్రశ్న సహజంగానే వస్తుంది. ఐఎన్ఎస్ డేగా కథ ఎక్కడ మొదలైంది? ఇప్పుడు దాని భవిష్యత్తు ఎలా ఉండబోతోంది?యుద్ధ అవసరాల కోసం నిర్మించిన రన్‌వే... తర్వాత నౌకాదళ గూటిగా మారిందిఎఔా డేగా చరిత్ర భారత నౌకాదళంతో కాదు... రెండో ప్రపంచ యుద్ధంతో ప్రారంభమవుతుంది. ఆ సమయంలో భారత తూర్పు తీరంలో సైనిక కార్యకలాపాలకు మద్దతుగా రాయల్ ఎయిర్ ఫోర్స్ నావల్ ఆర్మమెంట్ డిపో సమీపంలో ఒక ఎయిర్‌స్ట్రిప్ నిర్మించింది. యుద్ధం ముగిసిన తర్వాత ఆ రన్‌వే దాదాపు నిరుపయోగంగా మారిపోయింది. 1962లో పౌర విమానాల కోసం మళ్లీ తెరిచినా ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉండటంతో సేవలు పలుమార్లు నిలిచిపోయాయి.భారత నౌకాదళం తన వైమానిక విభాగాన్ని విస్తరించే క్రమంలో 1972 డిసెంబరులో విశాఖలో కార్యకలాపాలు ప్రారంభించింది. తొలుత ఎఔా సర్కార్స్ నుంచి హెలికాప్టర్ యూనిట్‌ను నడిపింది. నాలుగేళ్లలో పౌర విమానాశ్రయం పక్కనే హెలిప్యాడ్లు, హ్యాంగర్లు ఏర్పడ్డాయి. 1986లో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా విశాఖ విమానాశ్రయాన్ని అధికారికంగా భారత నౌకాదళానికి అప్పగించింది.భారత పౌర విమానయాన చరిత్రలో ఇది అత్యంత అరుదైన నమూనా. సాధారణంగా సైనిక స్థావరాల్లో పౌర విమానాల కోసం చిన్న ఎన్‌క్లేవ్ ఉంటుంది. విశాఖలో మాత్రం పూర్తిస్థాయి పౌర విమానాశ్రయం నావికాదళ స్థావరం లోపలే నడిచింది. 1991 అక్టోబర్ 21న వైస్ అడ్మిరల్ లక్ష్మీనారాయణ రామ్‌దాస్ దీనిని అధికారికంగా "ఐఎన్ఎస్ డేగా" గా ప్రారంభించారు.డేగా" అంటే మనకు తెలిసిన గద్ద జాతి పక్షే. శక్తి, వేగానికి ప్రతీకగా నిలిచే ఆ పేరు... తర్వాతి కాలంలో హాక్ జెట్లు, కామోవ్ హెలికాప్టర్లు, నిఘా విమానాలకు కేంద్రంగా ఎదిగి ఈ స్థావరానికి సరిగ్గా సరిపోయింది.2000ల దశకం ఐఎన్ఎస్ డేగా రూపురేఖలనే మార్చేసింది. 2007లో 10 వేల అడుగుల కొత్త రన్‌వే అందుబాటులోకి వచ్చింది. వెంటనే రాత్రి వేళల్లో కూడా విమాన కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. గోవా నుంచి కామోవ్ హెలికాప్టర్లతో కూడిన ఐఎన్ఏఎస్-333 "ఈగిల్స్", తర్వాత హాక్ జెట్ శిక్షణ విమానాలతో ఎఔయా-551 "ది ఫాంటమ్స్" ఇక్కడికి వచ్చాయి. 2009 నాటికి ఐదు నౌకాదళ స్క్వాడ్రన్లు, యుద్ధ నౌకల విమాన యూనిట్లు, నెలకు 550కుపైగా కమర్షియల్ విమానాలు... అన్నీ ఒకే రన్‌వేను పంచుకునే స్థాయికి ఐఎన్ఎస్ డేగా చేరుకుంది.విశాఖ ప్రజలకు ఇది రోజువారీ జీవితంలో భాగమైపోయింది. పైన హాక్ జెట్ గర్జిస్తే అది సాధారణ దృశ్యమే. కానీ ఎఔా డేగా కేవలం విమానాశ్రయం మాత్రమే కాదు. ప్రతి ఏడాది బంగాళాఖాతంలో విరుచుకుపడే తుపాన్లు, వరదల సమయంలో సహాయక చర్యల్లో ముందుండేది. తూర్పు నౌకాదళ కమాండ్ అడ్వెంచర్, స్కైడైవింగ్ కార్యక్రమాలకు కూడా ఇదే కేంద్రంగా నిలిచింది.ఈ ద్వంద్వ వినియోగ వ్యవస్థ విశాఖకు ప్రత్యేక



గుర్తింపునిచ్చింది. అయితే అదే కాలక్రమంలో దాని బలహీనతగా కూడా మారింది. మూడు వైపులా కొండలు ఉండటంతో విమానాలు ఒకే దిశలో టేకాఫ్, ల్యాండింగ్ చేయాల్సి వచ్చేది. గంటకు దాదాపు పది విమానాలకే పరిమితి. అదీ కాక పౌర విమానాల షెడ్యూల్ మొత్తం నౌకాదళ శిక్షణ సమయాలకు అనుగుణంగానే ఉండేది. ఇంతలో విశాఖ నగరం విస్తరించింది. ఉక్కు పరిశ్రమలు, ఫార్మా కంపెనీలు, పోర్టు ఆధారిత పెట్టుబడులతో దేశంలో వేగంగా ఎదుగుతున్న నగరంగా మారింది. 1990ల అవసరాలకు సరిపోయే విమానాశ్రయం... 2020ల విశాఖ అవసరాలకు సరిపోలేని పరిస్థితి ఏర్పడింది.ఎన్నో సంవత్సరాలుగా ప్రతిపాదనలకే పరిమితమైన భోగాపురం విమానాశ్రయం చివరకు సాకారమైంది. సుమారు ?4,700 నుంచి ?5,600 కోట్ల వ్యయంతో పీపీపీ విధానంలో జీఎంఆర్ నిర్మించిన "అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం", విశాఖకు ఈశాన్యంగా విజయనగరం జిల్లా భోగాపురం సమీపంలో సిద్ధమైంది. 3,800 మీటర్ల రన్‌వేతో భారీ వైడ్‌బాడీ విమానాలు దిగే సామర్థ్యం దీనికి ఉంది. మొదటి దశలో ఏడాదికి 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించేలా, భవిష్యత్తులో నాలుగు కోట్ల వరకు విస్తరించేలా దీన్ని రూపకల్పన చేశారు. డీజీసీఏ లైసెన్స్, బీసీఏఎస్ భద్రతా అనుమతులు, అంతర్జాతీయ ఇమ్మిగ్రేషన్ హోదా... అన్నీ పూర్తయ్యాయి. ఆగస్టు 17 నుంచి దేశీయ, అంతర్జాతీయ కమర్షియల్ విమానాలన్నీ భోగాపురం నుంచే నడవనున్నాయి. విశాఖకు చిరునామాగా ఉన్న"ఐఙ" ఐఏటీఏ కోడ్ కూడా అక్కడికే మారుతుంది.ఈ మార్పుతో మూతపడేది పౌర ప్రయాణికుల టెర్మినల్ మాత్రమే. నావికాదళ స్థావరం మాత్రం యథావిధిగా కొనసాగుతుంది. సైనిక విమానాలు, నౌకాదళ కార్యకలాపాలు, విపత్తు సహాయక చర్యలు, ప్రభుత్వ ప్రత్యేక విమానాలు, వీఐపీ రాకపోకలు... అన్నింటికీ ఐఎన్ఎస్ డేగా సేవలందిస్తూనే ఉంటుంది. అంతేకాదు, కమర్షియల్ విమానాల ఒత్తిడి తొలగిపోవడంతో విశాఖ గగనతలంపై భారత నౌకాదళానికి పూర్తి నియంత్రణ లభిస్తుంది. ఇప్పటి వరకు పౌర విమానాల షెడ్యూల్‌ను దృష్టిలో పెట్టుకుని చేయాల్సి వచ్చిన అడ్జస్ట్మెంట్లు ఇక అవసరం ఉండవు. శిక్షణ విమానాలు పెంచడం, నౌకాదళ కార్యకలాపాలను విస్తరించడం, అత్యవసర పరిస్థితుల్లో మరింత వేగంగా స్పందించడం... ఇవన్నీ మరింత సులభమవుతాయి.ఐఎన్ఎస్ డేగా ఎప్పుడూ శాశ్వత పౌర విమానాశ్రయంగా లేదు. భౌగోళిక పరిస్థితులు, కాలానుగుణ అవసరాలు కలిసి తాత్కాలిక ఏర్పాటుగా మొదలైన వ్యవస్థ... మూడు దశాబ్దాలకు పైగా విశాఖ నగరానికి సేవలందించింది. దాని వల్ల విశాఖ దేశవ్యాప్తంగా మెరుగైన వైమానిక అనుసంధానం పొందింది. అదే సమయంలో పరిమిత సామర్థ్యం, యుద్ధ విమానాలతో రన్‌వే పంచుకోవాల్సిన పరిస్థితిని కూడా భరించింది. ఇప్పుడు ఆ రెండు పాత్రలు విడిపోతున్నాయి. విశాఖకు ప్రపంచస్థాయి అంతర్జాతీయ విమానాశ్రయం లభిస్తోంది. ఐఎన్ఎస్ డేగా మాత్రం తన అసలు స్వరూపానికి తిరిగి వెళ్తోంది... తూర్పు నౌకాదళానికి పూర్తిస్థాయి వైమానిక కేంద్రంగా. ఇకపై ఆ పాత రన్‌వేపై హాక్ జెట్ గర్జిస్తూ ఆకాశంలోకి ఎగిరినప్పుడు... దాని వెనుక టేకాఫ్ కోసం బోయింగ్-737 విమానాల వరుస కనిపించదు అంతే

# తిరుపతి, నెల్లూరు జిల్లాల్లోనే ఓట్లు మిస్

**విజయవాడ,** : ఆంధ్రప్రదేశ్ రాజకీయ క్షేత్రంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ సంచలనం సృష్టిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4.16 కోట్ల ఓటర్లలో ఏకంగా 44.89 లక్షల ఓటర్లు అంటే సుమారు 10.8 శాతం ఓటర్ల పేర్లను అధికారులు ముసాయిదా జాబితాలో అన్ కలెక్టబుల్ కేటగిరీ కింద తొలగించేందుకు సిద్ధం చేశారు. జులై 31న విడుదలైన ఈ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం.. రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 3.71 కోట్లకు పడిపోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర అలజడి రేపుతోంది.ఈ భారీ ఓట్ల గల్లంతు వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తే.. 15.22 లక్షల మంది మరణించిన వారు కాగా, 22.99 లక్షల మంది శాశ్వతంగా నివాసం మారినవారు లేదా ఫారమ్‌లు సమర్పించని అన్ కలెక్టబుల్ కేటగిరీలో ఉన్నారు. మరో 7.37 లక్షల ఓట్లను ఒకే వ్యక్తికి వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న డూప్లికేట్ ఓట్లుగా అధికారులు వర్గీకరించారు. ముఖ్యంగా రాయలసీమ , కోస్తా జిల్లాల్లో ఓట్ల రద్దు అత్యధికంగా నమోదైంది. నెల్లూరు జిల్లాలో అత్యధికంగా 2.91 లక్షల ఓట్లు, తిరుపతి జిల్లాలో 2.88 లక్షలు, కర్నూలులో 2.74 లక్షలు, అనంతపురంలో 2.48 లక్షలు, వైఎస్సార్ కడపలో 2.45 లక్షలు, విశాఖపట్నంలో 2.39 లక్షల ఓట్లు తొలగింపు లిస్టులోకి వెళ్లాయి.ఈ భారీ ప్రక్రియ వెనుక అసలేం జరుగుతోంది.. వీరంతా ఎటు పోయారనే ప్రశ్న అందరిలోనూ ఆసక్తి రేపుతోంది. ఉపాధి, విద్య, వ్యాపార రీత్యా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై లేదా ఇతర నగరాలకు శాశ్వతంగా వలస వెళ్లిన వారు క్షేత్రస్థాయి రీ-వెరిఫికేషన్ సమయంలో లభించకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని అధికారులు చెబుతున్నారు. రాజకీయ నష్ట కోణంలో చూస్తే, ఈ ఓట్ల గల్లంతు ప్రభావం రెండు ప్రధాన పార్టీలపై పడే అవకాశం ఉంది. పట్టణ ప్రాంతాల్లో నివసిస్తూ సొంత ఊళ్లకు వచ్చి ఓటేసే మైగ్రెంట్ ఓటర్లు వైఎస్సార్‌సీపీ లేదా టీడీపీ మద్దతుదారులనే లెక్కలు పార్టీల వద్ద ఉ



న్నాయి. క్షేత్రస్థాయిలో తమ మద్దతుదారుల పేర్లు పొరపాటున ఈ 44 లక్షల జాబితాలో చేరాయేమోనని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమితో పాటు ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ఉప ఎన్నికల వేళ ఈ ఓట్ల వ్యత్యాసం గెలుపోటములను శాసించే స్థాయిలో ఉంది.ఎన్నికల సంఘం, సీఈఓ వివేక్ యాదవ్ స్పష్టం చేసిన దాని ప్రకారం, ఇది కేవలం ముసాయిదా మాత్రమే. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు హక్కునూ నోటీసు, విచారణ లేకుండా తొలగించబోమని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం ఆగస్టు నెల అంతా క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ నడుస్తోంది. తమ పేరు పొరపాటున గల్లంతైతే ఫారమ్-6 సమర్పించి, సరైన ఆధారాలు చూపిస్తే అక్టోబర్ 3న విడుదలయ్యే తుది ఓటర్ల జాబితాలో మళ్లీ పేరు చేరుతుందని ఈసీ వెల్లడించింది. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో గ్రామీణ మరియు పట్టణ పరిధిలో బూత్ లెవెల్ ఏజెంట్లను అలర్ట్ చేసిన కూటమి, వైఎస్సార్‌సీపీ నేతలు ప్రతి నియోజకవర్గంలో రద్దయిన ఓట్ల జాబితాను రీ-వెరిఫై చేసే పనిలో పడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటూ విలువైనదే అయినందున, అసలైన ఓటర్లు తమ హక్కును కోల్పోకుండా చూసేందుకు పొలిటికల్ పార్టీలు డిజిటల్ క్యాంపెయిన్లు, డోర్-టు-డోర్ వెరిఫికేషన్లను ముమ్మరం చేశాయి.

# ఎలా ఎదిగాడో...దానికి డబుల్ స్పీడ్ లో...

# దిగజారిన ఉదయ్ కృష్ణారెడ్డి



**ఒంగోలు,** : ట్రెయినీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కష్టపడి పైకి వచ్చారు. ఎంత వేగంగా ఎదిగారో.. అంతే స్పీడ్ గా పతనమయ్యారు. ఒక బలహీనత ఆయన కెరీర్ ను ప్రమాదంలోకి నెట్టేసింది. మహిళలతో సంబంధాల కోసం ఉదయ్ కృష్ణారెడ్డి ఐపీఎస్ ఉద్యోగానికే ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నారు. ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కేసులో ట్విస్ట్ ల మీద ట్విస్ట్ లు పోలీసుల విచారణతో వెదలయింది. ట్రెయినీ మహిళ ఐపీఎస్ తో మాత్రమే కాకుండా మరో మహిళతోనూ వివాహేతర సంబంధం ఉన్నట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడయింది. తమ ప్రాంతానికి చెందిన మహిళ హైదరాబాద్ లో ఉండటం, ఆమెను లోబర్చుకున్నారన్న ఆరోపణలు ఉదయ్ కృష్ణారెడ్డిపై వినిపిస్తున్నాయి.... ట్రయినీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసు దర్యాప్తులో కీలక పురోగతి కనిపిస్తుంది. ఉదయ్ కృష్ణారెడ్డి గదిలో కత్తి, రెండు ప్రేమలేఖలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన వివాహితతో సంబంధం ఉన్నట్లు గుర్తించారు. బాధితురాలిని కలిసిన తర్వాత ఉదయ్‌కు వివాహిత దూరమైనట్లు కూడా కనుగొన్నారు. తోటి ట్రైనీ మహిళా ఐపీఎస్ అధికారిణిపై వేధింపుల కేసులో అరెస్టయిన ట్రెయినీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డికి సంబంధించి దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నగర మహిళా భద్రతా విభాగం డీసీపీ లావణ్య నాయక్ జాదవ్ నేతృత్వంలో సాగుతున్న విచారణలో నిందితుడి విపరీత ప్రవర్తన, ఇతర సంబంధాలపై కీలక ఆధారాలు లభ్యమయ్యాయి... కేసులో భాగంగా సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం పోలీసులు అశోక్‌నగర్‌లోని ఉదయ్ కృష్ణారెడ్డి గదిలో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఒక ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్‌తో పాటు ఒక కత్తి, వేర్వేరు చేతిరాతలతో ఉన్న రెండు ప్రేమలేఖలను స్వాధీనం చేసుకున్నారు. ఈ లేఖల ఆధారంగా ఆరా తీయగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ వివాహితతో ఉదయ్‌కు సన్నిహిత సంబంధం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 2014లో వివాహమైన సదరు మహిళ, 2023 నుంచి భర్తకు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలోనే ఆమెకు ఉదయ్‌తో పరిచయం ఏర్పడినట్లు తెలిసింది. ఉదయ్ సూచన మేరకే ఆ మహిళ తన పాత ఉద్యోగాన్ని వదిలేసి, అశోక్‌నగర్‌లోని ఓ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లో చేరినట్లు దర్యాప్తులో వెల్లడైంది. వీరిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగాక, లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉందామని ఉదయ్ ప్రతిపాదించగా, చట్టబద్ధంగా విడాకులు రాకపోవడంతో ఆమె నిరాకరించినట్లు సమాచారం. ఈ కేసులో మరో కీలకమైన విషయం ఏమిటంటే.. ఈ ఏడాది ఫిబ్రవరిలో బాధితురాలైన ట్రెయినీ ఐపీఎస్ అధికారిణిఆ వివాహితను కలిసి ఉదయ్ కృష్ణారెడ్డి విపరీత ప్రవర్తన, తనపై జరిపిన దాడుల గురించి వివరించారు. దీంతో అతడి నిజస్వరూపం తెలుసుకున్న ఆ మహిళ, అప్పటి నుంచి ఉదయ్‌కు దూరంగా ఉంటున్నట్లు పోలీసుల విచారణలో స్పష్టమైంది. బాధితురాలి గదిలోకి ఉదయ్ బలవంతంగా ప్రవేశించి ఆమె ఫోన్‌ను లాక్కున్నట్లు కూడా పోలీసులకు బలమైన ఆధారాలు లభించాయి. శిక్షణ సమయంలోనూ ఉదయ్ కృష్ణారెడ్డి అతి కోపం, ప్రవర్తన కారణంగా తోటి అధికారులు మానసికంగా ఇబ్బంది పడినట్లు తెలుస్తోంది.ఈ కేసులో భాగంగా పోలీసులు ఇప్పటివరకు దాదాపు 20 మంది నుంచి వాంగ్మూలాలు సేకరించారు

# అనగానికి రాజకీయ ఇబ్బందులు

**గుంటూరు,** : తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్ రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయన ప్రధాన అనుచరుడు గూడపాటి శ్రీనివాసరావు పార్టీకి రాజీనామా చేసి వైసీపీలో చేరడం ఒకరకంగా సాక్ అని చెప్పాలి. మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రాతినిధ్యం వహిస్తున్న రేపల్లె నియోజకవర్గంలో స్థానిక రాజకీయ పరిణామాల నేపథ్యంలో రేపల్లెకు చెందిన టీడీపీ నేత గూడపాటి శ్రీనివాసరావు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో ఆయన పార్టీని వీడుతూ, వైసీపీ కాంగ్రెస్ పార్టీ అధినేతను కలిసి త్వరలోనే ఆ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. రేపల్లె టీడీపీ నేత గూడపాటి శ్రీనివాసరావు పార్టీ వీడటం కేవలం తన వ్యక్తిగత కారణాలరీత్యా రాజీనామా చేశానని చెప్పారు. అనగాని సత్యప్రసాద్ వరసగా మూడు సార్లు రేపల్లె నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. 2014లో తొలిసారి గెలిచిన అనగాని సత్యప్రసాద్ తర్వాత 2019, 2024 ఎన్నికల్లోనూ విజయం సాధించి హ్యాట్రిక్ విక్టరీని కొట్టారు. ఈ విజయం వెనక గూడపాటి కష్టం ఉందని ఆయన అనుచరులు చెబుతున్నారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత చంద్రబాబు మంత్రివర్గంలో రెవెన్యూ శాఖ మంత్రిగా బాధ్యతలను చేపట్టారు. రేపల్లె నియోజకవర్గంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ కుటుంబ సభ్యుల జోక్యం ఎక్కువయిందని, పార్టీ కోసం, ఆయన గెలుపు కోసం పనిచేసిన వారిని మంత్రి అయిన తర్వాత పట్టించుకోవడం లేదని గూడపాటి శ్రీనివాసరావు అనుచరులు చెబుతున్నారు. కానీ వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేసినట్లు



గూడపాటి హుందాగా చెప్పడం విశేషం. ఇక రంజుగా రాజకీయం వైసీపీ కండువా కప్పుకుని... తాజాగా రేపల్లె నియోజకవర్గం టీడీపీ నేత గూడపాటి శ్రీనివాసరావు వైసీపీలో చేరారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ సమక్షంలో రేపల్లె నియోజకవర్గ టీడీపీ నేత, కాపు నాయకుడు గూడపాటి శ్రీనివాసరావు, అనుచరులు టీడీపీలో చేరారు. జగన్ గూడపాటి శ్రీనివాసరావును పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గతంలో గూడపాటి శ్రీనివాసరావు రేపల్లె నియోజకవర్గంలో కీలక నేతగా ఉన్నారు. రేపల్లెలో పార్టీ విజయం కోసం గూడపాటి శ్రీనివాసరావు పనిచేస్తారని, వచ్చే ఎన్నికల్లో మోహన్ కు మద్దతుగా ప్రకటిస్తారని తెలిపారు. దీంతో రేపల్లె నియోజకవర్గంలోని వైసీపీలో జోష్ పెరిగింది. వచ్చే ఎన్నికల్లో రేపల్లెలో విజయం సాధించడానికి తన వంతు కృషి చేస్తానని, గూడపాటి శ్రీనివాసరావు చెప్పారు. కాపు సామాజికవర్గం నేత వైసీపీలోకి రావడంతో ఆ పార్టీ నేతల్లో ఒకింత సంతోషం వ్యక్తమవుతుంది.

# ఏపీ బ్రాండ్ అంబాసిడర్ గా చిరు

**విజయవాడ, ఆగస్టు 5 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారిక బ్రాండ్ అంబాసిడర్‌గా మెగాస్టార్ చిరంజీవిని నియమించే దిశగా ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో పెట్టుబడులు, పర్యాటకరంగం అభివృద్ధి , అలాగే ప్రభుత్వ ప్రాధాన్య ప్రాజెక్టుల విశిష్టతను అంతర్జాతీయ స్థాయిలో ప్రమోట్ చేసేందుకు ఆయన ప్రతిభను వినియోగించుకోవాలని భావిస్తున్నారు. ఈ మేరకు ప్రాథమిక సంప్రదింపులు కూడా పూర్తయ్యాయని చెబుతున్నాయి. గతంలో గుజరాత్ పర్యాటక రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడానికి బాలీవుడ్ సూపర్‌స్టార్ అమితాబ్ బచ్చన్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా రంగంలోకి దింపారు. అదే తరహా వ్యూహంతో ఆంధ్రప్రదేశ్ ఇమేజ్‌ను మరింత పెంచేందుకు చిరంజీవి క్రేజ్, గ్లోబల్ పాపులారిటీ ఎంతగానో ఉపయోగపడతాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం యోచిస్తోంది. జాతీయ స్థాయిలో విశేష గుర్తింపు సాధించడంతో పాటు గతంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం చిరంజీవికి ఉంది. సినిమా రంగానికే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయనకున్న విశ్వసనీయత రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆయన ఇమేజ్ ద్వారా పర్యాటకులు, విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించడం మరింత సులువవుతుందని ప్రభుత్వం



అంచనా వేస్తోంది. చిరంజీవి వ్యాపార రంగానికి కాకుండా నేరుగా రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, టూరిజం ప్రమోషన్ కోసం భాగస్వామి కావడం వల్ల ఇటు సినీ వర్గాల్లోనూ, అటు రాజకీయ రంగాన సరికొత్త ఉత్సాహం నెలకొంది. గత కొన్ని నెలలుగా కూటమి ప్రభుత్వానికి అనుకూల సంకేతాలు ఇస్తూ వస్తున్న చిరంజీవి, ఈ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ అంశంపై తుది రూపుదిద్దుకుంటున్న ప్రక్రియ త్వరలోనే కొలిక్కి రానుందని తెలుస్తోంది. ప్రభుత్వం నుంచి త్వరలోనే దీనికి సంబంధించి అధికారిక సమాచారం లేదా సంతకాల ప్రకటన వెలువడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఒకవేళ ఇది ఖరారైతే, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడంలో మెగాస్టార్ పాత్ర అత్యంత కీలకమైనదిగా మారనుంది.

# గుడివాడలోకి కొడాలి ఎంట్రీ



విజయవాడ, : మాజీ మంత్రి కొడాలని రాజకీయాల్లో మళ్లీ క్రియాశీలకం అయ్యారు. వైసీపీ అధినేతను కలవడం, ప్రభుత్వాన్ని విమర్శించడం వంటి పరిణామాలతో ఆయన గుడివాడ రాజకీయాల్లో తిరిగి యాక్టివ్ మోడ్‌లోకి వచ్చారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని తాడేపల్లిలో ఇటీవల కలిసి పార్టీ బలోపేతంపై చర్చించారు. కూటమి ప్రభుత్వంపై, ముఖ్యంగా చంద్రబాబు పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. గుడివాడ రాజకీయాల్లో మళ్లీ తన మార్క్ పోరాటాలకు సిద్ధమవుతున్నారు. గుడివాడలోవరసగా గెలిచిన కొడాలి నాని గత ఎన్నికల్లో కూటమి గాలిలో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత ఆయన ఆరోగ్యం బాగా లేక హైదరాబాద్ కే పరిమితమయ్యారు. కొడాలి నాని పై అనేక కేసులు నమోదయ్యాయి. అప్పుడప్పుడు గుడివాడకు రావడం పోలీసు స్టేషన్ కు వచ్చి హాజరు కావడం తిరిగి హైదరాబాద్ వెళ్లిపోతున్నారు. అలాంటి కొడాలి నాని తిరిగి గుడివాడలో వైసీపీ బలోపేతానికి ఆయన సిద్ధమయ్యారని తెలిసింది. మొన్నా మధ్య కొడాలి నాని తన రాజకీయ వారసుడిగా తన సోదరుడి కుమారుడిని ప్రకటించారు. తన రాజకీయ వారసుడిగా తన తమ్ముడి కుమారుడైన కొడాలి అర్జున్ పేరును ప్రకటించారు. నానికి ఇద్దరు కుమార్తెలు ఉండగా, వారికి రాజకీయాలపై ఆసక్తి లేకపోవడంతో సోదరుడి కుమారుడిని వారసుడిగా ఎంపిక చేశారు. రాజకొడాలి అర్జున్ 2029 ఎన్నికల్లో కొడాలి నాని స్వయంగా గుడివాడ బరిలో నిలవనుండగా, ఆ తర్వాత 2034 ఎన్నికల్లో అర్జున్ రాజకీయ రంగప్రవేశం చేస్తారని స్పష్టమైందిస్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండగా కొడాలి నాని మళ్లీ యాక్టివ్ అయ్యారు. కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కలసి పనిచేయాలని సూచించారు. కేసులు పెట్టి జైల్లో వేస్తే నెల లేదా ఆరు నెలలు ఉంటామని, తర్వాత బయటకు వస్తామని కొడాలి నాని అన్నారు. అంతే కాదు స్థానికసంస్థల ఎన్నికల్లో గుడివాడ నియోజకవర్గంలో ఎక్కడా ఏకగ్రీవం కానివ్వబోమని ప్రకటించారు. అన్ని స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు పోటీ చేస్తారని కొడాలి నాని ప్రకటించారు. గుడివాడలో జరిగిన కార్యకర్తల సమావేశంలో కొడాలి నాని మాట్లాడుతూ తాను కూడా ఇక కార్యకర్తల చెంతనే ఉంటానని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, ఇక వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని ఆయన చెప్పడంతో ఇక గుడివాడ అడ్డాగా కొడాలి నాని పనిచేస్తారని ఆయన అనుచరులు చెబుతుతున్నారు.

# జెన్ జీ టచ్ లో జనసేన

**కాకినాడ, ఆగస్టు 6 :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జెన్ జీ యువత కేంద్రంగా రాజకీయ పరిస్థితులు మారుతున్నాయి. ఈ నేపథ్యంలో జనసేన పార్టీని సైతం అదే ఆధునిక స్థాయిలో తీర్చిదిద్దాలని పవన్ గట్టిగా భావిస్తున్నారు. కేవలం పాత పద్ధతుల్లో కాకుండా మారుతున్న టెక్నాలజీ, సోషల్ మీడియా, సరికొత్త ఆలోచన విధానాలకు అనుగుణంగా పార్టీ యంత్రాంగాన్ని మార్పులు చేస్తున్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర అధికార ప్రతినిధుల కమిటీని రద్దు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 26 మంది నాయకులను వారి బాధ్యతల నుంచి తప్పించారు. నూతన నియామకాలు పూర్తి అయ్యే వరకు టీవీ డిబేట్లు, మీడియా సమావేశాలలో ఎవరూ పాల్గొనవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పార్టీ సంస్థాగత ప్రక్షాళన దిశగా ఈ నిర్ణయం చాలా కీలకమైన అడుగుగా రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న తరుణంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ సమూల మార్పులు చేపడుతున్నారు. ఇప్పటికే ప్రకాశం అలాగే నెల్లూరు జిల్లాల కమిటీలను రద్దు చేసిన అధినాయకత్వం, పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా కొత్త కమిటీల బాధ్యతలను క్షేత్రస్థాయి క్యాడర్ కు అప్పగిస్తోంది. ఈ వరుస నిర్ణయాల కొనసాగింపుగానే ఇప్పుడు రాష్ట్రస్థాయి అధికార ప్రతినిధుల కమిటీని పూర్తిగా రద్దు చేయడం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలలో జనసేనకు ప్రాతినిధ్యం వహిస్తున్న 26 మంది అధికార ప్రతినిధుల బాధ్యతలను హైకమాండ్ ఉపసంహరించుకుంది. కొత్త కమిటీల నియామకం జరిగే వరకు మీడియా ముందుకు వచ్చి మాట్లాడకూడదని కఠిన నిబంధనలు పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయానికి పార్టీని పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయడమే ఈ ప్రక్షాళన ముఖ్య ఉద్దేశం. క్షేత్రస్థాయి నుంచి నాయకులను చురుగ్గా ఉంచడానికి ఈ కఠినమైన నిర్ణయాలు ఎంతగానో ఉపయోగపడతాయని పార్టీ భావిస్తోంది. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి యువతకు ఎప్పుడూ పెద్దపీట వేస్తూ వస్తున్నారు పవన్ కళ్యాణ్. అయితే ప్రస్తుత జెన్ జీ ట్రెండ్‌కి తగినట్లుగా పోరాటాలకు సిద్ధంగా ఉండే నాయకత్వాన్ని తయారు చేయాలని కోరుకుంటున్నారు. కొత్త తరపు గొంతుక పార్టీలో స్పష్టంగా వినిపించాలనే లక్ష్యంతో ఈసారి మరింత ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పూర్తిగా ప్రక్షాళన చేసే పనిలో పడ్డ ఆయన కొత్త కమిటీల నియామకం పై సుదీర్ఘంగా కసరత్తు చేస్తున్నారు. ఈసారి కేవలం రాజకీయ నాయకులే కాకుండా చదువుకున్న విద్యాధికులతో పాటు ఐటీ ఉద్యోగులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. అన్ని సామాజిక వర్గాల వారికి తగిన స్థానం కల్పించడం ద్వారా ప్రజల్లోకి బలమైన సంకేతాలు పంపాలని చూస్తున్నారు. వచ్చే నెలలో ఈ కొత్త కమిటీల పూర్తి జాబితాను అధికారికంగా ప్రకటించే




అవకాశం ఉంది. యువత శక్తిని పూర్తిగా వినియోగించుకోవడం ద్వారా పార్టీ భవిష్యత్తును మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో అడుగులు పడుతున్నాయి. దేశ రాజకీయాలను ఇటీవల కాలంలో జెన్ జీ తరహా ఉద్యమాలు ఒక కుదుపు కుదిపేశాయి. ఆ స్ఫూర్తిని దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీలో యువతతో పాటు చదువుకున్న టెక్కీలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించాలని సమాచారం అందుతోంది. ముఖ్యంగా ఐటీ రంగానికి చెందిన నిపుణులు, సామాజిక అంశాలపై పూర్తి అవగాహన ఉన్న యువ నాయకులను ప్రోత్సహించి కీలక బాధ్యతలు అప్పగించాలని ఆలోచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యం ఇస్తూ సామాజిక సమీకరణాలను సమతుల్యం చేయడమే ఈ కొత్త కమిటీల ప్రత్యేకతగా నిలవనుంది. కేవలం సాంప్రదాయ ధోరణులకు పరిమితం కాకుండా నేటి డిజిటల్ యువతకు సులభంగా అర్థమయ్యే రీతిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పవన్ కళ్యాణ్ కోరుకుంటున్నారు. ఈ ఆధునిక విధానం ద్వారా యువత పెద్ద ఎత్తున పార్టీ వైపు ఆకర్షితులు అవుతారని, రాబోయే ఎన్నికలలో ఇది పార్టీ విజయానికి ప్రధాన భూమిక పోషిస్తుందని అంతా భావిస్తున్నారు. మార్పు అనేది ఎప్పుడూ ఒక మంచి పరిణామం అని నమ్మే పవన్ కళ్యాణ్, జనసేన పార్టీలో చేస్తున్న ఈ ప్రక్షాళన భవిష్యత్తు రాజకీయాలకు ఒక దిక్సూచి కానుంది. టెక్నాలజీ యుగంలో దూసుకుపోతున్న నేటి తరానికి తగినట్లుగా పార్టీ యంత్రాంగాన్ని సంస్కరించడం ద్వారా సమాజంలో సరికొత్త రాజకీయ సంస్కృతికి నాంది పలుకుతున్నారు. అనుభవజ్ఞులైన సీనియర్ల మార్గదర్శకత్వంలోనే ఉంటూనే, నిర్ణయాలు తీసుకునే అధికారంలో యువతకు పెద్దపీట వేయడం ఈ కొత్త కమిటీల ప్రధాన ఉద్దేశం. రాబోయే కాలంలో జరగబోయే ప్రతి ఎన్నికను సవాల్‌గా తీసుకుని కూటమి ప్రభుత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని జనసేన శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయి. త్వరలో ప్రకటించబోయే కొత్త రాష్ట్ర కమిటీ జాబితా రాజకీయ వర్గాలలో పెను మార్పులకు కారణం కానుంది. పవన్ కళ్యాణ్ తీసుకున్న ఈ సాహసోపేతమైన నిర్ణయాలు పార్టీని ఏ విధంగా విజయతీరాలకు చేర్చుతాయనేది వేచి చూడాలి. ఏది ఏమైనా ఈ నిర్ణయం యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# పరారీలో వైసీపీ నేతలు

**ఏలూరు, గుంటూరు,** : ఆంధ్రప్రదేశ్‌లో చట్టం తన పని తాను చేసుకుపోతుంటే.. వైఎస్సార్‌సీపీ నేతలలో కనిపిస్తున్న భయం, ఆందోళన రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు చెలరేగిపోయి కేసులు మూటగట్టుకున్న నాయకులు.. ఇప్పుడు విచారణను ఎదుర్కొనే ధైర్యం లేక చాంతాడంత పొడవునా పరారీలో ఉంటున్నారు. ఎక్కువ మంది కొత్త కేసుల్లోనే ఇరుక్కుంటున్నారు. కనిపించకుండా పోతున్నారు. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుకు మద్యం రవాణా టెండర్ల అక్రమాల కేసులో సుప్రీంకోర్టు నుంచి ముందస్తు బెయిల్ రాక తీవ్ర షాక్ తగలడం, చింతాడ రవికుమార్, గుంటూరు తూర్పు మాజీ ఎమ్మెల్యే ముస్తఫా వంటి వారు ఎక్కడ ఉన్నారో తెలియక అజ్ఞాతంలోకి వెళ్లిపోవడం ఈ సిరీస్‌లో తాజా పరిణామాలు. తమ్మినేని వంటి కొందరు నేతలు అత్యంత ప్రయాస పడి మధ్యంతర బెయిల్ తెచ్చుకుంటుంటే.. మిగిలిన వారంతా పోలీసుల భయంతో దిక్కుతోచని స్థితిలో నక్కి నక్కి బతుకుతున్నారు. అసలు ఇక్కడ విచిత్రమేమిటంటే.. పోలీసులు వీరిని అరెస్ట్ చేయడానికి పెద్దగా ప్రత్యేక వేట ఏమీ సాగించడం లేదు. అయినప్పటికీ, తమ అక్రమాలు ఎక్కడ వెలుగులోకి వస్తాయోనన్న భయంతో ఫోన్లు కూడా వాడకుండా, రహస్య స్థావరాల్లో దాక్కుంటూ నేతలే సొంతంగా నరకం అనుభవిస్తున్నారు. ఈ ఆధునిక డిజిటల్ యుగంలో ఫోన్ లేకుండా, పరివారానికి దూరంగా, నిరంతరం పోలీసుల సైరన్ వినపడితే ఉలిక్కిపడుతూ అజ్ఞాతంలో గడపడం ఏ రాజకీయ నాయకుడికైనా తీవ్రమైన మానసిక వేదన. ముందస్తు బెయిల్ ఇప్పించాలంటూ కోర్టుల చుట్టూ లాయర్లతో పిటిషన్లు వేయిస్తూ, రోజులు లెక్కిస్తూ బతకడం కంటే పెద్ద శిక్ష మరొకటి ఉండదు. వైసీపీ నాయకత్వం గానీ, ఈ పరారీలో ఉన్న నేతలు గానీ అర్థం చేసుకోవాల్సిన ప్రధానమైన అంశం ఒకటుంది. సాంకేతిక పరిజ్ఞానం ఇంతగా అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో నిందితులు ఎంతకాలం పారిపోగలరు? ఎక్కడో ఒకచోట ఫోన్ వాడినా, డిజిటల్



ట్రాన్సాక్షన్ చేసినా లేదా మూడో వ్యక్తితో మాట్లాడినా పోలీసులు సులభంగా ట్రాప్ చేయగలరు. పోలీసులకు పట్టుబడకుండా శాశ్వతంగా తప్పించుకోవడం అసాధ్యమనే విషయాన్ని గుర్తించకుండా, కోర్టులు ముందస్తు బెయిల్ ఇచ్చే వరకు అజ్ఞాతంలో ఉంటామనడం కేవలం స్వయంకృతాపరాధమే. నిజానికి చట్టాన్ని గౌరవించి ధైర్యంగా వెళ్లి పోలీసుల ముందు లొంగిపోతే .. మహా అయితే రిమాండ్‌కు పంపి జైలులో పెడతారు. కేసు తీవ్రతను బట్టి వారం లేదా పది రోజుల్లో సాధారణ బెయిల్ వచ్చే అవకాశాలు మెండుగా ఉంటాయి. ఆ చట్టపరమైన మార్గాన్ని వదిలేసి, రోజూ అరెస్ట్ అవుతామేమోనన్న భయంతో ముళ్ల కంచె మీద గుడ్డ వేసుకున్నట్లు పరారీలో రోజులు గడపడం వ్యూహాత్మకంగా పెద్ద పొరపాటు. ఒకవైపు సుప్రీంకోర్టు కూడా తీవ్రమైన ఆరోపణలు, ఆర్థిక నేరాలు ఉన్న కేసుల్లో కస్టడీ విచారణ అవసరమని స్పష్టం చేస్తూ ముందస్తు బెయిళ్లను తిరస్కరిస్తోంది. ఈ పరిణామాలైనా వైసీపీ నేతలకు కళ్లు తెర్పించాలి. గతం చేసిన తప్పులకు భయపడి అడవుల్లోనో, పక్క రాష్ట్రాల్లోనో నక్కి నక్కి బతికే కన్నా.. చట్టం ముందు హాజరై, లొంగిపోయి న్యాయపోరాటం చేయడమే రాజకీయ నాయకులకు, వారి భవిష్యత్తుకు శ్రేయస్కరం. అది వారు అర్థం చేసుకోలేకపోతున్నారు

# మండలి కోసం వడపోతలు షురూ




విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ శాసన మండలి లో గవర్నర్ కోటాకు చెందిన రెండు సభ్యుల పదవీకాలం ముగియడంతో కొత్త నియామకాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. ఇప్పటివరకు ఈ స్థానాల్లో కొనసాగిన పందుల రవీంద్ర , జకియా ఖానం పదవీకాలం ముగియడంతో ఖాళీలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ( ఈ రెండు స్థానాలను భర్తీ చేసే అవకాశం ఉండటంతో పలువురు నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలోనే తీవ్ర పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో టికెట్ దక్కని నాయకులు, పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు, పార్టీ కోసం త్యాగం చేసిన వారు, సామాజిక సమీకరణాల్లో కీలక పాత్ర పోషించే నేతలు తమ పేర్లను పరిశీలించాలని అధిష్ఠానాన్ని కోరుతున్నట్లు సమాచారం. సామాజిక వర్గాల సమతుల్యతను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకునే అవకాశముందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. మిత్రపక్షాలకు ఈ స్థానాలను కేటాయించకుండా రెండింటినీ టీడీపీనే భర్తీ చేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే సంకేతాలు ఇచ్చినట్లు రాజకీయ చర్చ సాగుతోంది. దీంతో పార్టీ అంతర్గతంగా పోటీ మరింత పెరిగింది. ఎవరికీ అవకాశం దక్కుతుందన్న అంశంపై నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం అసెంబ్లీలో టీడీపీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. దీంతో ప్రభుత్వానికి అవసరమైన బిల్లులు సులభంగా ఆమోదం పొందుతున్నాయి. అయితే శాసన మండలిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. అక్కడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ప్రభుత్వానికి ప్రతి అంశంలో సవాళ్లు ఎదురవుతున్నాయి. కొన్ని కీలక బిల్లులపై మండలిలో తీవ్ర చర్చలు జరగడంతో పాటు ప్రభుత్వానికి ఆశించిన ఫలితాలు రాకపోయిన సందర్భాలు కూడా ఉన్నాయిఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని కీలక బిల్లులు శాసన మండలిలో ఆశించిన విధంగా ఆమోదం పొందలేదు. పార్టీ నేత తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించే ప్రతిపాదనతో తీసుకొచ్చిన బిల్లు మండలిలో నిలిచిపోయింది. అలాగే పీపీపీ విధానంలో కొన్ని మెడికల్ కాలేజీల నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించే అంశం కూడా తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ పరిణామాలు మండలిలో ప్రభుత్వ వాదనను మరింత బలంగా వినిపించే నాయకుల అవసరాన్ని టీడీపీ ముందుకు తెచ్చాయి. అందుకే సభలో దూకుడుగా వాదించే, ప్రతిపక్ష విమర్శలకు సమర్థంగా సమాధానం చెప్పగల నాయకులను ముందుకు తీసుకురావాలనే ఆలోచనకు పార్టీ ప్రాధాన్యం ఇస్తోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ వ్యూహంలో భాగంగానే శ్రీకాకుళం (కు చెందిన కావలి గ్రీష్మకు అవకాశం కల్పించారు. ఆమె పార్టీ తరపున చురుకుగా వ్యవహరిస్తున్నప్పటికీ, మండలిలో మరింత దూకుడుగా వాదించే నాయకులు అవసరమనే అభిప్రాయం కొందరిలో వ్యక్తమవుతోంది. అందుకే ఈసారి బలమైన వాక్చాతుర్యం కలిగిన, ప్రతిపక్షంపై సమర్థంగా ఎదురుదాడి చేయగల నేతలను ఎంపిక చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదే సమయంలో సామాజిక సమీకరణాలు, పార్టీకి చేసిన సేవలు, భవిష్యత్ రాజకీయ అవసరాలు వంటి అంశాలను కూడా టీడీపీ నాయకత్వం పరిగణనలోకి తీసుకుంటుందని తెలుస్తోంది.

# అమరావతి, మావిగన్‌కు పెద్ద తేడా లేదా

**విజయవాడ,** : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం, రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ ప్రాజెక్టుల పురోగతిపై ఇటీవల నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన కీలక వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చర్చకు తెరలేపాయి. అమరావతి అంటే కేవలం 29 గ్రామాల సముదాయం మాత్రమే కాదు.. విజయవాడ, గుంటూరు నగరాలతో అనుసంధానమైన సమగ్ర బృహత్ రాజధాని ప్రాంతం అంటూ చంద్రబాబు ఇచ్చిన స్పష్టత, అమరావతి బ్రాండ్‌ను పునర్నిర్మించే వ్యూహాత్మక అడుగుగా కనిపిస్తోంది. విజయవాడ–గుంటూరు–అమరావతిలను కలిపి ఒక మెగా మెట్రోపాలిటన్ రీజియన్‌గా తీర్చిదిద్దడమే ఏపీ భవిష్యత్ ఆర్థిక, సామాజిక దిశను నిర్దేశించే అసలైన మాస్టర్ ప్లాన్ అని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఈ ప్రకటన వెనుక విస్తృతమైన రాజకీయ, నరేటివ్ పోరాటం దాగి ఉంది. గత కొద్దికాలంగా అమరావతి బ్రాండ్ ఇమేజ్‌ను తగ్గించేందుకు ప్రతిపక్ష వైఎస్సార్సీపీ నిరంతరం కౌంటర్ నెరేటివ్‌ను నడుపుతోంది. జగన్ మావిగన్ ప్రతిపాదన తెచ్చారు. మావిగన్‌లో మ అంటే మచిలిపట్నం..మిగతా రెండు విజయవాడ, గుంటూరు. ఇప్పుడు చంద్రబాబు చెప్పిన దాంట్లో మచిలీపట్నం లేదు. మిగతా అంతా సేమ్. మాది విజన్, మీది కేవలం 29 గ్రామాల రియల్ ఎస్టేట్ మోడల్ అని చిత్రీకరించే ప్రయత్నం చేయడం ద్వారా రాజధానిపై ప్రజల్లో గందరగోళం సృష్టించడమే వైఎస్సార్సీపీ ప్రధాన రాజకీయ వ్యూహంగా మారింది. దీనికి చెక్ పెడుతూనే, సాధారణ ప్రజల్లో ఉన్న సంకోచాలను తొలగించేందుకు చంద్రబాబు ఈ త్రివేణీ సంగమం ఫార్ములాను తెరపైకి తెచ్చారు.

# ఎయిర్ పోర్ట్ ఎఫెక్ట్... ఆ 30 గ్రామాలకు కనెక్టివిటీ కట్



**అదిలాబాద్,** : ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం భూసేకరణలో అనుకుంట ప్రధాన రహదారి కూడా చేరనుండటంతో 30 గ్రామాలకు కనెక్టివిటీ లేకుండా పోతుంది. దీంతో ప్రత్యామ్నాయంగా కచికంటి మీదుగా కొత్త బైపాస్ నిర్మించనున్నారు. 66 అడుగుల వెడల్పుతో రూపొందనున్న ఈ రహదారి కోసం ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది. బంగారుగూడ, కచికంటి మీదుగా జిల్లా కేంద్రానికి సులభంగా చేరుకునేలా ఈ మార్గాన్ని అభివృద్ధి చేయనున్నారు. విమానాశ్రయ నిర్మాణం కారణంగా రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు చేపడుతున్నారు.ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత విమానాశ్రయ నిర్మాణంతో జిల్లాలో రహదారి వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. విమానాశ్రయం కోసం చేపట్టనున్న భూసేకరణలో ప్రస్తుతం వేలాది మంది వినియోగిస్తున్న అనుకుంట ప్రధాన రహదారి కూడా చేరనుండటంతో అధికారులు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటుపై దృష్టి సారించారు. దాదాపు 30 గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా కొత్త బైపాస్ రహదారిని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ పట్టణం నుంచి ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని కచికంటి గ్రామానికి వెళ్లేందుకు శ్రీరాంకాలనీ, కుమ్మరివాడ, విమానాశ్రయ స్థలానికి ఆనుకుని ఉన్న ప్రాంతం, ఇందిరమ్మ కాలనీ మీదుగా ప్రయాణిస్తున్నారు. విమానాశ్రయ నిర్మాణంతో ఈ మార్గం మూసివేయబడే అవకాశం ఉండటంతో కచికంటి నుంచి బంగారుగూడ ప్రధాన రహదారిని అనుసంధానించే కొత్త రహదారిని నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం కచికంటి గ్రామ సమీపంలో కొత్త బైపాస్ నిర్మించి, అక్కడ అవసరమైన భూసేకరణ చేపట్టనున్నారుకొత్త రహదారిని 66 అడుగుల వెడల్పుతో అభివృద్ధి చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ మార్గం ద్వారా బంగారుగూడ, కచికంటి మీదుగా ఆదిలాబాద్ పట్టణానికి సులభంగా చేరుకునే అవకాశం కలుగుతుంది. దీంతో విమానాశ్రయ నిర్మాణం వల్ల కలిగే రవాణా ఇబ్బందులు తగ్గడంతో పాటు భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని ఈ రహదారిని రూపొందిస్తున్నారు. ఆదిలాబాద్ మండలంలోని యాపల్‌గూడ, రాముల్‌గూడ, కొత్తగూడ, యశ్వంత్‌గూడ, మత్తడిగూడ, బూర్నూర్, అడ్డగుట్ట, శివఘాట్, కుంభఝురి, టాక్లీ గ్రామాలతో పాటు సాత్నాల మండలంలోని రామాయి, జాముల్‌ధరి, న్యూరాంపూర్, సాత్నాల, సుందరగిరి, మాంగూర్ల, కాన్పమేడిగూడ, మేడిగూడ, జామ్ని, మారుగూడ, తోయగూడ, సైద్‌పూర్, సహేజ్, సాంగ్వి, జామ్డ గ్రామాల ప్రజలు నిత్యం ఈ దారినే వినియోగిస్తున్నారు. అదేవిధంగా గాదిగూడ మండలంలోని పరస్వాడ, లోకారి, గాదిగూడ గ్రామాల ప్రజలు కూడా జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి ఈ మార్గంపైనే ఆధారపడుతున్నారు.ఇవే కాకుండా ఆదిలాబాద్ అర్బన్ పరిధిలోని బంగారుగూడ, అనుకుంట గ్రామాల ప్రజలకు కూడా ఇదే ప్రధాన రహదారి. నార్నూర్, గాదిగూడ మండలాల్లోని మరికొన్ని గ్రామాల వాసులు కూడా ఆదిలాబాద్‌కు రావడానికి ఈ దారినే ఎక్కువగా ఉపయోగిస్తుండటంతో రోజూ ఆటోలు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు, ద్విచక్ర వాహనాలతో ఈ మార్గం రద్దీగా ఉంటుంది. విమానాశ్రయ నిర్మాణంలో భాగంగా అనుకుంట ప్రాంతం చుట్టూ ఉన్న వ్యవసాయ భూములను ప్రభుత్వం సేకరించనుంది. దీంతో ఖానాపూర్ సమీపంలోని అనుకుంట మలుపు నుంచి అనుకుంట గ్రామం వరకు ఉన్న ప్రస్తుత రహదారి విమానాశ్రయ పరిధిలోకి వెళ్లనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ప్రత్యామ్నాయ రాకపోకలు కల్పించేందుకు కొత్త రహదారి నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకుంది.

# కేబినెట్ విస్తరణ- కర్ణాటక ఎఫెక్ట్!



**హైదరాబాద్,** : పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు, ఆ తదుపరి మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ కాంగ్రెస్ హైకమాండ్‌కు మాత్రమే కాకుండా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా ఒక కీలకమైన పాఠాన్ని నేర్పుతోంది. ముఖ్యమంత్రిగా డి.కె. శివకుమార్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం చేపట్టిన కేబినెట్ విస్తరణలో కొత్తవారికి, యంగ్ లీడర్లకు అవకాశం కల్పిస్తూ 19 మందిని మంత్రివర్గంలోకి తీసుకున్నప్పటికీ, బెర్త్‌లు దక్కని సీనియర్ ఎమ్మెల్యేలు రాజీనామా బాట పట్టడం కర్ణాటక కాంగ్రెస్‌లో తీవ్ర అలజడి సృష్టించింది. సీనియర్లు, మాజీ మంత్రులు బహిరంగంగా అసంతృప్తి వెళ్లగక్కడమే కాక, ఎమ్మెల్యే పదవులకూ వీడ్కోలు పలికే వరకు పరిస్థితి దాటిపోవడంతో.. వారిని చల్లార్చేందుకు నామినేటెడ్ పోస్టులు, కార్పొరేషన్ ఛైర్మన్ గిరీలతో సర్దుబాటు చేసేందుకు అధిష్ఠానం తీవ్ర కసరత్తు చేయాల్సి వస్తుంది. కర్ణాటక పరిణామాలను అత్యంత సమీపంగా పరిశీలించిన తర్వాత, తెలంగాణలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేబినెట్ విస్తరణ , రేవంత్ రెడ్డి ఉవని జి ఆశయాలకు అనుగుణంగా చేయాలనుకుంటున్న మార్పులపై అధిష్ఠానం ఆలోచనా విధానం పూర్తిగా మారింది. తెలంగాణలో ప్రస్తుతం కేబినెట్‌లో ఖాళీగా ఉన్న బెర్త్‌ల భర్తీతో పాటు, కొందరు మంత్రుల శాఖల మార్పు లేదా కుదింపుపై ప్రచారం జరుగుతున్న తరుణంలో.. కర్ణాటక తరహా అసమ్మతి సెగలు హైదరాబాద్‌లో రగులుకోకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యలు అవసరమని రేవంత్ రెడ్డి గ్రహించారని అనుకోవచ్చు. తెలంగాణ కాంగ్రెస్‌లోనూ సీనియర్లు, సీనియర్ రీజినల్ లీడర్లు కేబినెట్ బెర్త్‌ల కోసం తీవ్రస్థాయిలో పోటీపడుతున్నారు. రెడ్డి, బిసి, ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ సామాజిక వర్గాల నుంచి అనేకమంది ఆశావహులు ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ ముమ్మరం చేశారు. రేవంత్ రెడ్డి తన నిర్ణయాల్లో యువ ఎమ్మెల్యేలకు ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నప్పటికీ, దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న సీనియర్లను పూర్తిగా పక్కనబెడితే కర్ణాటకలో మాదిరిగానే ఎమ్మెల్యేల తిరుగుబాటు లేదా సహాయ నిరాకరణ పెరిగే ప్రమాదం ఉందన్న అభిప్రాయం వినిపిస్?తంది. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి అండ్ టీమ్ సామాజిక సమతుల్యత + కాంపెన్సేషన్ ప్యాకేజీ వ్యూహాన్ని తెరపైకి తెస్తున్నారు. కేవలం కేబినెట్ బెర్త్‌లు ఇవ్వడమే కాకుండా, పదవులు రాని ముఖ్య నేతలకు ముందే స్పష్టత ఇచ్చి, వారికి పవర్ ఫుల్ నామినేటెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు, జిల్లా ఇన్‌ఛార్జ్ బాధ్యతలు, లేదా ప్రభుత్వ సలహాదారు పాత్రలను ఆఫర్ చేయడం ద్వారా ముందస్తుగానే అసంతృప్తికి చెక్ పెట్టాలని భావిస్తున్నారు. సర్దుబాటు ప్రక్రియ కేబినెట్ విస్తరణకు ముందే పూర్తయితే, ప్రమాణ స్వీకారం రోజున డ్రామాలు జరగకుండా నివారించవచ్చనేది కాంగ్రెస్ ప్లాన్. అంతేకాకుండా, సామాజిక సమీకరణల పరంగా ఉమ్మడి జిల్లాల ప్రాతినిధ్యాన్ని దెబ్బతీయకుండా జాగ్రత్త పడుతున్నారు. ఉదాహరణకు ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల మధ్య కాంబినేషన్ దెబ్బతింటే అది ప్రభుత్వ స్థిరత్వంపై ప్రభావం చూపుతుంది.కర్ణాటకలో డి.కె. శివకుమార్ ఓపిక పడితే అవకాశాలు వస్తాయి అని సర్దిచెప్పాల్సి వచ్చిన పరిస్థితిని తెలంగాణలో రాకుండా చూడాలంటే.. విస్తరణ రోజునే ఎవరికి ఏ పదవి లభిస్తుందో స్పష్టమైన రోడ్‌మ్యాప్ ప్రకటించడం ఒక్కటే సరైన మార్గమని ఏఐసీసీ భావిస్తోంది. కర్ణాటక కేబినెట్ విస్తరణ గందరగోళం తెలంగాణ కాంగ్రెస్ పాలనకు ఒక ముందస్తు హెచ్చరిక లా పనిచేసింది. కేవలం కొత్తవారికి అవకాశాలు ఇవ్వడం మాత్రమే కాకుండా, పార్టీ పాతకాపులను గౌరవిస్తూ, రాజీనామాల వేడి తగ్గించే సమగ్ర ప్యాకేజీతోనే రేవంత్ రెడ్డి తన కేబినెట్ విస్తరణను పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు.

# ఒక బిడ్డ 18 ఏళ్ల ఖర్చు 1.89 కోట్లా...



హైదరాబాద్, : ప్రస్తుతం దేశంలో ప్రతీ ఒక్కటి ఖర్చులు పెరిగిపోయాయి. దీంతో యువత పెళ్లిళ్లు అంటేనే ఆమడ దూరం పారిపోతున్నారు. ఇక పెళ్లిళ్లు చేసుకున్న వారు పిల్లలను కనాలంటేనే ఖర్చులు లెక్కేస్తున్నారు. ఒక్కరు ముద్దు, అసలే వద్దు అంటూ పిల్లల విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ వీడియో ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారత్‌లో ఒక బిడ్డను 18 ఏళ్ల వరకు పెంచాలంటే ఎంత ఖర్చు అవుతుందనే అంశంపై కంటెంట్ క్రియేటర్ విఖ్యాత్ సింగ్ చేసిన ఓ ఇన్‌స్టాగ్రామ్ వీడియో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఒక మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి.. పిల్లలు పుట్టి, 18 ఏళ్లు వచ్చే వరకు వారికి అయ్యే ఖర్చులను లెక్కించాడు.ఒక కుటుంబం ఒక్కో బిడ్డకు సుమారు రూ.1.39 కోట్లు వెచ్చించాల్సి వస్తుందని విఖ్యాత్ సింగ్ అంచనా వేశారు. ద్రవ్యోల్బణం, ఉన్నత విద్య ఖర్చులు, పెట్టుబడులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే ఈ మొత్తం కాస్తా.. రూ.2 కోట్లకు పైగా చేరవచ్చని పేర్కొన్నారు. గర్భధారణ, డెలివరీ, మెడికల్ టెస్టులు, మందులు వంటి ఖర్చులకు సుమారు రూ.3 లక్షలు అవసరమవుతాయని విఖ్యాత్ సింగ్ చెప్పారు. పుట్టిన తర్వాత తొలి 2 ఏళ్లలో డైపర్లు, టీకాలు, ఫుడ్, ఇతర అవసరాల కోసం మరో రూ.6 లక్షలు ఖర్చు చేయాల్సి వస్తుందని చెప్పారు.2 ఏళ్ల వయసు నుంచి 18 ఏళ్ల వరకు పిల్లల ఆహారానికి మొత్తంగా రూ.15 లక్షలు ఖర్చు పెట్టాలని విక్రాంత్ సింగ్ తెలిపారు. వారి విద్యకు ప్లే స్కూల్ నుంచి స్కూల్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫారాలు, ట్రిప్స్ కలిపి ఇంకో రూ.33 లక్షలు అవసరమవుతాయని లెక్కించారు. ఇక ట్యూషన్లకు రూ.9 లక్షలు.. ఆరోగ్య సంరక్షణకు రూ.5.4 లక్షలు.. ఎంటర్‌టైన్‌మెంట్ కోసం రూ.9 లక్షలు.. బట్టలకు రూ.7.2 లక్షలు.. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లకు రూ.4 లక్షలు.. స్పోర్ట్స్, కల్చరల్ ఈవెంట్లకు రూ.8 లక్షలు.. రవాణాకు రూ.8 లక్షలు.. పిల్లలు పుడితే పెద్ద ఇంట్లో నివసించాల్సిన అవసరం వస్తుందని అందుకు అదనంగా అద్దెకు రూ.32.4 లక్షలు ఖర్చవుతుందని వివరించారు.ఈ క్రమంలోనే విఖ్యాత్ సింగ్ విడుదల చేసిన ఈ వీడియో సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ కావడంతో నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. విఖ్యాత్ సింగ్ చెప్పినట్లు పిల్లల పెంపకం ప్రస్తుతం ఆర్థికంగా ఎంతో భారంగా మారిందని కొందరు నెటిజన్లు అంగీకరిస్తూ పోస్టులు పెడుతున్నారు. కానీ మరికొందరు మాత్రం తీవ్రంగా ఖండిస్తున్నారు. అన్నీ డబ్బుతోనే ముడిపెట్టకూడదని హితవు పలుకుతున్నారు. పిల్లలు ఇచ్చే ఆనందం, ప్రేమ, కుటుంబానికి వచ్చే సంతోషాన్ని ఎంత డబ్బుతో అయినా కొలవలేమని పేర్కొంటున్నారు. పిల్లల వల్ల కలిగే ఆనందానికి ఎలాంటి విలువ కట్టలేమని పలువురు నెటిజన్లు తమ అభిప్రాయాలను పంచుకున్నారు

# నాంపల్లి టూ లక్డీ కపూల్ వై ఆకారంలో బ్రిడ్జి



**హైదరాబాద్ :** హైదరాబాద్ నడిబొడ్డున ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు మరో కీలక ఫ్లైఓవర్ నిర్మాణం కానుంది. నాంపల్లి-లక్డీకాపూల్ మార్గంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా వై ఆకారంలో కొత్త ఫ్లైఓవర్ నిర్మాణానికి హెచ్ఎండీఏ డీపీఆర్ రెడీ చేస్తోంది. 1.45 కిలోమీటర్ల పొడవుతో 3 లేన్ల వన్‌వే ఫ్లైఓవర్‌ను అసెంబ్లీ వెనుక నుంచి నిర్మించనుండగా.. లక్డీకాపూల్ వద్ద ఇది మాసబ్‌ట్యాంక్, ఖైరతాబాద్ వైపులకు విడిపోయేలా రూపకల్పన చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నగర కోర్ ఏరియాలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గే అవకాశం ఉందిహైదరాబాద్ నగరంలో అత్యంత రద్దీగా ఉండే నాంపల్లి-లక్డీకాపూల్ మార్గంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రణాళిక సిద్ధం చేస్తోంది. కోర్ సిటీలో వై ఆకారంలో కొత్త ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) తుది దశకు చేరుకుంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) రూపొందిస్తున్న ఈ ప్రాజెక్టుకు ఇప్పటికే ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ ఫ్లైఓవర్ నాంపల్లిలోని సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ సమీపం నుంచి పబ్లిక్ గార్డెన్, అసెంబ్లీ వెనుక భాగం మీదుగా రైల్వే ట్రాక్ వెంట లక్డీకాపూల్ వరకు నిర్మించనున్నారు. మొత్తం 1.45 కిలోమీటర్ల పొడవుతో మూడు లేన్ల వన్‌వే ఫ్లైఓవర్‌గా దీన్ని డిజైన్ చేస్తున్నారు. లక్డీకాపూల్ చేరుకున్న తర్వాత ఫ్లైఓవర్ 2 మార్గాలుగా విడిపోయి వై ఆకారాన్ని సంతరించుకోనుంది. ఇందులో ఒక శాఖ దాదాపు 400 మీటర్ల మేర 2 లేన్లతో మాసబ్‌ట్యాంక్ వైపు ఇప్పటికే ఉన్న ఫ్లైఓవర్‌కు అనుసంధానం కానుండగా.. మరో శాఖ సుమారు 530 మీటర్ల మేర 2 లేన్లతో ఖైరతాబాద్ వైపు రోడ్డుకు కలుస్తుంది.దీంతో నాంపల్లి నుంచి వచ్చే వాహనాలు ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద ఆగకుండా నేరుగా తమ గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం నాంపల్లి-లక్డీకాపూల్ మార్గంలో 3 ప్రధాన ట్రాఫిక్ సిగ్నళ్లు ఉండటంతో రోజంతా తీవ్ర ట్రాఫిక్ నెలకొంటోంది. ముఖ్యంగా అసెంబ్లీ సమావేశాల సమయంలో ట్రాఫిక్ ఆంక్షల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లైఓవర్ నిర్మాణం ట్రాఫిక్ ఒత్తిడిని గణనీయంగా తగ్గిస్తుందని అధికారులు భావిస్తున్నారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించి ట్రాఫిక్ అంచనాల కోసం ప్రత్యేక కన్సల్టెన్సీ సంస్థతో సర్వే నిర్వహించగా.. ప్రస్తుతం టోపోగ్రఫీ సర్వే తుది దశలో ఉంది. ఫిల్లర్ల నిర్మాణం, డౌన్ ర్యాంపులు, ప్రభుత్వ భూముల అవసరం, రైల్వే అనుమతులు, అంచనా వ్యయం వంటి అంశాలతో కూడిన డీపీఆర్‌ను త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే నాంపల్లి, లక్డీకాపూల్, మాసబ్‌ట్యాంక్, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రయాణ సమయం కూడా గణనీయంగా తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# సిటలో 56 శాతమే పూర్తయిన డిజిటైజేషన్

**హైదరాబాద్,** : తెలంగాణలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల సవరణ ప్రక్రియ  ాఎఖీ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలానికి దారితీసింది. 2002 నాటి ఓటర్ల డేటాబేస్, జీహెచ్ఎంసీ డోర్ నంబర్లు, ఆధార్ ఆధారిత మ్యాపింగ్ ప్రక్రియలో చోటుచేసుకున్న వ్యత్యాసాల కారణంగా దాదాపు 10 శాతం మంది ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితా నుంచి గల్లంతయ్యే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో ఫారమ్‌ల డిజిటైజేషన్ మందకొడిగా సాగుతుండటం, అసెంబ్లీ నియోజకవర్గాల వ్యాప్తంగా లక్షలాది మందికి బిఎల్వోల ద్వారా నోటీసులు రావడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ డేటా క్రోడీకరణ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చివరి క్షణంలో ఫ్యామిలీ సర్టిఫికెట్లు, వారసత్వ ధ్రువీకరణలను వేగంగా జారీ చేసే ప్రక్రియను ప్రారంభించింది. తెలంగాణ ఐటీ , రెవెన్యూ యంత్రాంగం ద్వారా మీ-సేవ కేంద్రాల్లో ఈ సర్టిఫికెట్లను అందుబాటులోకి తెచ్చినప్పటికీ, దరఖాస్తు చేసుకున్న ఓటర్లు ప్రాసెస్ పూర్తి కాక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అత్యధికంగా ఓట్ల తొలగింపు నోటీసులు రావడం, డిజిటైజేషన్ నమోదు కేవలం 56 శాతానికే పరిమితం కావడం నగర జనాభాను తీవ్ర అయోమయంలోకి నెట్టిందిఈ తీవ్ర విమర్శలు మరియు క్షేత్రస్థాయి విఫలతలపై కాంగ్రెస్ అధిష్టానం తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌లు బూత్ లెవెల్ ఏజెంట్లతో అత్యవసర సమావేశాలు నిర్వహించారు. ఓటర్ల ఓట్లను సక్రమంగా నమోదయ్యేలా చూడటంలో పర్యవేక్షణ లోపించిందని, ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటర్ల హక్కులకు భంగం కలగడం సరికాదని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు , నాయకుల పనితీరుపై హైకమాండ్ క్లాస్ తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు కొన్ని కీలక నియోజకవర్గాల్లో పక్కా వ్యూహంతో కుట్రలు జరుగుతున్నాయని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బలమున్న సాంప్రదాయ ఓటర్లను, బహుజన, మైనారిటీ , నిరుపేద ఓటర్లను లక్ష్యంగా చేసుకుని విపక్షాలు, కొన్ని వర్గాలు కుట్రపూరితంగా పేర్లు తొలగించేలా బిఎల్వోల స్థాయిలోనే తప్పుడు రికార్డులు క్రియేట్ చేస్తున్నారని రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. కొడంగల్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు అలర్ట్‌గా ఉండాలని, ఏ ఒక్క అర్హత కలిగిన ఓటు కూడా పోకుండా కాపాడుకోవాలని ఆదేశించారు.రాష్ట్రంలో నెలకొన్న ఈ ప్రత్యేక పరిస్థితులు, హైదరాబాద్ నగరంలో నత్తనడకన సాగుతున్న ప్రాసెస్, క్షేత్రస్థాయి ఫిర్యాదులతో కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. తెలంగాణలో సర్ ఎన్యూమరేషన్ ఫారమ్‌ల సేకరణ డెడ్‌లైన్‌ను ఆగస్టు 10వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రత్యేక షెడ్యూల్‌ను సవరించింది. కేంద్ర సీఈవో కార్యదర్శి నవీన్ కుమార్ స్వయంగా హైదరాబాద్ వచ్చి డోర్-టు-డోర్ సర్వేను, నియోజకవర్గాల వారీ డేటాను రీ-వెరిఫై చేయాల్సిందిగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఈ ఓటర్ల డేటా సమరం తెలంగాణ రాజకీయంలో కాంగ్రెస్ , ప్రతిపక్షాల మధ్య సరికొత్త వేడిని రగిల్చింది. ప్రభుత్వం అందిస్తున్న ఫ్యామిలీ సర్టిఫికెట్ల సహాయంతో తొలగించిన ఓటర్లు తమ హక్కును తిరిగి పొందుతారా లేదా ముసాయిదా జాబితా నాటికి భారీ స్థాయిలో ఓట్ల కోత తప్పదా అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

# సిటీలో ఈవీ చార్జింగ్ సిస్టమ్



హైదరాబాద్, : భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. ప్రభుత్వాలు సబ్సిడీలతో ప్రోత్సహిస్తున్నప్పటికీ, ప్రధాన రహదారులు, హైవేలపై ఛార్జింగ్ స్టేషన్ల కొరత ఈవీ వినియోగదారులకు పెద్ద సవాలుగా మారింది. దీనికి పరిష్కారంగా తెలంగాణలో దేశంలోనే తొలిసారిగా ఇథనాల్ ఆధారిత ఈవీ ఛార్జింగ్ సిస్టమ్‌ను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో ప్రారంభించారు. సాంప్రదాయ విద్యుత్ గ్రిడ్‌పై ఆధారపడకుండా పనిచేసే ఈ సాంకేతికత, దేశీయ క్లీన్ ఎనర్జీ రంగానికి, బయోఫ్యూయల్ వినియోగానికి సరికొత్త దిశను చూపిస్తోంది.సాధారణ ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్ల నిర్వహణకు హై-వోల్టేజ్ పవర్ గ్రిడ్లు, విస్తృత విద్యుత్ కనెక్షన్లు అవసరం ఉంటుంది. కానీ ఈ కొత్త 150ఎచి ఫాస్ట్ ఛార్జింగ్ సిస్టమ్ ఇథనాల్‌ను ఇంధనంగా వాడుకుని అక్కడికక్కడే విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఆ విద్యుత్‌తో వాహనాల బ్యాటరీలను అత్యంత వేగంగా ఛార్జ్ చేస్తుంది. దీనివల్ల భారీ పవర్ గ్రిడ్లతో లేదా విద్యుత్ లైన్లతో సంబంధం లేకుండా ఛార్జింగ్ సేవలు అందిస్తుంది.సాధారణ ఈవీ ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు స్థల సమీకరణ, ట్రాన్స్‌మిషన్ లైన్లు, ప్రభుత్వ అనుమతులు, ట్రాన్స్‌ఫార్మర్ల అమరికకు నెలల సమయం పడుతుంది. అయితే ఈ ఇథనాల్ మొబైల్ ఛార్జింగ్ యూనిట్‌ను కేవలం 72 గంటల్లో (మూడు రోజుల్లో) ఎక్కడైనా సిద్ధం చేయవచ్చని కంపెనీ తెలిపింది. దీనివల్ల ప్రాథమికన్ఫ్రాస్ట్రక్చర్ ఖర్చు మరియు సమయం దాదాపు 50 శాతం వరకు తగ్గుతాయి. హైవేలపై ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరించడానికి ఎంతో ఉపయోగపడుతుంది.ఈ వినూత్న సాంకేతికత వల్ల దేశీయ వ్యవసాయ రంగానికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు గొప్ప ప్రయోజనం చేకూరనుంది. ఇథనాల్‌ను చెరకు, మొక్కజొన్న, వ్యవసాయ వ్యర్థాల నుంచి తయారు చేస్తారు కాబట్టి, దీని వినియోగం పెరిగితే రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా పంటలకు మంచి ధర దక్కుతుంది. అలాగే ముడి చమురు దిగుమతులపై భారత్ ఆధారపడటం తగ్గి, భారీగా విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందివిద్యుత్ అందుబాటులో లేనప్పుడు వాడే డీజిల్ జనరేటర్ల కంటే ఈ ఇథనాల్ సిస్టమ్ అత్యంత పర్యావరణ అనుకూలమైనది. ఇది కార్బన్ ఉద్గారాలను దాదాపు 80 శాతం వరకు తగ్గిస్తుంది. వాహనంపై సులభంగా తరలించగల ఈ మొబైల్ ఛార్జర్, హైవేలపై అత్యవసర పరిస్థితుల్లో బ్యాటరీ ఖాళీ అయిన కార్లకు అక్కడికక్కడే ఛార్జింగ్ సేవలు అందించి ఆదుకుంటుంది. మొత్తానికి ఈ ఇథనాల్ ఛార్జింగ్ పరిజ్ఞానం గ్రీన్ మొబిలిటీ, భారతీయ వ్యవసాయ రంగాలలో ఒక విప్లవాత్మక మార్పుగా నిలవనుంది.సాధారణంగా ఫాస్ట్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్‌ను నడపడానికి భారీ పవర్ గ్రిడ్, హై-వోల్టేజ్ విద్యుత్ కనెక్షన్ అవసరమని తెలుస్తోంది. తెలంగాణలో ప్రవేశపెట్టిన ఈ 150ఎచి ఫాస్ట్ ఈవీ ఛార్జర్ ఈ పాత పద్ధతికి పూర్తిగా స్వస్తి పలుకుతుంది. ఈ సిస్టమ్ లోపల ఇథనాల్ నుండి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఒక ప్రత్యేక యంత్రం అమర్చి ఉంటుంది. ఈ యంత్రం మొదట బయోఫ్యూయల్ అంటే ఇథనాల్‌ను ఉపయోగించి అక్కడికక్కడే విద్యుత్‌ను తయారు చేస్తుంది. ఆ తర్వాత అలా ఉత్పత్తి చేసిన విద్యుత్‌తో వాహనాల బ్యాటరీలను ఛార్జ్ చేస్తుంది. అంటే ఇది వాహనానికి లభించే విద్యుత్ సోర్స్ మారుస్తుంది, దీనివల్ల గ్రిడ్ తో ఉండే సమస్య తీరుతుంది.

# తెలంగాణలో ఇంజనీరింగ్ విద్యార్థుల కరువు

హైదరాబాద్, : తెలంగాణాలో ఇంజనీరింగ్ కళాశాలలు విద్యార్థుల వేటలో పడ్డాయి. కన్వీనర్ కోటా, మేనేజ్మెంట్ కోటా సీట్లు భర్తీ కాకపోవడంతో ఏమి చేయాలో తోచక తలపట్టుకుంటున్నాయి. ఇప్పటికే రెండు విడతల కౌన్సిలింగ్ అయిపోయింది. శుక్రవారం నుంచి మూడో విడత చివరి కౌన్సిలింగ్ జరుగుతుంది. ఇంకా సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తిచేసుకోని విద్యార్థులు వెంటనే స్లాట్ బుక్ చేసుకొని హెల్ప్ లైన్ కేంద్రాలకు వెళ్లాలని యాజమాన్మాన్యాలు బతిమాలుతున్నాయి. అయినా సరే పూర్తి సీట్లు భర్తీ అయ్యే పరిస్థితి కనిపించడం లేదని యాజమాన్యాలు దిగులుపెట్టుకున్నాయి. తెలంగాణాలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో కన్వీనర్ కోటాలో 22,972 సీట్లు మిగిలిపోయాయి. మేనేజ్మెంట్ కోటాకు కూడా భారీగా డిమాండ్ తగ్గినట్లు సమాచారం. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలాల్లో కన్వీనర్ కోటాలో మొత్తం 94,424 సీట్లు ఉండగా రెండు విడతలుగా జరిగిన కౌన్సిలింగ్ లో 71,452 సీట్లు భర్తీ అయ్యాయి. మిగిలిన సీట్లు భర్తీ కావడానికి ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు కొత్త దారులు వెదుకుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్ల భర్తీ విషయంలో కన్సలెంట్లు కీలక పాత్ర పోషిస్తుంటారన్నది బహిరంగ రహస్యం.

# మయిన్మార్ తో భారత్ స్మూత్ డీల్

న్యూఢిల్లీ, : మయన్మార్ సరిహద్దుల్లో దశాబ్దాలుగా గుర్తించని వివాదాస్పద ప్రాంతాల పరిష్కారం కోసం భారత్ భూభాగ మార్పిడి ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు సమాచారం. మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. "సరిహద్దులో ఇంకా పరిష్కరించని కొన్ని ప్రాంతాలు ఉన్నాయి... ఆయా అంశాలపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి" అని తెలిపారు. మణిపూర్ సరిహద్దుల వెంబడి మయన్మార్‌తో భూ మార్పిడికి భారత్ సిద్ధమవుతోందన్న నివేదికలపై ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. సరిహద్దు వివాదాలను పరిష్కరించడానికి చర్చలు జరుగుతున్నాయనే ఈ నివేదికలను ఆయన పరోక్షంగా అంగీకరించారు.దీనిపై అమెరికాకు చెందిన 'ది డిప్లొమాట్' పత్రిక కొద్ది వారాల కిందట కథనం ప్రచురించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. మణిపూర్–మాయన్మార్ సరిహద్దులోని పిల్లర్ 65 నుంచి 68 మధ్య ఉన్న సుమారు 2.8 కిలోమీటర్ల పరిధిలోని 1.4 చదరపు మైళ్ల భూభాగాన్ని మార్పిడి చేసుకోవడం ద్వారా సరిహద్దు గుర్తించే ప్రక్రియను పూర్తి చేయాలని భారత ప్రభుత్వం ఒక ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు అధికారిక పత్రాలను ఉటంకిస్తూ జులై 17న సదరు పత్రిక నివేదించింది. భూ మార్పిడి కోసం ప్రతిపాదించిన ప్రాంతం మణిపూర్‌లోని చందేల్ జిల్లాలో, మయన్మార్‌లోని సగైంగ్ ప్రాంతంలో ఉన్న కబావ్ లోయకు ఆనుకొని ఉంది. మే 26, 2026 నాటి అధికారిక పత్రం ప్రకారం, సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియ మూడు నెలల్లో అంటే సుమారుగా ఆగస్టు నాటికి పూర్తి కావాల్సి ఉంది.భారత్, మయన్మార్‌లు అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం గుండా మయన్మార్‌లోని సగైంగ్ ప్రాంతం, చిన్ రాష్ట్రాల్లోకి ప్రవేశించే 1,643 కిలోమీటర్ల పొడవైన అంతర్జాతీయ సరిహద్దును పంచుకుంటున్నాయి. ఈ సరిహద్దులో మెజార్టీ ప్రాంతం కొండలు, అడవులతో నిండి ఉండి చొరబాట్లకు అనుకూలంగా ఉంటుంది. ఇరువైపులా చారిత్రాత్మకంగా ఒకే వర్గానికి చెందిన గిరిజన జాతులు నివాసం ఉంటున్నారు. కేంద్ర హోం శాఖ ప్రకారం.. పిల్లర్ల ద్వారా సుమారు 1,472 కిలోమీటర్ల సరిహద్దును నిర్ధారించారు. అయితే, ప్రధానంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని లోహిత్ సెక్టార్, మణిపూర్‌లోని కబావ్ లోయలో దాదాపు 171 కిలోమీటర్ల సరిహద్దు ఇంకా పరిష్కారం కాలేదు.'ది డిప్లొమాట్' ప్రకారం.. భారత్–మయన్మార్ సరిహద్దులో ఇంకా అపరిష్కృతంగా ఉన్న ప్రాంతంలో గుర్తింపు నిర్ధారణను వేగవంతం చేయడమే భూభాగ మార్పిడి వెనుక ఉద్దేశం. దీనివల్ల సరిహద్దు పొడవునా కంచె నిర్మాణానికి ఆటంకాలు తొలగిపోతాయి. తత్ఫలితంగా అక్రమ వలసలు, తిరుగుబాటుదారుల కదలికలు, ఇతర సరిహద్దు నేరాలను అరికట్టడానికి వీలు కలుగుతుంది.మయన్మార్ వెంబడి 1,643 కిలోమీటర్ల పొడవైన అంతర్జాతీయ సరిహద్దు కంచె ప్రణాళికను 2024లో భారత్ ప్రకటించింది. అదే సమయంలో 2018 నుంచి అమల్లో ఉన్న భారత్–మయన్మార్ సరిహద్దు స్వేచ్ఛా రాకపోకల విధానాన్ని కూడా రద్దు చేసింది. ఈ విధానం ప్రకారం.. సరిహద్దు సమీపంలో నివసించే గిరిజన వర్గాలు, బోర్డర్ పాస్ ఉపయోగించి వీసా లేకుండా ఒకరి భూభాగంలోకి మరొకరు 16 కిలోమీటర్ల వరకు ప్రయాణించడానికి అనుమతి ఉండేది.ప్రస్తుత భారత్–మయన్మార్ సరిహద్దును 1967 ద్వైపాక్షిక ఒప్పందం కింద నిర్వచించారు. కానీ దానిలోని కొన్ని భాగాలు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయి. అపరిష్కృత ప్రాంతాలను ద్వైపాక్షిక సరిహద్దు యంత్రాంగం ద్వారా నిర్ధారిస్తామని, ఇందులో భాగంగా తొమ్మిది పిల్లర్లు గుర్తించి, ఏర్పాటు చేస్తామని 2018లో పార్లమెంట్‌కు కేంద్రం తెలిపింది.మణిపూర్‌లోని అత్యంత సున్నితమైన ప్రాంతాల్లోని 64–68 పిల్లర్ల మధ్య ఉన్న మోల్చామ్ సెక్టార్, 75– 79 పిల్లర్ల మధ్య ఉన్న మోరే సెక్టార్, 88–95 మధ్య ఉన్న చోరో ఖునౌ సెక్టార్ కీలకమైనవి. మయన్మార్‌తో విస్తృతమైన సరిహద్దు వివాదం ఏదీ లేదని, కేవలం తొమ్మిది పిల్లర్లు మధ్య ప్రాంతాలపై మాత్రమే ద్వైపాక్షిక యంత్రాంగాల ద్వారా పరిష్కరిస్తున్నామని భారత్ తరుచూ చెబుతోంది.అయితే, పొరుగు దేశాల మధ్య భూభాగ మార్పిడి అసాధారమైంది ఏమీ కాదు. 2015లో భారత్, బంగ్లాదేశ్ మధ్య జరిగిన భూ సరిహద్దు ఒప్పందం ద్వారా న్యూఢిల్లీ తన భూభాగంలోని 111 ఎన్‌క్లేవ్‌లను ఢాకాకు బదిలీ చేసి, బదులుగా 51 బంగ్లాదేశ్ ఎన్‌క్లేవ్‌లను పొందింది. దీంతో 41 ఏళ్ల నాటి సరిహద్దు వివాదం ముగిసింది. అయితే, ఈ ప్రతిపాదన మణిపూర్‌లో ఇప్పటికే వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. 'ది డిప్లొమాట్' నివేదిక తర్వాత స్థానిక ఇంఫాల్ టైమ్స్ కథనం ప్రకారం.. మణిపూర్ సమగ్రతా సమన్వయ కమిటీ కేంద్రానికి తీవ్ర హెచ్చరికలు చేసింది. తమ రాష్ట్ర భూభాగంలో చిన్న భాగాన్ని కూడా మయన్మార్‌కు అప్పగించవద్దని, ఒకవేళ అటువంటి ప్రతిపాదనను అమలు చేస్తే, ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని 'కొకొమి' స్పష్టం చేసింది

# మండలి ఎన్నికల సంగ్రామం షురూ



హైదరాబాద్, : తెలంగాణ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి పెరుగుతోంది. అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ , భారతీయ జనతా పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఢిల్లీ వేదికగా నిర్వహించిన సమావేశంలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత కోసం ప్రతి స్థానానికి ముగ్గురు బలమైన అభ్యర్థులతో కూడిన ప్యానెల్ జాబితాను తయారు చేసి సమర్పించాలని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులను ఆదేశించింది.వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న తీన్మార్ మల్లన్న , మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్ పట్టభద్రుల స్థానం నుంచి బిఆర్ఎస్ ప్రతినిధిగా ఎన్నికైన సురభి వాణీదేవిల పదవీకాలం 29 మార్చి 2027 నాటితో ముగియనుంది. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడంతో ఖాళీ అయిన వరంగల్–ఖమ్మం–నల్గొండ స్థానానికి 2024 జూన్ ఉపఎన్నికలో నెగ్గిన తీన్మార్ మల్లన్న గడువుతో పాటు, 2021లో హైదరాబాద్ గ్రాడ్యుయేట్ స్థానం నుంచి గెలిచిన వాణీదేవిల ఆరేళ్ల గడువు ఒకే తేదీతో ముగుస్తుండటంతో.. నిబంధనల ప్రకారం మార్చి 2027 లోగా ఎన్నికలు జరగనున్నాయి.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియ సాధారణ ఎన్నికల కంటే భిన్నంగా, చాలా సంక్లిష్టంగా, దీర్ఘకాలికంగా సాగుతుంది. సాధారణ అసెంబ్లీ లేదా లోక్‌సభ ఓటర్ల జాబితా లాగా ఇది పాత జాబితా కొనసాగింపు కాకుండా, ప్రతి ఎన్నికకూ కొత్తగా నిబంధనల ప్రకారం సున్నా నుంచి ఓటర్లను నమోదు చేయాల్సి ఉంటుంది . నోటిఫికేషన్ లేదా పోలింగ్‌కు దాదాపు 4 నుంచి 5 నెలల ముందే ఈ ప్రక్రియ ప్రారంభమవుతుంది. త్వరలో ఓటర్ల జాబితా రూపకల్పన ప్రారంభించనున్నారు. అప్పటికే అభ్యర్థుల్ని ప్రకటిస్తే వారే ఓటర్ల నమోదు బాధ్యత తీసుకుంటారు.సాధారణ శాసనసభ లేదా లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు సమాజంలోని విద్యావంతులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు , నిరుద్యోగుల రాజకీయ ఓటింగ్ ధోరణికి అద్దం పడతాయి. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చేపట్టిన విద్యా, ఉద్యోగ, యువజన విధానాలపై పట్టభద్రుల అభిప్రాయం ఎలా ఉందో తెలుసుకోవడానికి ఇది ఒక కొలమానంగా మారనుంది. ఈ స్థానం పరిధిలో అనేక మంది యువత, గ్రూప్స్ అభ్యర్థులు ఓటర్లుగా ఉండటంతో రాజకీయ పార్టీలన్నీ రాబోయే ఎన్నికల్లో వీరి ప్రభావం ఎంతవరకూ ఉంటుందో అంచనా వేస్తున్నాయి. సమర్థవంతమైన, ప్రజల్లో పట్టున్న విద్యావంతులనే అభ్యర్థులుగా బరిలోకి దించాలన్న కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాలతో సమర్థమైన యువ నేతల్ని అభ్యర్థులు ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని చూపించాలనుకునే బీఆర్ఎస్, బీజేపీ కూడా శక్తివంచన లేకుండా ప్రయత్నించనున్నాయి.

# మల్లన్నకు అంత ఈజీ కాదా..?



వరంగల్, : చింతపండు నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న ఇప్పుడు తన పొలిటికల్ కెరీర్‌లో మరో అత్యంత కీలకమైన సవాలుకు సిద్ధమవుతున్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన వరంగల్–ఖమ్మం–నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన ఆయన, ప్రస్తుతం ఆ పార్టీతో తెగదెంపలు చేసుకుని సొంత రాజకీయం మొదలుపెట్టారు. 2027 మార్చితో ముగియనున్న తన పదవీకాలం ముగిసేలోపు, మళ్లీ అదే స్థానం నుంచి సొంత వేదిక ద్వారా గెలవాలనే లక్ష్యంతో సుదీర్ఘ పాదయాత్రకు రూపకల్పన చేస్తున్నారు.గతానికి ? ఇప్పటికీ మల్లన్న పొలిటికల్ ఇమేజ్‌లో చాలా స్పష్టమైన మార్పు వచ్చింది. ఒకప్పుడు తీన్మార్ మల్లన్న అంటే డిజిటల్ మీడియా ద్వారా ప్రభుత్వాలను, అక్రమాలను ప్రశ్నించే హార్డ్‌కోర్ వాయిస్‌గా యూత్‌లో, ముఖ్యంగా నిరుద్యోగులు, పట్టభద్రుల్లో విశేషమైన ఆదరణ ఉండేది. ఆ ప్లాట్‌ఫామ్ తెచ్చిపెట్టిన క్రేజ్‌తోనే ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పుడే లక్షలాది ఓట్లు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆ తదనంతరం కాంగ్రెస్‌లో చేరి బిఆర్ఎస్, బిజెపిలను తట్టుకుని ఎమ్మెల్సీ పీఠాన్ని అధిరోహించగలిగారు.కానీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ఆయన ఎంచుకున్న రాజకీయ దారి ఆయన పునాదులనే కదిలించిందనే అభిప్రాయం బలంగా వినిపిస్తోం?ది. బీసీ ఐక్యత పేరుతో కొన్ని వర్గాలను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తూనే.. ఇతర కులాలను, సమాజంలోని కొన్ని విభాగాలను తీవ్రంగా విమర్శిస్తూ చేసిన వ్యాఖ్యలు ఆయనకున్న న్యూట్రల్ , ఎడ్యుకేటెడ్ ఓటర్ బేస్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. విద్యావంతులు, గ్రాడ్యుయేట్లు ఓటేసే ఎమ్మెల్సీ నియోజకవర్గంలో కులగణనలు, వ్యక్తిగత దూషణల కంటే ఉద్యోగ ఉపాధి అవకాశాలు, శాసనమండలిలో వారి గళాన్ని వినిపించే వైఖరికే ప్రాధాన్యం ఇస్తారు. ఈ క్రమంలో మల్లన్న తన పాత ఇమేజ్‌ను పోగొట్టుకుని, దారి తప్పిన రాజకీయ నాయకుడిగా మిగిలిపోయారనే అభిప్రాయం సోషల్ మీడియా వేదికల్లో బాహాటంగానే కనిపిస్తోంది.రాబోయే ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలం, ఓటు బ్యాంకు అండగా ఉండవు. అటు బిఆర్ఎస్, ఇటు బిజెపిలు ఈ విస్తృత నియోజకవర్గంపై పట్టు సాధించేందుకు క్షేత్రస్థాయి నుంచి పక్కా వ్యూహాలు అమలు చేస్తున్నాయి. కాంగ్రెస్ వైపు నుంచి అధికారిక అభ్యర్థి బరిలో ఉంటారు. ఇలాంటి త్రిముఖ లేదా చతుర్ముఖ పోరులో, కాంగ్రెస్ ఓటు బ్యాంక్ లేకుండా, కేవలం సొంత ఇమేజ్‌తో బరిలోకి దిగడం మల్లన్నకు పెద్ద సాహసమే. అందుకే పాదయాత్ర ద్వారా మళ్లీ జనం లోకి వెళ్లి కోల్పోయిన నమ్మకాన్ని పునరుద్ధరించుకోవాలని ఆయన భావిస్తున్నారు.పాదయాత్రలు చేయడం తేలికే అయినా.. పట్టభద్రుల మైండ్ సెట్‌ను మార్చడం మల్లన్నకు అంత సులభం కాకపోవచ్చు. ఒకవేళ పాదయాత్ర చేసినా కూడా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో ఓట్లు సాధించలేకపోతే, గత కొన్నేళ్లుగా ఆయన చుట్టూ ఉన్న పొలిటికల్ హడావుడి, బిల్డప్ అంతా ఒక ప్రహసనంలా మారే ప్రమాదం ఉంది. తన పాత ఇమేజ్‌ను తిరిగి తెచ్చుకుని, విద్యావంతులను మెప్పించే సరైన అజెండాతో వస్తే తప్ప.. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల పోరు మల్లన్నకు ఆశాజనకంగా ఉండే అవకాశం కనిపించడం లేదు.

# కాంగ్రెస్ వైపు యువత మారుతోందా..?!



హైదరాబాద్, : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెన్ జీకి దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో యువతను ఆకట్టుకునేందుకు అవసరమైన వ్యూహాలను రూపొందిస్తున్నారు. ఇటీవల కాలంలో రేవంత్ రెడ్డి జెన్ జీ నేతలతో తరచూ సమావేశమవుతున్నారు. వారి సమస్యలను తెలంగాణలో పరిష్కరించడమే కాకుండా వారు ఎన్నికల్లో పోటీ చేసే వయసు విషయంలోనూ వయసును తగ్గించాలని ఇటీవల రేవంత్ రెడ్డి డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీని నిరసిస్తూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద యువత ఆందోళనలతో కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. రాష్ట్రంలోనూ యువ ఓటర్లకు గాలం వేయాలన్న ప్లాన్ లో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో సీనియర్ నేతలను పక్కన పెట్టి యువతకు సీట్లు కేటాయించేలా ఢిల్లీ పర్యటనలో పార్టీ హైకమాండ్ ను ఒప్పించనున్నారని తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చట్టసభల్లో 'జెన్ జీ' యువతకు ప్రాతినిధ్యం పెరగాలని, పోటీ చేసే వయసును 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని కోరడం ద్వారా యువత దృష్టిని ఆకర్షిస్తున్నారు. భవిష్యత్ రాజకీయాల్లో యువత పాత్ర కీలకం అని ఆయన భావిస్తున్నారు. అయితే, విద్యార్థుల నైపుణ్యాలపై ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు రాష్ట్రంలో రాజకీయ చర్చకు దారితీశాయి.రేవంత్ రెడ్డి వ్యూహం మరియు ప్రాధాన్యతలు యువత వైపు ఇటీవల కాలంలో కనిపించడం రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. చట్టసభల్లో జెన్ జీ యువతకు అవకాశం కల్పించాలని ప్రతిపాదన ఈ నెలలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో పెట్టనున్నారు. ఈ తీర్మానం తెలంగాణ అసెంబ్లీలో చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి బీజేపీని కూడా ఇరుకున పెట్టే ప్రయత్నంలో రేవంత్ రెడ్డి ఉన్నట్లు కనపడు?ది. ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయస్సును 21 ఏళ్లకు కుదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడుతున్నారు. రాబోయే రోజుల్లో యువ నాయకులకు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చే వారికి ప్రాధాన్యత ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు తెచ్చేలా ఒత్తిడి తెచ్చే వ్యూహంలో రేవంత్ రెడ్డి ఉన్నారు. యువత ఆలోచనలకు అనుగుణంగా రాజకీయ వ్యూహాలు అమలు చేయడం ఇప్పుడు తెలంగాణలో రాజకీయంగా చర్చ జరుగుతుంది. ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ను బలోపేతం చేయడమే కాకుండా దేశంలోని యువత మొత్తాన్ని కాంగ్రెస్ వైపు మళ్లించి వచ్చే ఎన్నికల నాటికి దేశంలోకాంగ్రెస్ పార్టీకి దగ్గర చేయాలన్న స్ట్రాటజీ రేవంత్ చేస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని ఇరుకున పెట్టేందుకు ఇది మరింత ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నారు.

# వరిసాగుకే మొగ్గు..!



నిజామాబాద్, : ఎల్ నినో ప్రభావం ఆగస్టు సెప్టెంబర్ నెలల్లో తీవ్రమవుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నప్పటికీ రైతులు మాత్రం వెనక్కి తగ్గకుండా వరి సాగు వైపే భారీగా మొగ్గు చూపుతున్నారు. గత వారం జూలై 22 నాటికి రాష్ట్రవ్యాప్తంగా పదకొండు లక్షల రెండు వేల ఎకరాల్లో మాత్రమే ఉన్న వరి సాగు కేవలం ఒక్క వారంలోనే అనూహ్యంగా ఇరవై లక్షల నలభై ఆరు వేల ఎకరాలకు విపరీతంగా పెరిగిపోయింది. ప్రత్యామ్నాయ పంటలను వేయాలని ప్రభుత్వ అధికారులు పదే పదే సూచించినప్పటికీ కందులు పెసలు మినుములు సోయాబీన్ తో పాటు వరినే రైతులు ప్రధానంగా ఎంచుకున్నారు. జూన్ రెండో వారం నుంచి వర్షాలు సరిగ్గా కురవకపోవడంతో ఆందోళన చెందిన అన్నదాతలు బోరు బావుల కింద నారుమళ్లు సిద్ధం చేసుకున్నారు. గత ఇరవై మూడో తేదీ వరకు సరైన వర్షాలు లేకపోవడంతో చాలా ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారించినా ఇటీవల కురుస్తున్న వర్షాలతో రైతన్నల్లో మళ్లీ ఆశలు పూర్తిగా చిగురించాయి.నాలుగైదు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో పాటు గోదావరి కృష్ణా నదుల్లోకి నీటి ఇన్‌ఫ్లో భారీగా పెరుగుతుండటంతో ఎల్ నినో భయాలన్నీ ఒక్కసారిగా తొలగిపోయాయి. దీనితో మెదక్ ఆసిఫాబాద్ నిజామాబాద్ కామారెడ్డి సంగారెడ్డి కొత్తగూడెం తదితర జిల్లాల్లో డెబ్బై ఐదు శాతానికి పైగా భూములు సాగులోకి వచ్చాయి. నిజామాబాద్ జిల్లాలో మూడు లక్షల ముప్పై వేలకు పైగా కామారెడ్డిలో రెండు లక్షల రెండు వేలకు పైగా కరీంనగర్ లో లక్షా నలభై తొమ్మిది వేలకు పైగా ఎకరాల్లో వరి పంట సాగైంది. ఆదిలాబాద్ జిల్లాలో అంచనా వేసిన దానికంటే ఎక్కువగా నూటఒక శాతం మేర సాగు విస్తీర్ణం నమోదైంది. అయితే నల్లగొండ సూర్యాపేట భువనగిరి వనపర్తి నాగర్‌కర్నూల్ ములుగు జగిత్యాల తదితర జిల్లాల్లో మాత్రం నలభై శాతం కూడా మొత్తం పంటల విస్తీర్ణం దాటలేదు. ఉమ్మడి మహబూబ్‌నగర్ రంగారెడ్డి ఖమ్మం జిల్లాల్లో సంతృప్తికరమైన వర్షాలు పడకపోవడంతో వరి నాట్లు ఇంకా పూర్తిగా పూర్తికాలేదు.వరి సాగులో ఎప్పుడూ ముందుండే నల్లగొండ జిల్లాలో ఈసారి పరిస్థితి చాలా దారుణంగా మారిపోయింది. జిల్లా వ్యాప్తంగా ఐదు లక్షల నలభై ఒక్క వేల ఎకరాల్లో వరి పంట సాగు కావాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం ఎనభై వేల ఎకరాలలోపే పరిమితమైంది. అంటే కేవలం పదిహేను శాతం మాత్రమే వరి సాగు జరిగినట్లు స్పష్టమవుతోంది. నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో రైతులు విత్తనపు వడ్లు తెచ్చి ఇంట్లోనే పెట్టుకున్నప్పటికీ ప్రాజెక్టుల్లో నీటిమట్టం పడిపోవడంతో నారు పోయడానికి తీవ్రంగా వెనకాడారు. పత్తి సాగు కూడా ఐదు లక్షల యాభై ఐదు వేల ఎకరాలకే పరిమితమైంది. ఇక్కడి ప్రాజెక్టుల్లో నీరు అడుగంటిపోవడం వలన జిల్లా వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలోకి కూరుకుపోయింది. రాబోయే రోజుల్లో కనుక భారీ వర్షాలు కురవకపోతే నల్లగొండలో పంటలు కోలుకోవడం చాలా కష్టమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.ప్రభుత్వం గత కొన్ని వారాలుగా ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గుతాయని రిజర్వాయర్లలో నీరు ఉండదని పదే పదే హెచ్చరించింది. తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించడం వల్ల ఆ దిశగా కొంత మేర విస్తీర్ణం పెరిగింది. అయితే వర్షాలు పడటంతో ఆశపడిన రైతులు ప్రత్యామ్నాయాలతో పాటు తమకు అలవాటైన వరి సాగు వైపే పరుగులు తీశారు. కొన్ని జిల్లాల్లో పంటల సమయం ముగిసిపోతుందనే ఆందోళన మరోవైపు వర్షాలు సరిగా లేవనే దిగులు రైతులను అయోమయంలో పడేశాయి. ఇప్పుడు పడుతున్న వర్షాలు పంట చేతికి వచ్చే వరకు ఉంటాయో లేదోనని రైతన్నలు తీవ్రంగా మథనపడుతున్నారు. నిజామాబాద్ జిల్లాలో గత ఏడాది మూడు లక్షల డెబ్బై రెండు వేల ఎకరాల్లో సాగు జరిగితే ప్రస్తుతం మూడు లక్షల ముప్పై వేల ఎకరాలకు పడిపోయింది. కామారెడ్డిలో మాత్రం గత ఏడాది లక్షా అరవై నాలుగు వేల ఎకరాల నుంచి ఈసారి రెండు లక్షల రెండు వేలకు పెరిగింది.

# వడివడిగా బుల్లెట్ రైల్ హబ్ పనులు

**హైదరాబాద్,** : బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు గురించి తాజా సమాచారం అందుతోంది. శంషాబాద్ విమానాశ్రయానికి సమీపంలో నిర్మాణం జరుగుతున్న బుల్లెట్ రైల్ హబ్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ నుంచి వికారాబాద్ మీదుగా పుణెకు వెళ్లనున్న రైలు మార్గాన్ని సూచిస్తున్నాయి. గూగుల్ ఎర్త్ మ్యాప్‌లలో ఈ మార్గం బహదూర్‌గూడ, సయ్యద్?గూడ, పెద్ద గోల్కొండ, నందిపల్లి, రషీద్ గూడ, మంఖాల్ గ్రామాల మీదుగా వెళ్తుందని స్పష్టం అవుతోంది. రైతులు ఈ మార్గం వల్ల తమ భూములు భూసేకరణకు గురవుతాయన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల అధికారులు ఈ భూములను సేకరించనున్నట్లు రైతులకు తెలిపారు. అయితే, 6 గ్రామాల్లో భూసేకరణ జరుగుతుందనే అనుమానంతో రైతులు రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్లారు. కానీ, వారికి సరైన సమాచారం అందించలేదు. దీంతో రైతుల ఆందోళన పెరిగింది. సోషల్? మీడియాలో వైరల్ అయిన ఫొటోలు పరిశీలిస్తే, రైలు మార్గం సుమారు 60 మీటర్ల వెడల్పు ఉందని తెలుస్తోంది. రైతులు తమ భూములలో 40 శాతం కోల్పోయామని, మళ్లీ భూసేకరణ జరిగితే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గూగుల్? మ్యాప్?లోని మార్గాన్ని పరిశీలిస్తే, 3 నెలల క్రితం ఈ మార్గం ఖరారు చేయబడినట్లు తెలుస్తోంది. స్థానికులు చెప్పినట్లుగా, రైలు మార్గానికి సంబంధించిన గుర్తులను తమ పొలాలు, రహదారికి సమీపంలో వేశారని సమాచారం అందుతోంది. రవాణా రంగ నిపుణులు, హైస్పీడ్? రైల్? కార్పొరేషన్? లిమిటెడ్? అధికారులు ఈ మార్గం కోసం కన్సల్టెంట్‌ను సంప్రదించినట్లు చెబుతున్నారు. బుల్లెట్? ట్రైన్? మార్గం 17.5 మీటర్ల వెడల్పు ఉంటుందని, మొదటి మూడు రకాల అలైన్?మెంట్లు చిత్రీకరించుకున్నాక ఒకటే మార్గాన్ని ఖరారు చేస్తారని అధికారులు వివరించారు. రాజేంద్రనగర్? ఆర్డీవో శ్రీధర్? మాట్లాడుతూ, తమకు ఏ సమాచారం లేదని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు.కేంద్ర ప్రభుత్వం 2026 బడ్జెట్?లో దేశవ్యాప్తంగా ఏడు హై–స్పీడ్? బుల్లెట్? రైలు కారిడార్ ప్రాజెక్టులను ప్రకటించింది. ఇందులో మూడు ప్రాజెక్టులు హైదరాబాద్? కేంద్రంగా ఉంటాయి. తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల పరిధిలో నిర్మాణం కానున్నాయి. తెలంగాణ వాటా కీలకంగా మారనుంది. ఈ ప్రాజెక్టుల మొత్తం దూరం 2,028 కి.మీ కాగా, ఇందులో 512 కి.మీ మేర హైస్పీడ్ ట్రాక్ తెలంగాణలోనే రానుంది. హైదరాబాద్–చెన్నై ప్రాజెక్టును ఎన్‌హెచ్ఎస్ఆర్?సీఎల్? మొదట నార్కట్?పల్లి, సూర్యాపేట, ఖమ్మం మీదుగా ప్రతిపాదించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఫ్యూచర్ సిటీ, నాగార్జునసాగర్ వైపు మార్గాన్ని మార్చారు. అలాగే, హైదరాబాద్–బెంగళూరు మార్గం తొలుత మహబూబ్?నగర్, వనపర్తి రోడ్ వైపు ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం కోరడంతో మార్గాన్ని మార్చారు. హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల ఎలైన్‌మెంట్, విశేషాలతో రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్ కేబినెట్?క నివేదిక అందించారు.శంషాబాద్?లో బుల్లెట్ హబ్ నిర్మాణం జరుగుతోంది. హైదరాబాద్ దక్షిణ భారతదేశ హైస్పీడ్? రైలు నెట్?వర్క్?కు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేలా మూడు కారిడార్లకు శంషాబాద్? వద్ద కామన్ హబ్ ప్రతిపాదించారు. ఈ మూడు మార్గాల ఎలైన్?మెంట్లు కొంత దూరం రీజినల్? రింగ్? రోడ్?కు సమాంతరంగా వెళ్లేలా ప్రణాళిక రూపొందించారు. హైదరాబాద్?–పుణె–ముంబయి ప్రాజెక్టు డీపీఆర్? ఇప్పటికే రైల్వే బోర్డుకు చేరింది. హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్?–చెన్నై ప్రాజెక్టులకు డీపీఆర్? రూపకల్పన కొనసాగుతోంది.

# 482 కోట్ల ఖర్చులకు 38 వేల కోట్ల పెట్టుబడులు

## మోడీ టూర్ పై రాజ్యసభలో కేంద్రం



**న్యూఢిల్లీ,** : భారత విదేశాంగ విధానం, ఆర్థిక దౌత్యంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలు ఎప్పుడూ చర్చనీయాంశంగానే ఉంటూ వచ్చాయి. తాజాగా ఈ పర్యటనల కోసం ప్రభుత్వం చేసిన ఖర్చు, అదే కాలంలో దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మధ్య ఉన్న ఆసక్తికరమైన నిష్పత్తిని రాజ్యసభలో వెల్లడించిన లెక్కలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. 2021 నుంచి 2025 మధ్య కాలంలో ప్రధాని పర్యటనల కోసం వెచ్చించిన ప్రతి రూపాయికి , దేశానికి సుమారు 66వేల రూపాయల ఎఫ్‌డీఐ లభించినట్టు ఈ లెక్కలు చెబుతున్నాయి. రాజ్యసభలో సమర్పించిన సమాచారం ప్రకారం, ఏప్రిల్ 2021 నుంచి డిసెంబర్ 2025 మధ్య కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల కోసం ప్రభుత్వం మొత్తం 482.92 కోట్లు ఖర్చు చేసింది. ఇదే కాలంలో భారత్‌కు అందిన మొత్తం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 381.8 బిలియన్ డాలర్లు. భారత కరెన్సీలోకి మార్చి చూస్తే మొత్తం పెట్టుబడుల విలువ దాదాపు 31, 69లక్షల కోట్లు అవుతుంది. ఈ రెండు లెక్కలు చూస్తే ప్రధాని పర్యటనలపై పెట్టిన ప్రతి ఒక రూపాయి ఖర్చుకు దేశానికి 65, 620 రూపాయలు పెట్టుబడిగా వచ్చినట్టు స్పష్టమవుతోంది. కరోనా మహమ్మారి తర్వాత అంతర్జాతీయ దౌత్య సంబంధాలు మళ్లీ పుంజుకోవడంతో ప్రధాన పర్యటనల ఖర్చు కూడా క్రమంగా పెరుగుతూ వచ్చింది. 2021లో మూడు పర్యటనల ఖర్చు రూ. 36.12. 2022లో ఏడు పర్యటనలు చేశారు. దీని కోసం 55. 83 కోట్లు ఖర్చు చేశారు. 2023లో ఆరు దేశాల్లో పర్యటనకు అయిన ఖర్చు 93. 63 కోట్లు. 2024లో 109.51 కోట్లు ఖర్చు చేసి 11దేశాల్లో పర్యటించారు. 2025లో 187.83 కోట్లతో 11 పర్యటనలు చేశారు. 2026 జూన్ వరకు ఆరు పర్యటనలు చేశారు. దీని కోసం చేసిన ఖర్చు 187.33 కోట్లు. మొత్తంగా ఏప్రిల్ 2021 నుంచి డిసెంబర్2025 వరకు ప్రధాని మొత్తంగా 38 పర్యటనలు చేశారు. ప్రధాని పర్యటనలు కేవలం దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలకే పరిమితం కాలేదని, అవి ఆర్థిక భాగస్వామ్యాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ పర్యటనల సందర్భంగా కుదుర్చుకున్న ఎంవోయూలు వివిధ రంగాల్లో విదేశీ పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తున్నాయని వెల్లడించింది. అయితే ఈ లెక్కలను విశ్లేషించేటప్పుడు ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రధాని పర్యటనల ఖర్చుకు, వచ్చిన పెట్టుబడులకు మధ్య చూపిస్తున్న కేవలం ఒక పోలిక మాత్రమే. వచ్చిన పెట్టుబడులన్నీ నేరుగా ప్రధాని పర్యటన ద్వారా వచ్చినవని ప్రభుత్వం ఎక్కడా నేరుగా చెప్పలేదు. విదేశీ పెట్టుబడులు అనేది దేశ ఆర్థిక విధానాలు, మార్కెట్ పరిస్థితులు, ప్రపంచ ఆర్థిక గమనంపై కూడా ఆధారపడి ఉంటాయి.

# తెలంగాణ టీడీపీకి కొత్త అధ్యక్షుడు



**హైదరాబాద్,** : గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఏ క్షణంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అక్కడ అన్ని రాజకీయ పార్టీలు సన్నాహాలు మొదలుపెట్టాయి కూడా. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంది. మరోవైపు భారత రాష్ట్ర సమితి సైతం గట్టిగానే ప్రయత్నాలు చేయనుంది. బిజెపి సైతం బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలని చూస్తోంది. సాధారణంగా గ్రేటర్ హైదరాబాద్ అంటే ఆంధ్ర సెటిలర్స్ ఎక్కువగా ఉంటారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఏ క్షణంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అక్కడ అన్ని రాజకీయ పార్టీలు సన్నాహాలు మొదలుపెట్టాయి కూడా. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంది. మరోవైపు భారత రాష్ట్ర సమితి సైతం గట్టిగానే ప్రయత్నాలు చేయనుంది. బిజెపి సైతం బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలని చూస్తోంది. సాధారణంగా గ్రేటర్ హైదరాబాద్ అంటే ఆంధ్ర సెటిలర్స్ ఎక్కువగా ఉంటారు. అందుకే అందరి దృష్టి వారిపై ఉంది. మరోవైపు జనసేన సైతం అభ్యర్థులను బరిలో దించి కీలక స్థానాలను కైవసం చేసుకోవాలని చూస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ పాత్ర ఎలా ఉండబోతుంది అనేది చర్చ. మొన్నటి సార్వత్రిక ఎన్నికలతో పాటు అంతకుముందు అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయలేదు. ఇప్పుడు గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటాలని ఆ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ముందుగా తెలంగాణలో పార్టీ అధ్యక్ష పదవి భర్తీ చేసి.. బలోపేతంపై ఫుల్ ఫోకస్ పెట్టాలన్నది ఆలోచనగా తెలుస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. మొన్నటి స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బరిలో దిగలేదు. కానీ ఆ పార్టీ సానుభూతిపరులు కొన్నిచోట్ల పోటీ చేసి విజయం అందుకున్నారు. అయితే ఎందుకో తెలంగాణ టిడిపి విషయంలో చంద్రబాబు దూకుడుగా నిర్ణయాలు తీసుకోలేదు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి అక్కడ అన్ని రాజకీయ పార్టీలు టిడిపి వైపు ఆశగా ఎదురు చూసేవి. కానీ తెలంగాణ సెంటిమెంట్ పుణ్యమా అని టిడిపి విషయంలో జరిగిన విష ప్రచారం కూడా ఎక్కువ. టిడిపి పోటీ చేసిన ప్రతిసారి కెసిఆర్ చంద్రబాబును బూచిగా చూపి లాభపడ్డారు. దీనిని గ్రహించిన చంద్రబాబు 2023 ఎన్నికల్లో పూర్తిగా పోటీ చేయలేదు. అప్పుడు భారత రాష్ట్ర సమితి ఓడిపోయింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో.. మళ్లీ బీఆర్ఎస్ ఓడిపోయింది. అంటే చంద్రబాబు పై ఉన్న వ్యతిరేక ప్రచారాన్ని కెసిఆర్ అంతకు ముందు క్యాష్ చేసుకున్నారన్నమాట. తెలంగాణలో సెంటిమెంట్ అనేది పూర్తిగా కనుమరుగయ్యింది. ప్రస్తుతం అభివృద్ధి అజెండాను తెలంగాణ ప్రజలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అందుకే టిడిపి బలోపేతానికి ఇదే సరైన సమయం అని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముందుగా తెలంగాణ టిడిపి అధ్యక్ష బాధ్యతలను భర్తీ చేయాలని చూస్తున్నట్లు సమాచారం. తెలంగాణలో పార్టీని యాక్టివ్ చేస్తే చాలా మంది నేతలు ఆ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే మాజీ మంత్రి బాబు మోహన్, మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి పార్టీలో పని చేసేందుకు ముందుకు వచ్చారు. మీరే కాదు పదుల సంఖ్యలో నాయకులు తిరిగి టిడిపిలోకి క్యూ కట్టే అవకాశం ఉంది. చాలామంది చంద్రబాబుకు స్వచ్ఛందంగా టచ్ లోకి వస్తున్నారని కూడా తెలుస్తోంది. తెలంగాణ టిడిపి బాధ్యతలు తీసుకునేందుకు చాలా మంది నేతలు ఇప్పుడు ముందుకు వస్తున్నారు. భారత రాష్ట్ర సమితి నాయకత్వాన్ని విభేదిస్తూ బయటకు వచ్చారు కవిత. ఆమె సైతం టిడిపిలో పనిచేసేందుకు అప్పట్లో ముందుకు వచ్చారని ప్రచారం సాగింది. అయితే నందమూరి కుటుంబం నుంచి మహిళా నేతగా ఉన్న హరికృష్ణ కుమార్తె సుహాసిని సైతం ప్రస్తుతం ఉపాధ్యక్షురాలుగా ఉన్నారు. మరోవైపు నందమూరి తారకరత్న భార్య అలేఖ్య రెడ్డి సైతం బాధ్యతలు అప్పగిస్తే తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. బిసి వర్గానికి చెందిన అరవింద్ కుమార్ గౌడ్ సైతం పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఆశిస్తున్నారు. అయితే ముందుగా బలమైన నేతలను చేర్చుకొని తర్వాత అధ్యక్ష బాధ్యతలను అప్పగిస్తారని టిడిపిలో ఒక ప్రచారం ఉంది. మరి అందులో నిజం ఎంత ఉందో తెలియాలి.

# సరళా సాగర్ ప్రాజెక్టు...



**వరంగల్,** : తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా మదనాపూర్ మండలంలోని చిన్నవాగు (ఊకచెట్టు వాగు)పై ఉన్న సరళా సాగర్ ప్రాజెక్టు సాధారణ ఆనకట్టలకు భిన్నమైనది. గేట్లు ఎత్తాల్సిన అవసరం లేకుండా, విద్యుత్ సహాయం లేకుండా కేవలం గాలి?నీటి పరస్పర చర్యతో ఆటోమేటిక్‌గా పనిచేసే ఈ వ్యవస్థ ఇప్పటికీ ఇంజనీర్లను ఆశ్చర్యపరుస్తోంది. ఇది స్థానిక వనరులు, విదేశీ సాంకేతిక జ్ఞానం, భౌతిక శాస్త్ర సూత్రాల సమ్మేళనంగా నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా మదనాపూర్ మండలంలోని చిన్నవాగు (ఊకచెట్టు వాగు)పై ఉన్న సరళా సాగర్ ప్రాజెక్టు సాధారణ ఆనకట్టలకు భిన్నమైనది. గేట్లు ఎత్తాల్సిన అవసరం లేకుండా, విద్యుత్ సహాయం లేకుండా కేవలం గాలి?నీటి పరస్పర చర్యతో ఆటోమేటిక్‌గా పనిచేసే ఈ వ్యవస్థ ఇప్పటికీ ఇంజనీర్లను ఆశ్చర్యపరుస్తోంది. ఇది స్థానిక వనరులు, విదేశీ సాంకేతిక జ్ఞానం, భౌతిక శాస్త్ర సూత్రాల సమ్మేళనంగా నిలుస్తుంది. 1940 చివరలో వనపర్తి సంస్థానాధీశులు రాజా రామేశ్వరరావు ఈ ప్రాజెక్టును రూపొందించారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో సైఫన్ టెక్నాలజీని చూసిన తర్వాత, దానిని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అనుసరించారు. తల్లి సరళాదేవి పేరు మీద ఈ ఆనకట్టకు పేరు పెట్టారు. 1949లో పునాదులు వేయబడి 1959లో పూర్తయిన ఈ ప్రాజెక్టు స్వాతంత్ర్యానంతర కాలంలోనే సాగునీటి రంగంలో కొత్త మార్గం చూపింది. ఇది కేవలం నీటి నిల్వ కాకుండా, మానవ ప్రమేయం లేని ఆటోమేటిక్ వ్యవస్థగా రూపొందింది. సాధారణ ఆనకట్టల్లో గేట్లు తెరిచి మూయాల్సి వస్తుంది. కానీ ఇక్కడ క్యూ ఆకారంలోని గొట్టాలు (సైఫన్లు) అమర్చబడ్డాయి. ఇవి ఫిజిక్స్‌లోని వాక్యూమ్ సూత్రం మీద ఆధారపడి పనిచేస్తాయి. డ్యాంలో నీటి మట్టం నిర్ణీత స్థాయిని దాటగానే గొట్టాల్లోకి నీరు చేరుతుంది. మరింత పెరిగితే గాలి పూర్తిగా బయటకు వెళ్లి శూన్యత ఏర్పడుతుంది. ఆ ప్రెజర్ తేడా వల్ల నీరు వేగంగా కిందకు లాగబడి నదిలోకి ప్రవహిస్తుంది. నీటి మట్టం తగ్గగానే గాలి తిరిగి ప్రవేశించి ప్రవాహం ఆగిపోతుంది. ఇలా గేట్లు, మోటార్లు లేదా మానవ నియంత్రణ అవసరం లేకుండా పూర్తి స్వయంచాలకంగా నడుస్తుంది. ఆసియాలో ఇలాంటి సైఫన్ వ్యవస్థ ఉన్న ప్రాజెక్టుల్లో ఇది రెండోది. చిన్న సామర్థ్యం (సుమారు 0.5 టీఎంసీ) ఉన్నప్పటికీ, వేల ఎకరాల సాగుకు మద్దతు ఇస్తూ స్థిరమైన నీటి నిర్వహణకు ఉదాహరణగా నిలుస్తోంది. సుమారు 4,500 ఎకరాల వ్యవసాయ భూమికి సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు స్థానిక రైతులకు జీవనాధారంగా మారింది. వర్షాధార ప్రాంతాల్లో నీటి లభ్యతను నిర్ధారించడం ద్వారా పంటల ఉత్పాదకతను పెంచింది. ఇలాంటి సహజ ఆధారిత పరిష్కారాలు నేటి కాలంలో మరింత అవసరం. వాతావరణ మార్పులు, విద్యుత్ కొరత, నిర్వహణ ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో సరళా సాగర్ లాంటి మోడళ్లు స్ఫూర్తినిస్తాయి. ఈ వ్యవస్థ గురుత్వాకర్షణ, వాతావరణ పీడనం, శూన్యత వంటి ప్రాథమిక సూత్రాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. నీరు పైనుంచి కిందకు ప్రవహించే సహజ ధోరణిని నియంత్రించడం ద్వారా వరద నీటిని సురక్షితంగా విడుదల చేస్తుంది. ఇది పర్యావరణపరంగా కూడా లాభదాయకం. విద్యుత్ వినియోగం లేకపోవడం, యంత్రాల నిర్వహణ ఖర్చు తగ్గడం, దీర్ఘకాలిక మన్నిక పెరగడం వంటి ప్రయోజనాలు ఉన్నాయి. ఆధునిక ఇంజనీర్లు ఈ సాంకేతికతను చూసి ఆశ్చర్యపోవడం సహజం, ఎందుకంటే ఇప్పటి అధునాతన సెన్సార్లు, కంప్యూటర్ నియంత్రణలు లేకుండానే దశాబ్దాలుగా నమ్మకంగా పనిచేస్తోంది. సరళా సాగర్ కేవలం ఒక ఆనకట్ట కాదు. ఇది మానవ ఆలోచన, ప్రకృతి శక్తుల సమన్వయానికి ప్రతీక. విదేశీ సాంకేతికతను స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చి, దీర్ఘకాలం నిలిచే వ్యవస్థను సృష్టించడం దీని గొప్పతనం. ఆధునిక ప్రాజెక్టులు సంక్లిష్ట యంత్రాలపై ఆధారపడుతున్నప్పుడు, ఇలాంటి సాధారణమైన కానీ సమర్థవంతమైన పరిష్కారాలను పునఃసమీక్షించాల్సిన అవసరం ఉంది.

# జాతీయ ప్రయోజనాలే లక్ష్యంగా ధోవల్



**న్యూఢిల్లీ,** : అజిత్ ధోవల్.. జాతీయ భద్రతా సలహాదారు. భారత గూఢచార వ్యవస్థ ఇన్‌చార్జి. దేశ రక్షణే ధ్యేయంగా తన సర్వస్వం త్యాగం చేస్తున్నారు. ఎలాంటి ఆర్భాటాలు, ప్రచారం లేకుండా తన పని తాను చేసుకుపోతుంటారు. తాజాగా అజిత్ ధోవల్ గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఆయన పాత్రను మరోసారి స్పష్టం చేస్తున్నాయి. ఇవి కేవలం ప్రశంసలు కాకుండా, నిర్ణయాలు తీసుకునే స్థాయిలో ధోవల్‌పై ఉన్న విశ్వాసాన్ని, ఆయన పని తీరును ప్రతిబింబిస్తున్నాయి. అమిత్ షా 2014లో తన చీఫ్ సెక్రెటరీగా కూడా మొదటగా అజిత్ ధోవల్‌ను నియమించాలని భావించినట్లు తెలిపారు. ఇది ధోవల్‌పై ఉన్న అత్యధిక విశ్వాసాన్ని సూచిస్తుంది. సాధారణంగా చీఫ్ సెక్రెటరీ పదవి పరిపాలనా నైపుణ్యానికి సంబంధించినది. అయినా భద్రతా, గూఢచార రంగంలో అనుభవం ఉన్న వ్యక్తిని అలా పరిగణించడం, ఆయన సామర్థ్యం పరిపాలనా స్థాయిలోనూ విలువైనదిగా భావించబడిందని అర్థమవుతుంది. గుజరాత్‌లో వరుస బాంబు పేలుళ్లు జరిగిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షాను పిలిచి అజిత్ ధోవల్‌ను రప్పించాలని ఆదేశించారు. కేవలం పేలుళ్లపై ఉపరితల విచారణ చేయకుండా, ఘటన వెనుక ఉన్న మూల కారణాలు, నెట్‌వర్క్‌లను గుర్తించాలని సూచించారు. ధోవల్ గుజరాత్‌కు వచ్చిన తర్వాత జరిగిన దర్యాప్తులో గుజరాత్ పేలుళ్లకు సంబంధించిన వారితోపాటు సీరియల్ బాంబ్ బ్లాస్ట్‌లకు కారకులను కూడా పట్టుకోగలిగారు. ఇది ఆయన పని తీరులోని లోతైన విశ్లేషణ, సమన్వయ సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. సాధారణ పోలీసు విచారణ స్థాయిని మించి, బహుళ కేసుల మధ్య సంబంధాలను ఏర్పరచి ఫలితాలు సాధించిన ఉదాహరణగా ఇది నిలుస్తుంది. అమిత్ షా ధోవల్‌ను ఎలాంటి ప్రచారం చేసుకోని వ్యక్తిగా వర్ణించారు. ఆయన శక్తి అంటే ఫలితాలు సాధించడమే తప్ప, మీడియా లేదా ప్రజా దృష్టిలో తనను తాను ప్రదర్శించుకోవడం కాదని స్పష్టమవుతుంది. భద్రతా రంగంలో ఇలాంటి తక్కువ ప్రొఫైల్, అధిక ప్రభావం కలిగిన వ్యక్తులు అరుదు. ఇది ధోవల్‌ను వ్యక్తిగత ప్రచారం కంటే జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చే నాయకుడిగా చూపిస్తుంది. మొత్తంగా, అమిత్ షా వెల్లడించిన అంశాలు అజిత్ ధోవల్‌ను కేవలం అధికార పదవిలో ఉన్న వ్యక్తిగా కాకుండా, క్లిష్ట పరిస్థితుల్లో ఫలితాలు సాధించగల, ప్రచారం లేకుండా పని చేసే జాతీయ భద్రతా నిపుణుడిగా చిత్రీకరిస్తున్నాయి.

# బరి తెగించిన విద్యాసంస్థలు



**హైదరాబాద్,** : ఇది మామూలు మోసం కాదు. వాళ్లు మామూలు వ్యక్తులు కాదు. చేసిన పన్నాగం అంతకుమించిన స్థాయిలో ఉంది. వాళ్ళు ఏకంగా హైడ్రా రంగనాథ్ కే టోపీ పెట్టారు. హైదరాబాద్ నగరంలో ఆక్రమణలు లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది.. దీని ద్వారా చెరువులను.. కుంటలను.. నాలాలాను కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా వ్యవస్థ అత్యంత దూకుడుగా పని చేస్తోంది. ఇది మామూలు మోసం కాదు. వాళ్లు మామూలు వ్యక్తులు కాదు. చేసిన పన్నాగం అంతకుమించిన స్థాయిలో ఉంది. వాళ్ళు ఏకంగా హైడ్రా రంగనాథ్ కే టోపీ పెట్టారు. హైదరాబాద్ నగరంలో ఆక్రమణలు లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది.. దీని ద్వారా చెరువులను.. కుంటలను.. నాలాలాను కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా వ్యవస్థ అత్యంత దూకుడుగా పని చేస్తోంది. హైడ్రా కమిషనర్ గా రంగనాథ్ ఆక్రమణల విషయంలో ఉక్కు పాదం మోపుతున్నారు. ఏ మాత్రం దాన్ని కడుగు వేయకుండా ఆక్రమణలను పడగొడుతున్నారు. చెరువులను కాపాడుతున్నారు. ప్రకృతి వనరులను సంరక్షిస్తున్నారు. హైడ్రా రంగనాథ్ చేస్తున్న మంచి పనులను కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారు. అక్రమార్కులు కోర్టులలో పిటిషన్లు దాఖలు చేసి.. ఆయన కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. ప్రభుత్వ లక్ష్యం మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. అక్రమార్కుల వ్యవహార శైలి ఇలా ఉంటే.. కార్పొరేట్ కాలేజీ నిర్వాహకుల తీరు మరో విధంగా ఉంది. వీరు ఏకంగా ఫైర్ ఎన్‌ఓసిపై రంగనాథ్ కే టోపీ పెట్టారు. సంతకాలు ఫోర్జరీ చేశారు. ఏకంగా ఇంటర్ బోర్డుకు సబ్మిట్ చేశారు. అధికారులు సంతకం ఫోర్జరీ జరిగిందని విచారణలో గుర్తించారు. ఆ ఎనిమిది కాలేజీలకు సంబంధించిన గుర్తింపును రద్దు చేయాలని ఇంటర్ బోర్డుకు ఇప్పటికే ఫిర్యాదు అందింది. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ 8 కాలేజీ ల మీద లేక్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బర్కత్పురా ప్రాంతానికి చెందిన హైందవి జూనియర్ కాలేజీ.. ఎస్ ఆర్ నగర్ కు చెందిన రేసోనన్స్ జూనియర్ కాలేజీ.. మెహదీపట్నం కి చెందిన ప్రియాంక జూనియర్ కాలేజీ.. విద్యానగర్ ప్రాంతానికి చెందిన మదర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజీ.. చాంద్రాయణ గుట్ట ప్రాంతానికి చెందిన శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ.. చిక్కడపల్లికి చెందిన న్యూ ఎరా కాలేజీ.. శివరాంపల్లికి చెందిన షాహీన్ జూనియర్ కాలేజీ.. తెల్లాపూర్ ప్రాంతానికి చెందిన వశిష్ట జూనియర్ కాలేజీ నిర్వాహకుల మీద పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంకా 60 కాలేజీల ఎన్‌ఓసి లను కూడా స్క్రూట్ ని చేస్తున్నట్టు పోలీసు అధికారులు ప్రకటించారు. హైదరాబాద్ నగరంలో ఫైర్ ఎన్‌ఓసి జారీ చేసే విషయంలో హైడ్రా అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. అన్ని నిబంధనలు పాటించిన కాలేజీలకు మాత్రమే ఎన్వోసీ ఇస్తోంది. కాలేజీ గుర్తింపు రద్దు అవుతుంది. అందువల్లే కాలేజీ యాజమాన్యాలు ఈ దుర్మార్గానికి పాల్పడ్డాయి. హైడ్రా రంగనాథ్ కు ఏకంగా టోపీ పెట్టిన ఈ కాలేజీ యాజమాన్యాల మీద కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కాలేజీ యాజమాన్యాల మీద ఇప్పటికే పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఉపక్రమిస్తున్నారు.

# గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం కమలం, హస్తం వ్యూహాలు



**హైదరాబాద్,** : తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఎమ్మెల్సీ ఎన్నికల వేడి ప్రారంభం కాబోతోంది. హైదరాబాద్?రంగారెడ్డి మహబూబ్‌నగర్, అలాగే వరంగల్?ఖమ్మం?నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల స్థానాల గడువు 2027 మార్చి నాటితో ముగియనుండటంతో, కేంద్ర ఎన్నికల సంఘం మరో రెండు మూడు నెలల్లోనే కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియకు శ్రీకారం చుట్టేందుకు సమాయత్తమవుతోంది. రాజకీయ పార్టీల్లో అభ్యర్థుల ఎంపిక, ఓటర్ల నమోదు బాధ్యతలపై ముందస్తు చర్చలు జోరందుకున్నాయి. సాధారణంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోరు అనగానే కేవలం ఓటింగ్ కాకుండా, దానికి ముందు ఓటర్లుగా పట్టభద్రులను సంతృప్తికరంగా నమోదు చేయించడమే అభ్యర్థి సగానికి పైగా గెలుపును నిర్ణయిస్తుంది. దీంతో ప్రధాన పార్టీలు రంగంలోకి దిగకముందే ఆశావహులు తమ స్థాయిలో గ్రౌండ్ వర్క్ ప్రారంభించారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికల తరహాలో ఉండవు. ప్రతి ఆరేళ్లకు ఒకసారి పాత ఓటర్ల జాబితా రద్దయి కొత్తగా ఫారం-18 ద్వారా ఓటర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఏ పార్టీ అయితే ముందుగానే తమ అభ్యర్థిని ఖరారు చేస్తుందో, ఆ నాయకుడే సొంత వ్యయంతో, నెట్‌వర్క్‌తో పట్టభద్రులతో ఫారాలు పూర్తి చేయించి ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తారు. ఓటర్ల నమోదులో ఆధిక్యత సాధించిన అభ్యర్థికే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లు పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే నోటిఫికేషన్ రాకముందే టికెట్ ఆశిస్తున్న నాయకులు డిగ్రీ కళాశాలలు, ఉద్యోగుల సంఘాలు, ఐటీ కంపెనీలు , సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల వేదికగా తమ ప్రచార పర్వాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.

అధికార కాంగ్రెస్ పార్టీలో ఈసారి అభ్యర్థుల పోటీ తీవ్రంగా ఉంది. సామ రామ్మోహన్ రెడ్డి వంటి యువ నేతలు పోటీకి రెడీ అవుతున్నారు. మరోవైపు, ఉపఎన్నికలో గెలిచిన తీన్మార్ మల్లన్న మళ్లీ పోటీకి ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. తన సోషల్ మీడియా నెట్‌వర్క్, గ్రాడ్యుయేట్ గ్రూపులతో పాటు గతంలో సంపాదించిన ఓటు బ్యాంకును నిలబెట్టుకోవడానికి ఆయన క్షేత్రస్థాయిలో కసరత్తు మొదలుపెట్టారు. మరోవైపు భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. పట్టభద్రులు, పట్టణ ప్రాంత విద్యావంతులు, ఉద్యోగులు సాంప్రదాయకంగా తమకే అనుకూలంగా ఉంటారనేది బీజేపీ నమ్మకం. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానంలో గతంలో ఎన్. రామచందర్‌రావు విజయం సాధించిన చరిత్ర ఉండటంతో, ఈ సీటును తిరిగి కైవసం చేసుకోవాలని కమలం పార్టీ పట్టుదలతో ఉంది. సీనియర్ నాయకులతో పాటు యువ మోర్చా, విద్యార్థి సంఘాల రికార్డు ఉన్న నాయకులు ఈ సీటు నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. బీజేపీ సైతం ఓటర్ల నమోదు ప్రారంభమయ్యే నాటికే అధికారికంగా లేదా సూచనప్రాయంగా అభ్యర్థులను ప్రకటించి ఫీల్డ్‌లోకి దించాలని భావిస్తోంది. ఈ మొత్తం సమీకరణాల్లో బీఆర్ఎస్ పార్టీ వైఖరి ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. శాసనసభ, లోక్‌సభ ఎన్నికల అనంతరం గులాబీ పార్టీ తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోంది. అయితే పట్టభద్రుల ఓటర్లలో మళ్లీ పట్టు సాధించకపోతే అర్బన్ ఓటర్లలో పార్టీ ప్రభావం తగ్గిపోతుందనే ఆందోళన బీఆర్ఎస్ అధిష్టానంలో ఉంది. మరి బీఆర్ఎస్ తరఫున పోటీ ఉంటుందా లేదా అంటే.. కచ్చితంగా అభ్యర్థులను నిలబెట్టక తప్పని పరిస్థితి. అయితే అధికార కాంగ్రెస్, దూకుడు మీదున్న బీజేపీని తట్టుకుని, ఆర్థికంగా, యంత్రాంగ పరంగా ఓటర్ల నమోదు ప్రక్రియను భుజాన వేసుకునే బలమైన అభ్యర్థిని వెతకడమే బీఆర్ఎస్‌కు పెద్ద పరీక్షగా మారింది. వాట్సాప్ గ్రూపులు, యూట్యూబ్ ఛానెళ్లు, ఫేస్‌బుక్ ఐటీ కమ్యూనిటీలలో ఇప్పటికే ఓటర్ల నమోదు అవగాహన ప్రచారాలు మొదలయ్యాయి. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, ఉద్యోగుల పీఆర్సీ, పెన్షన్ సవరణలు వంటి అంశాలు ప్రధాన ఎన్నికల అజెండాగా మారనున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు రంగానికి చెందిన నిరుద్యోగ పట్టభద్రులు ఎటువైపు మొగ్గు చూపుతారనే అంశం గెలుపోటముల్ని నిర్ణయించనుంది. రాబోయే మార్చి నాటికి ముగిసే ఈ రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ ఎన్నికలు కేవలం ఇద్దరు ఎమ్మెల్సీలను ఎన్నుకోవడమే కాకుండా, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనపై పట్టభద్రుల తీర్పుగా, బీజేపీ అర్బన్ ఇమేజ్‌కు సవాలుగా, అలాగే బీఆర్ఎస్ పుంజుకునేందుకు లభించే అవకాశంగా మారనున్నాయి. ఓటర్ల నమోదు నాటికే అభ్యర్థులను ఖరారు చేసి వ్యూహాత్మకంగా అడుగులు వేసే పార్టీకే విజయావకాశాలు మెండుగా ఉంటాయని అనుకోవచ్చు.

# ఇక బెజవాడలో మెట్రో అడుగులు

విజయవాడ, : ఏపీ ప్రభుత్వం విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి కీలకమైన భూసేకరణకు తొలి అడుగు పడింది. ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ టీమ్ గన్నవరం ప్రాంతంలో పర్యటించింది. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులో ఫేజ్-1 భాగంగా మొదటి కారిడార్ విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం వరకు ప్లాన్ చేశారు. ఈ రూట్‌లో గన్నవరం దగ్గర నిర్మించాల్సిన మెట్రో స్టేషన్‌ల కోసం 1.35 ఎకరాలను భూమి అవసరం ఉందని గుర్తించారు అధికారులు.గన్నవరంలోనే హెచ్‌సీఎల్ పక్కనే ఎన్టీఆర్ వెటర్నరీ కాలేజీ లైవ్‌స్టాక్ యూనిట్ దగ్గర మొత్తం 61.15 ఎకరాల భూమి ఉంది. దీనిని మెట్రో డిపో నిర్మాణం కోసం సమీకరించాలని నిర్ణయించారు. ఈ భూముల సమీకరణకు సంబంధించి మెట్రోరైలు కార్పొరేషన్ ప్రతినిధులు గన్నవరం తహసీల్దార్, పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఇతర శాఖల అధికారులు పర్యటించారు. అక్కడ స్థానికంగా భూసేకరణ రైతుల వివరాలు, అక్కడి పరిస్థితులపై నివేదిక సమర్పించాలని రెవెన్యూ శాఖను కోరారు. అలాగే ప్రతిపాదిత భూముల్లో కొలతలు కూడా తీసుకున్నారు.విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్ లో భాగంగా మొదటి దశలో కారిడార్ 1ఏ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం వరకు ఉంది. 1బీ కింద పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు ప్లాన్ చేశారు. మొత్తం దూరం 38.40 కి.మీ కాగా.. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.11,009 కోట్లుగా ఉంది. భూసేకరణ కోసం రూ.1,152 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. రెండో దశలో భాగంగా విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి (రిజర్వాయర్ స్టేషన్) దూరం: 27.75 కి.మీ



ప్రతిపాదించారు. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్ తొలిదశలో చేపట్టబోయే కారిడార్ 1ఏ, కారిడార్ 1బీ కింద కృష్ణా, ఎన్టీఆర్ రెండు జిల్లాల పరిధిలో 82.66 ఎకరాల భూమి అవసరమని గుర్తించారు. వీటిలో కృష్ణా జిల్లా పరిధిలో 70.95 ఎకరాలు, ఎన్టీఆర్ పరిధిలో 11.71 ఎకరాలు సేకరించాలని నిర్ణయించారు.మొదటి దశ కారిడార్ 1ఏ రూట్‌లో పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ సౌత్ ఒ ఈస్ట్, బీసెంట్ రోడ్, సీతారాంపురం సిగ్నల్, మాచవరం డౌన్, పడవలరేవు, గుణదల, రామవరప్పాడు రింగ్, ప్రసాదం పాడు, ఎనికేపాడు, నిడమానూరు, శ్రీ చైతన్య కాలేజీ, గూడవల్లి, వేల్పూరు, కేసరపల్లి, గన్నవరం విమానాశ్రయం, గన్నవరం బస్టాండ్ వరకు మెట్రో స్టేషన్లు ప్లాన్ చేశారు. 1బీలో పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, విక్టోరియా జూబ్లీ మ్యూజియం, ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం, టిక్కిల్ రోడ్డు, డీవీ మేనర్, బెంజ్ సర్కిల్, ఆటోనగర్ గేట్, అశోక్ నగర్, కృష్ణానగర్, కానూరు సెంటర్, తాడిగడప, పోరంకి, పెనమలూరు మీదుగా ప్లాన్ చేశారు.

# బెజవాడలో టీడీపీ, వైసీపీ నేతల మధ్య ఘర్షణ

విజయవాడ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్ వద్ద వైసీపీ వర్గాలు నిర్వహిస్తున్న ధర్నాను స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు నేతృత్వంలో టీడీపీ కార్యకర్తలు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. వైసీపీ కార్యకర్తలు ప్రింటింగ్ ప్రెస్ సమీపంలో టెంట్లు వేసి ధర్నా చేపట్టారు. ఇది అనధికారికమని, ధర్నా చౌక్ వదిలి ప్రజలకు ఇబ్బంది కలిగించేలా రోడ్డుపై టెంట్లు వేశారని ఎమ్మెల్యో బోండా ఉమ మండిపడ్డారు. టీడీపీ కార్యకర్తలు వైసీపీ టెంట్లను తొలగించడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తత నెలకొంది. విజయవాడ సెంట్రల్ సహా యాడికి, పొన్నూరులోనూ వైసీపీ ధర్నా చేస్తున్న టెంట్లు తొలగించారు. ఇరు వర్గాలు కుర్చీలు, టమాటాలు, కోడిగుడ్లు విసురుకున్నారు. రంగంలోకి దిగిన పోలీసులు ఇరువర్గాలను అదుపుచేసేందుకు ప్రయత్నిస్తున్నారు.ప్రజాస్వామ్యంలో దీక్ష చేసే హక్కు లేదా? తమపై దాడులు ఎంత వరకు సబబు, రాష్ట్రంలో భయంకరమైన పరిస్థితులు ఉన్నాయని మండిపడ్డాపు వైసీపీ నేత మల్లాది విష్ణు. రాష్ట్రంలో శాంతి, భద్రతలు క్షీణించాయని కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని తమ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఈ దాడులేంటని ప్రశ్నించారు.చంద్రబాబుపై అనవసర విమర్శలు ఊరుకునేది లేదు - బోండా ఉమధర్నా చేసేందుకు ఇక్కడ అనుమతి లేదు, రోడ్డుపై టెంట్ వేసి ధర్నాలు ఏంటని ప్రశ్నించారు ఎమ్మెల్యే బోండా ఉమ. ముఖ్యమంత్రి చంద్రబాబుపై, మంత్రి లోకేష్ పై అనవసర విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు బోండా ఉమ. గత ప్రభుత్వం యువతను మోసం చేసింది..వాళ్లు కల్పించలేని ఉద్యోగాలు ఈ ప్రభుత్వం ఇచ్చిందని స్పష్టం చేశారు బోండా ఉమ. 18వేల మంది డీఎస్సీ పరీక్ష రాసి ఉద్యోగం సంపాదిస్తే వారి జీవితాలు నాశనం




చేసేందుకు వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందన్నారు. డీఎస్సీ నిర్వహణ, పారదర్శకతపై చర్చించేందుకు రావాలని మంత్రి లోకేష్ సవాల్ విసిరారు..దానిపై చర్చించే దమ్ము, ధైర్యం జగన్ పార్టీ నేతలకు లేదు..ఇంకోసారి అబద్ధాలు ప్రచారం చేస్తే ఇంటికొచ్చి కొడతాం అని హెచ్చరించారు బోండా ఉమ. ధర్నా చౌక్ లో ఆందోళన చేసి ఉంటే తాము అడ్డుకునేవారం కాదని స్పష్టం చేశారు.జూఖీఅఖ దీక్షా శిబిరంపై టీడీపీ వర్గాల దాడి ఘటపై తీవ్రస్థాయితో విరుచుకుపడ్డారు మాజీ మంత్రి పేర్ని నాని. చంద్రబాబు ప్రభుత్వానికి నూకలు చెల్లాయ్..రౌడీయిజానికి ప్రజలు త్వరలోనే సమాధానం చెబుతారు అన్నారు. బోండా ఉమ అధికారమదంతో..మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు శిబిరంపై దాడి చేశారని..అధికారపార్టీ నేతలు రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. బోండా ఉమ లాంటి వందమంది రౌడీలను పోగేసుకుని చంద్రబాబు, లోకేశ్ శునకానందం పొందినా ఆ ఆనందం ఎన్నో రోజులు నిలవదని, శిశుపాలుడి పాపాల మాదిరిగా లెక్కిస్తున్నారు ప్రజలు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు పేర్ని నాని. ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఇంటికొచ్చి కొడతాం అని బెదిరిస్తున్నారు..మీకు చేతనైంది చేసుకోండి ఎంతమందిని కొడతారో చూస్తాం అని సవాల్ విసిరారు నాని.

# లోకేష్ పొగడ్తల వెనుక కధ ఏంటీ



**విజయవాడ,** : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం అత్యంత ఆసక్తికరమైన అంశం.. మంత్రి, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై కురిపిస్తున్న ప్రశంసల వర్షం. మైక్ దొరికినా, డిజిటల్ వేదికలైనా సరే.. అక్కడ స్పేస్ లేకపోయినా సరే.. స్పేస్ సృష్టించుకుని మరీ పవన్‌పై లోకేష్ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే, ఈ పరిణామంపై తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సోషల్ మీడియా కార్యకర్తల్లో అంతర్గతంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. సొంత పార్టీ కార్యకర్తలు తమ ఉనికి కోసం పోరాడుతుంటే, నేత మాత్రం మిత్రపక్ష నాయకుడికి ఈ స్థాయిలో ప్రాధాన్యం ఇవ్వడం ఏమిటనే చర్చ నడుస్తోందిఈ అసంతృప్తి వెనుక ప్రధానంగా సోషల్ మీడియా పంచాయతీలు అతిపెద్ద కారణంగా కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా డిజిటల్ స్పేస్‌లో టీడీపీ, జనసేన సోషల్ మీడియా సైన్యాల మధ్య నిరంతరం తీవ్రమైన వార్ నడుస్తూనే ఉంటుంది. ఒక పార్టీ పోస్ట్‌లకు మరొక పార్టీ కౌంటర్లు ఇస్తూ, క్రెడిట్ వార్ నడుపుతుంటారు. సహజంగానే టీడీపీ సోషల్ మీడియా విభాగానికి ఆద్యుడు, మార్గదర్శకుడు నారా లోకేష్ అనే భావన శ్రేణుల్లో బలంగా ఉంది. తాము సైబర్ యుద్ధం చేస్తుంటే, తమ నాయకుడే పవన్ కల్యాణ్‌ను అభినందిస్తూ పోస్టులు పెట్టడం, ఆయనను అనవసరంగా హైలైట్ చేస్తున్నారని భావించే కొంతమంది సోషల్ మీడియా శ్రేణులు నిరాశకు గురవుతున్నాయి.అయితే, సోషల్ మీడియా విభేదాలకు విరుద్ధంగా నారా లోకేష్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న దాడి, సైబర్ యుద్ధాల వెనుక తన ప్రమేయం లేదని, కూటమి ఐక్యతకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేయడమే లోకేష్ ప్రధాన ఉద్దేశం. పార్టీల మధ్య మైండ్ గేమ్‌లు, శ్రేణుల మధ్య విభేదాలను అణచివేయకపోతే అది ప్రభుత్వ మనుగడకే ప్రమాదకరమని గ్రహించిన లోకేష్, పవన్‌తో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని, గౌరవాన్ని బహిరంగంగా చాటుకోవడం ద్వారా గ్రౌండ్ లెవల్‌లోని సోషల్ మీడియా సైనికులకు ఒక పరోక్ష హెచ్చరిక సగటు సందేశంగా పంపుతున్నారు.రాజకీయాల్లో పొత్తులను సుదీర్ఘకాలం నడపడం, భాగస్వామ్య పక్షాల మధ్య ఎలాంటి మిస్ అండర్‌స్టాండింగ్స్ రాకుండా చూసుకోవడం కత్తిమీద సాము వంటిదే. గత అనుభవాలతో చిన్నపాటి కమ్యూనికేషన్ గ్యాప్ కూడా ప్రత్యర్థి పార్టీ అయిన వైఎస్సార్‌సీపీకి రాజకీయంగా లాభిస్తుందనేది కూటమి పెద్దల వ్యూహం. చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయిన సమయంలో పవన్ కల్యాణ్ చూపించిన చొరవ, ధైర్యాన్ని లోకేష్ తరచూ గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతా భావాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇది కేవలం రాజకీయ పొగడ్త మాత్రమే కాకుండా, విశ్వసనీయతను కాపాడుకునే ప్రక్రియ. మరో కీలకమైన అంశం ఏమిటంటే, కూటమి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ ఇమేజ్ అత్యంత ప్రాధాన్యమైనవి. చంద్రబాబు తర్వాత టీడీపీకి లోకేష్ భావి నాయకుడిగా ఎదిగే క్రమంలో.. జనసేనానితో సత్సంబంధాలు కాపాడుకోవడం భవిష్యత్ రాజకీయ స్థిరత్వానికి చాలా అవసరం. టీడీపీ కార్యకర్తలను, సోషల్ మీడియా యోధులను ఎంతమాత్రం విస్మరించకుండానే, పవన్ కళ్యాణ్ గౌరవానికి ఎక్కడా భంగం వాటిల్లకుండా లోకేష్ అడుగులు వేస్తున్నారు. శ్రేణుల మధ్య పోటీ తత్వం సహజమే అయినా, కూటమి ధర్మాన్ని నిలబెట్టుకోవడమే ప్రాథమిక లక్ష్యమని చాటడం ఇందులో అంతర్లీన వ్యూహం.నారా లోకేష్ అనుసరిస్తున్న ఈ పొగడ్తల వ్యూహం కేవలం వ్యక్తిగత అభిమానం కాక, ఒక దీర్ఘకాలిక రాజకీయ వ్యూహంగా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో జరుగుతున్న చిన్నచిన్న పంచాయతీలను పక్కన పెట్టి, కూటమి బంధాన్ని మరింత బలోపేతం చేయడమే ఏపీ ప్రభుత్వ స్థిరత్వానికి మూలస్తంభమని లోకేష్ స్పష్టం చేస్తున్నారు. కార్యకర్తల అసంతృప్తి తాత్కాలికమే అయినా, కూటమి మైత్రి నిలబడితేనే అధికారం సుస్థిరంగా ఉంటుందనే సందేశాన్ని ఆయన డిజిటల్ .రాజకీయ వేదికల ద్వారా సమర్థవంతంగా అందిస్తున్నారని అనుకోవచ్చు.

# కేబినెట్ భేటీకి పవన్ డుమ్మా...రీజన్ అదేనా



**విజయవాడ,** : అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మరోసారి డుమ్మా కొట్టారు. ఇంత వరకు వేర్వేరు కారణాలు చెబుతూ వచ్చారు. ఇప్పుడు మాత్రం మంగళగిరిలోనే ఉన్నప్పటికీ ఆయన భేటీకి హాజరుకాకపోవడంపై రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. ఇలా మంత్రివర్గ సమావేశాలకు పవన్ గైర్హాజరు కాకపోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో ఇలాంటివి జరిగాయి. అయితే అప్పట్లో ఇటు ప్రభుత్వం అటు జనసేన ఏవోవో కారణాలు చెబుతూ వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఏం జరుగుతోందన్న చర్చ తీవ్రంగా సాగుతోంది. బహిరంగ సభల్లో కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు ఉండాలంటూ ప్రసంగాలు చేస్తున్న నాయకులు నాలుగు గోడల మధ్య మాత్రం ఒకరంటే ఒకరికి పడటం లేదని ప్రచారం జరుగుతోంది. ఈ మధ్య కాలంలో ప్రారంభోత్సవాల్లో తన ఫొటో కనిపించకుండా చేస్తున్నారంటూ పవన్ నవ్వూ చెబుతున్న ఓ వీడియో బాగా వైరల్ అయింది. ఆ మధ్య ప్రశ్న రావణ్ కేసు విషయంలో కూడా పవన్ అలిగారని కూడా ప్రచారం జరిగింది. మొదటి నుంచి ఇలాంటి ప్రచారాలు చాలానే వచ్చాయి. కానీ వాటని కొట్టిపారేస్తూ మేమంతా ఒకటిగానే ఉన్నామంటూ నేతలు బహిరంగ సభల్లో చెప్పుకుంటూ వచ్చారు. కానీ ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు మాత్రం తేడాగానే ఉన్నాయి. ప్రతి వారం ఏదో విషయంపై మంత్రివర్గ సమావేశం జరుగుతూనే ఉంది. అయితే వ్యక్తిగత పనులు, శాఖాపరమైన టూర్‌లలో ఉన్న వారు మాత్రం తాము మంత్రివర్గ సమావేశానికి హాజరుకాలేకపోతున్నామనే సమాచారం ముఖ్యమంత్రికి అందజేస్తారు. గతంలో జరిగి సమావేశాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరుకాలేని పరిస్థితి ఏర్పడింది. తన తల్లి ఆరోగ్యం బాగాలేనప్పుడు ఒకసారి, తర్వాత ముక్కు సర్జరీ జరిగినప్పుడు, భుజానికి సర్జరీ జరిగినప్పుడు, తర్వాత వైద్యులు రెస్ట్ తీసుకోమన్నారని మరోసారి ఇలా పలు దఫాలుగా మంత్రిమండలి సమావేశానికి రాలేదు. మరికొన్ని సందర్భాల్లో వచ్చినా మధ్యలోనే వెళ్లిన ఘటనలు కూడా ఉన్నాయి. సర్జరీ జరిగిన తర్వాత తన చేతికి కట్టుతోనే ఈ మధ్య కాలంలో పార్టీ, తన శాఖాపరమైన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను తన టీమ్ సోషల్ మీడియాలో పోస్టు చేస్తోంది. మొన్న భోగాపురం ప్రారంభోత్సవంలో కూడా పాల్గొన్నారు. ఇన్ని సందర్భాల్లో కట్టుతోనే పాల్గొన్న పవన్ కల్యాణ్ ఇవాళ మంత్రివర్గ సమావేశానికి రాకపోవడంతో ఏదో తేడాగా ఉంది సీనూ అంటున్నారు ప్రత్యర్థులు.ఒకట్రెండు సందర్భాల్లో చంద్రబాబు టీంలోని ఒకరిద్దరి మంత్రులతో పవన్ కల్యాణ్ విభేదించారని ప్రచారంలో ఉంది. మొదట్లోనే హోంశాఖ పని తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ఆమె తన శాఖపై పట్టు సాధించలేదని సుతిమెత్తగా విమర్శలు చేశారు. అప్పట్లో ఆ కామెంట్స్ బాగా వైరల్ అయ్యాయి. సమయం వచ్చినప్పుడల్లా హోంశాఖ తన చేతిలో ఉంటే వైసీపీ వాళ్ల ఆటలు ఇలా సాగనిచ్చేవాడిని కాదంటూ ఆరోపణలు చేశారు. అమరావతి భూసేకరణ విషయంలో మంత్రి నారాయణతో కూడా విభేదించారని టాక్ వచ్చింది. దీనిపై అధికారిక సమాచారం లేకపోయినా, దీనిపై చర్చించిన మంత్రిమండలి భేటీ నుంచే మధ్యలో నడుం నొప్పి ని చెప్పి వెళ్లిపోయారని అంటారు. దీనిపై ఇరు వర్గాల నుంచి ఎలాంటి క్లారిటీ లేదు. రావణ్ విషయంలో కూడా టీడీపీ నేతలు సహకరిస్తున్నారని, బెయిల్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషించారని పవన్ నమ్ముతున్నారు. పవన్ ఒత్తిడి కారణంగానే కఠినమైన సెక్షన్లు పెట్టినట్టు ప్రచారంలో సాగుతోంది. ఒకానొక దశలో తన సెక్యూరిటీని కూడా తిరిగి పంపించేందుకు పవన్ రెడీ అయ్యారని ఇదే విషయం డీజీపీకి చెప్పినట్టు వార్తలు వస్తున్నాయి. అందుకే ప్రభుత్వం ఆ విషయంలో అన్ని కేసులు పెట్టాల్సి వచ్చిందని కూడా అంటున్నారు. ఇలా పలు కారణాలతో పవన్, చంద్రబాబు మధ్య విభేదాలు ఉన్నాయని చర్చించుకుంటున్నారు. ఇవాళ జరిగిన సమావేశంలో కూడా అమరావతిలో ఏర్పాటు చేయబోయే విమానాశ్రయం భూముల వ్యవహారంపై చర్చించనున్నారని ప్రచారం జరిగింది. అందుకే పవన్ కల్యాణ్ డుమ్మా కొట్టాడని అంటున్నారు. మంత్రివర్గ సమావేశంలో చర్చల్లో పాల్గొన్న తర్వాత తీసుకున్న నిర్ణయాలపై మినిట్స్ రాస్తారు. వాటిపై అందరు మంత్రులు సంతకాలు చేయాల్సి ఉంటుంది. ఇందులో ఇష్టం లేనివి ఉంటే దాన్ని వ్యతిరేకిస్తూ అక్కడ కామెంట్స్ రాయాల్సి ఉంటుంది. అలా చేస్తే మరింత సంచలనం అవుతుందని అందుకే చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలకు ఓకే చెప్పలేక, కాదని అనలేక ఇలా మంత్రివర్గ సమావేశాలకు డుమ్మా కొడుతున్నారని అంటున్నారు.

# కేసుల్లో నేతలు... కిం కర్తవ్యం



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, మాజీ మంత్రులు, కీలక నేతలు వరుసగా క్రిమినల్ కేసుల్లో ఇరుక్కుని ముందస్తు బెయిళ్ల కోసం హైకోర్టు మెట్లు ఎక్కడం లేదా అజ్ఞాతంలోకి వెళ్లడం ఇప్పుడు అత్యంత చర్చనీయాంశంగా మారింది. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం భూకబ్జా, డెత్ సర్టిఫికెట్ల ఫోర్జరీ కేసుల విచారణ నెదుర్కొనడం, గుంటూరు మాజీ ఎమ్మెల్యే ముస్తఫా కిడ్నాప్ వివాదంలో చిక్కుకోవడం, మహిళా ఎస్ఐపై దౌర్జన్యం ఆరోపణలతో ఆముదాలవలస ఇన్‌ఛార్జ్ చింతాడ రవికుమార్ అజ్ఞాతంలోకి వెళ్లడం వంటి వరుస ఘటనలు విపక్షాన్ని తీవ్ర ఆత్మరక్షణలో పడేశాయి.ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు అయ్యారు. ఆర్కే రోజా, కైలే అనిల్ కుమార్, విశ్వేశ్వర్ రెడ్డి వంటి కీలక నాయకులు సైతం రకరకాల క్రిమినల్ కేసులు, అరెస్టు భయంతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని, వైఎస్సార్‌సీపీ నేతలను భయాందోళనకు గురిచేసేందుకే పోలీసులు, యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ అబద్ధపు కేసులు బనాయిస్తున్నారని పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. అయితే, ప్రస్తుతం వెలుగులోకి వస్తున్న కేసులు ఎక్కువగా రాజకీయాలకు సంబంధం లేనివి. భూక్రమబద్ధీకరణ పత్రాల ఫోర్జరీ, బ్రతికి ఉన్న వ్యక్తిని చనిపోయినట్లు చూపించడం , సివిల్ తగాదాల్లో అపహరణలు , ఆన్-డ్యూటీ మహిళా పోలీసులపై భౌతిక దౌర్జన్యాలు వంటి తీవ్రమైన నాన్-బెయిలబుల్ క్రిమినల్ కేసులు .గత ఐదేళ్ల పాలనలో నియోజకవర్గాల్లో తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన నాయకులు, ప్రభుత్వం మారిన తర్వాత కూడా తమ పాత ధోరణినే కొనసాగించడం. స్థానిక అధికార యంత్రాంగంపై భౌతిక దాడికి దిగడం లేదా చట్టవ్యతిరేక భూ లావాదేవీలలో భాగస్వాములు కావడం ద్వారా స్వయంగా కూటమి ప్రభుత్వానికి లీగల్ ఆధారాలను అందించి ఉచ్చులో చిక్కుకుంటున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అదే సమయంలో సానుభూతి కోసం వైఎస్సార్‌సీపీ ఎంచుకున్న వ్యూహాత్మక రాజకీయ బాధితులుగా నిలిచే స్ట్రాటజీ కూడా కావొచ్చని భావిస్తున్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్నామని, ప్రభుత్వం కావాలనే కేసులు పెడుతోందని ప్రజల్లో చూపించుకోవడం ద్వారా రాజకీయంగా మైలేజ్ పొందే ప్రయత్నం జరుగుతోందనే అభిప్రాయం ఉంది. అయితే, సివిల్ వివాదాలు, వ్యక్తిగత క్రిమినల్ ఆరోపణలు ఉన్న కేసుల్లో ఈ పొలిటికల్ విక్టిమ్ కార్డ్ సరిగ్గా పనిచేయదన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది. సామాన్య ప్రజలు భూకబ్జాలు, కిడ్నాప్ కేసులను పొలిటికల్ వెండెట్టాగా చూడటానికి సిద్ధంగా లేకపోవడమే వైఎస్సార్‌సీపీ నరేటివ్‌కు అతిపెద్ద అడ్డంకిగా మారిందని అంటున్నారు. ఈ వరుస అరెస్టులు, ముందస్తు బెయిళ్ల కొట్టివేత పరిణామాలు వైఎస్సార్‌సీపీ కేడర్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. నియోజకవర్గ స్థాయిలో నడిపించే ప్రధాన నాయకులే రోజులు, వారాల తరబడి అజ్ఞాతంలోకి వెళ్లడం లేదా కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండటంతో స్థానిక శ్రేణుల్లో నాయకత్వ శూన్యత ఏర్పడుతోంది. ద్వితీయ శ్రేణి నాయకులు కనీసం నిరసన ప్రదర్శనలు చేసేందుకు కూడా వెనకడుగు వేసేలా ఈ చట్టపరమైన చర్యలు మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో వైఎస్సార్‌సీపీ తన డిఫెన్సివ్ మైండ్‌సెట్ నుండి బయటపడటం అత్యంత క్లిష్టంగా మారనుంది. చట్టబద్ధమైన నేరాలకు, రాజకీయ కక్షసాధింపు చర్యలకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో వైఎస్సార్‌సీపీ లీగల్, మీడియా విభాగాలు విఫలమవుతున్నాయని స్పష్టమవుతోంది.

# నేతన్నలకు చేయూత

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కార్మికుల సంక్షేమానికి, వారి వృత్తిని పరిరక్షించేందుకు ప్రజా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. చేనేత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునే లక్ష్యంతో 'నేతన్న సేవలో' అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా చీరాలలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి రూ.25,000 చొప్పున ఆర్థిక సాయం అందనుంది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 71,536 చేనేత కుటుంబాలకు మొత్తం రూ.179 కోట్లు జమ కానున్నాయి. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వనప్పటికీ, చేనేత వృత్తిని, దాని వారసత్వాన్ని కాపాడాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ బృహత్తర పథకాన్ని అమలు చేస్తోంది. ఈ కొత్త పథకంతో పాటు ఇప్పటికే ప్రభుత్వం చేనేత రంగానికి అనేక విధాలుగా మద్దతు అందిస్తోంది. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోంది. దీనివల్ల 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం చేకూరుతోంది. ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.150 కోట్లు వెచ్చిస్తోంది. అంతేకాకుండా, చేనేతల వృద్ధాప్య పింఛన్ వయసును 50 ఏళ్లకు తగ్గించి, రాష్ట్రవ్యాప్తంగా 85 వేల మందికి నెలకు రూ.4,000 చొప్పున పింఛన్ అందిస్తోంది. ఈ పింఛన్ల కోసం ఏటా రూ.420 కోట్లు ఖర్చు చేస్తోంది. చేనేత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ భరోసా వారి జీవనోపాధికి అండగా నిలుస్తోంది.చేనేత రంగాన్ని మౌలికంగా బలోపేతం చేసేందుకు కూడా ప్రభుత్వం దీర్ఘకాలిక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ రూపంలో రూ.79 కోట్లు అందించింది. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కు, రాజధాని అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. భవిష్యత్తులో విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల భారీ పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుండటం ఈ రంగ అభివృద్ధికి మరింత ఊతమివ్వనుంది.ఈ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చీరాలలో పర్యటించనున్నారు. ఉదయం 10:30 గంటలకు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి, వేటపాలెం మండలం కొత్తపేటకు చేరుకుంటారు. ఉదయం 11:05 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు.

# ఈ టైంలో పండ్లు తింటే.. రోగాలకు రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానించినట్లే!



పండ్లు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని అందరికీ తెలుసు. అందుకే రోజువారీ ఆహారంలో పండ్లను చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను తొలగించుకోవచ్చు. పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తాయి. పండ్లు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని అందరికీ తెలుసు.


అందుకే రోజువారీ ఆహారంలో పండ్లను చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను తొలగించుకోవచ్చు. పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తాయి. ఆసక్తికరంగా, పండ్లు కూడా మనల్ని ఎన్నో వ్యాధుల నుంచి దూరంగా ఉంచుతాయి. అయితే పండ్లు ఏ సమయంలో తింటారు అనే దానిపై ఆరోగ్యానికి వాటి ప్రయోజనాలు అందే విధానం ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా పండ్లు తినే ముందు తగిన శ్రద్ధ చూపకపోతే లేనిపోని ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. తరచుగా పండ్లు తినేటప్పుడు అందరూ చేసే పెద్ద తప్పు.. కడుపు నిండా భోజనం చేసిన తర్వాత పండ్లు తినడం. అయితే ఇది ఆరోగ్యానికి మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పండ్లలో సహజ చక్కెర అధికంగా ఉంటుంది. మీరు తినే ఆహారం జీర్ణం కావడానికి ఫైబర్ సహాయపడుతుంది.

## అరటిపండు, ఖర్జూరంరెండిటిలో ఆరోగ్యానికి ఏది బెస్ట్?



ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే వారు, జిమ్‌కు వెళ్లేవారు లేదా రోజంతా ఉత్సాహంగా ఉండాలనుకునే వారు ఎక్కువగా ఎంచుకునే ఫలాలు అరటిపండ్లు, ఖర్జూరాలు. ఇవి కేవలం తీపిని మాత్రమే కాదు శరీరానికి అవసరమైన తక్షణ ఇంధనాన్ని కూడా అందిస్తాయి. అరటిపండులో కార్బోహైడ్రేట్లు, స్టార్చ్ రూపంలో ఉంటాయి. ఒక సాధారణ అరటిపండు ద్వారా 105 కేలరీల శక్తి అందుతుంది. ఇందులో పొటాషియం, విటమిన్ ః6, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. మరోవైపు ఖర్జూరాలు చాలా కాన్సంట్రేటెడ్ శక్తి వనరులు. కేవలం 3 నుంచి 4 ఖర్జూరాలు తిన్నా దాదాపు 90 -120 కేలరీల శక్తి లభిస్తుంది. వీటిలో ఫైబర్, ఇనుము , మెగ్నీషియం మరియు సహజ చక్కెరలు నిండి ఉంటాయి. అరటిపండ్లు: వీటిలో ఉండే ఫైబర్ చక్కెర శోషణను కొద్దిగా నెమ్మదింపజేస్తుంది. దీనివల్ల ఎక్కువ సేపు శక్తిని ఇవ్వడానికి ఇవి సహాయపడతాయి. సుదీర్ఘ నడక లేదా సాధారణ పనులకు ఇవి అనువైనవి. ఖర్జూరాలు: వీటిలో సహజ చక్కెరల శాతం ఎక్కువ. అందువల్ల ఇవి రక్తంలోకి వెంటనే కలిసిపోయి అత్యంత వేగంగా శక్తిని ఇస్తాయి. ఉపవాసం విడిచేటప్పుడు లేదా కఠినమైన వ్యాయామం తర్వాత కోలుకోవడానికి ఇవి బెస్ట్. షుగర్ లెవల్స్‌పై ప్రభావం: అరటిపండ్లు రక్తంలో చక్కెర స్థాయిలను ఒక్కసారిగా పెంచవు. వీటి గ్లైసెమిక్ సూచిక మితంగా ఉంటుంది. కానీ ఖర్జూరాలు తిన్నప్పుడు చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. అందుకే డయాబెటిస్ ఉన్నవారు వీటిని మితంగా తీసుకోవడం మంచిది. అయితే ఖర్జూరాల్లో ఉండే ఫైబర్ ఈ ప్రభావాన్ని కొంతవరకు నియంత్రిస్తుంది. కండరాలకు.. గుండెకు: అరటిపండు కండరాల తిమ్మిర్లను నివారించడంలో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో దీనిలోని పొటాషియం కీలక పాత్ర పోషిస్తుంది. ఖర్జూరం శరీరంలో రక్తం పెరగడానికి , కండరాల పునరుద్ధరణకు, వ్యాధి నిరోధక శక్తిని పెంచే యాంటీ ఆక్సిడెంట్లు దీనిలో మెండుగా ఉంటాయి. మీరు ఎంచుకునే పండు మీ అవసరాలపై ఆధారపడి ఉంటుంది. వ్యాయామానికి ముందు లేదా ఎక్కువ సేపు పనిచేసేటప్పుడు అరటిపండు ఎంచుకోండి. బాగా అలసిపోయినప్పుడు లేదా తీవ్రమైన వర్కవుట్ తర్వాత తక్షణ శక్తి కోసం ఖర్జూరాలు మేలు. అరటిపండు మరియు ఖర్జూరం రెండూ వాటికవే సాటిలేని శక్తి వనరులు. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం ఈ రెండింటినీ సమతుల్యంగా మీ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అద్భుతమైన ఫలితాలను పొందవచ్చు.

## కళ్లు చెప్పే సంగతులు..



మన శరీరంలో కాలేయం ఒక ముఖ్యమైన భాగం. కాలేయం ఆరోగ్యంగా ఉంటే మొత్తం శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. కాలేయంలో ఏవైనా సమస్యలు ఉంటే క్రమంలో ఆరోగ్యంపై రోగాలు దాడి చేస్తాయి. అయితే కాలేయం దెబ్బతిన్నట్లు ముందస్తు సంకేతాలు ఏమీ కనిపించవు. మన శరీరంలో కాలేయం ఒక ముఖ్యమైన భాగం. కాలేయం ఆరోగ్యంగా ఉంటే మొత్తం శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. కాలేయంలో ఏవైనా సమస్యలు ఉంటే క్రమంలో ఆరోగ్యంపై రోగాలు దాడి చేస్తాయి. అయితే కాలేయం దెబ్బతిన్నట్లు ముందస్తు సంకేతాలు ఏమీ కనిపించవు. అందుకే కాలేయాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. కాలేయం విష పదార్థాలను తొలగించడంలో, ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. కాలేయం దెబ్బతిన్నట్లయితే, తీవ్రమైన సమస్యలు తలెత్తవచ్చు. సాధారణంగా కాలేయం దెబ్బతినడానికి అనేక కారణాలు ఉన్నాయి. కాలేయ సమస్యల లక్షణాలు సాధారణంగా వెంటనే స్పష్టంగా కనిపించవు.

## ఈ కూరగాయతో అద్భుత ఆరోగ్యప్రయోజనాలు

మన వంటింట్లో తరచూ కనిపించే బీరకాయ కేవలం ఒక కూరగాయ మాత్రమే కాదు. అద్భుతమైన ఔషధ గని. ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్ సి, ఐరన్, మెగ్నీషియం, పీచు పదార్థాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, పొటాషియం, ఫోలెట్ వంటి విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అంతేకాకుండా బీరకాయలో నీటి శాతం ఎక్కువగా ఉటుంది. ఇందులో కేలరీల సంఖ్య కూడా తక్కువగా ఉంటుంది. తరచూ దీన్ని ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మధుమేహం నియంత్రణ: బీరకాయలో ఉండే కొన్ని ప్రత్యేక పోషకాలు రక్తంలోని చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా 'నేతి బీరకాయ' డయాబెటిస్ రోగులకు ఇన్సులిన్ లాంటి మేలును చేకూరుస్తుంది. జీర్ణక్రియ, మలబద్ధకం: ఇందులో నీటి శాతం మరియు ఫైబర్ (పీచు) అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. దీర్ఘకాలిక మలబద్ధకంతో బాధపడేవారు బీరకాయను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇది పొట్టలోని మలినాలను క్లీన్ చేసి గ్యాస్ సమస్యలను తగ్గిస్తుంది. బరువు తగ్గడం, బెల్లీ ఫ్యాట్: బీరకాయలో క్యాలరీలు చాలా తక్కువ. ఇది తిన్న తర్వాత కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తుంది, దీనివల్ల అతిగా తినడం తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారు మరియు పొట్ట చుట్టూ ఉన్న కొవ్వును



కరిగించుకోవాలనుకునే వారికి ఇది ఒక 'సూపర్ ఫుడ్'.

కంటి చూపు, గుండె ఆరోగ్యం: బీరకాయలో ఉండే బీటా కెరోటిన్ కంటి చూపును మెరుగుపరుస్తుంది. అలాగే, ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. రక్తపోటును నియంత్రించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. చర్మ సౌందర్యం: రక్తశుద్ధి చేయడంలో బీరకాయ సహాయపడుతుంది. దీనివల్ల మొటిమలు, మచ్చలు తగ్గి చర్మం కాంతివంతంగా మారుతుంది. లోపలి నుండి శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడం వల్ల చర్మం తాజాగా కనిపిస్తుంది. తక్కువ ధరలో లభించే ఈ బీరకాయను వారంలో కనీసం రెండు సార్లు ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల పైన పేర్కొన్న ఎన్నో ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు.

## అందుకే ఈ రేంజ్‌లో ప్రమోషన్స్ చేస్తున్నాం...



నిహారిక కొణిదెల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న రెండో చిత్రం 'రాకాస'. జీ స్టూడియోస్ సమర్పణలో ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ మూవీకి మానస శర్మ దర్శకత్వం వహించగా.. సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఈ చిత్రం నేడు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ మ్యాడ్ నెస్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిహారిక మాట్లాడుతూ.. "రాకాస' కోసం షూటింగ్ చేసిన దాని కంటే ప్రమోషన్స్‌పై ఎక్కువగా ఫోకస్ పెట్టాం. వేం మంచి సినిమాని తీశాం. వేం తీసిన మూవీని జనాల వరకు తీసుకెళ్లాలని ఫిక్స్ అయ్యాం. అందుకే ఈ రేంజ్‌లో ప్రమోషన్స్ చేస్తున్నాం. గ్లింప్స్ నుంచే 'రాకాస' మీద భారీ హైప్ ఏర్పడింది. ఫస్ట్ ఫ్రేమ్ నుంచి చివరి ఫ్రేమ్ వరకు క్లీన్ కామెడీతో ఫ్యామిలీ అంతా కలిసి చూసి హాయిగా నవ్వుకునేలా, ఎంటర్టైన్ అయ్యేలా మా 'రాకాస' ఉంటుంది. మా కాన్సెప్ట్ చాలా కొత్తగా ఉంటుంది. పూర్తిగా హారర్, థ్రిల్లర్ అని కాకుండా.. కామెడీ, ఫ్యాంటసీ, అడ్వెంచర్ ఇలా అన్ని రకాల అంశాలతో ఉంటుంది.

## సముద్రపు అలల్లో కలిసిపోయిన స్టార్ హీరో!

సినీ ఇండస్ట్రీలో వరుసగా జరుగుతున్న విషాదాలు అభిమానులను కలచివేస్తున్నాయి. తాజాగా, బెంగాలీ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు రాహుల్ అరుణోదయ్ బెనర్జీ (43) ఒక ప్రమాదంలో మరణించడం కోట్లాది మందిని గ్భ్రాంతికి గురి చేస్తోంది. ఒడిశాలోని బాలాసోర్ జిల్లా, తలసరి బీచ్ సమీపంలో ఒక సినిమా షూటింగ్ జరుగుతుండగా ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఒక పడవలో సీన్ చిత్రీకరిస్తున్న సమయంలో రాహుల్ అదుపు తప్పి సముద్రపు నీటిలో పడిపోయారు. వెంటనేచిత్ర యూనిట్ సభ్యులు ఆయను బయటకు తీసి దగ్గరలోని ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ప్రమాదంపై బాలాసోర్ పోలీసులు విచారణను వేగవంతం చేశారు. పడవ సీన్ చిత్రీకరిస్తున్నప్పుడు తగిన భద్రతా చర్యలు తీసుకున్నారా? లైఫ్ జాకెట్లు వంటివి అందుబాటులో ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. షూటింగ్ సెట్స్‌లో భద్రతా లోపాలు ఉన్నాయనే అనుమానంతో పశ్చిమ బెంగాల్ పోలీసులు కూడా విచారణలో భాగస్వామ్యమయ్యారు. ఒక స్టార్ హీరో ఇలా సామాన్యంగా నీటిలో మునిగి చనిపోవడం ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## బాలయ్య యాక్షన్ పీక్స్.. 'ఎన్‌బికె111' గ్లింప్స్ చూసేయండి..



నటసింహం నందమూరి బాలకృష్ణ బుధవారం తన పుట్టిన రోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా అభిమానులు రకరకాల కార్యక్రమాలతో కోలాహలం చేస్తున్నారు. బాలయ్య చిన్నారులతో కలిసి తన పుట్టినరోజు జరుపుకున్నారు. అయితే బాలయ్య పుట్టినరోజు సందర్భంగా ఫ్యాన్స్‌కి ఓ సర్‌ప్రైజ్ వచ్చింది. బాలకృష్ణ, గోపిచంద్ మలినేని కలిసి మరో సినిమా చేస్తున్నారనే విషయం తెలిసిందే. ఈ కాంబోలో వచ్చిన 'వీరసింహా రెడ్డి' సినిమా బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు మళ్లీ వీరిద్దరు కలిసి సినిమా చేస్తుండటంతో దానిపై అంచనాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి. 'ఎన్‌బికె111' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమా గ్లింప్స్‌ని విడుదల చేశారు. 'ఎంట్రీ ఆఫ్ ఆన్ ఎరా' పేరుతో విడుదలైన ఈ గ్లింప్స్‌లో బాలయ్య ఫైట్స్ చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు.

## గోపీచంద్ మలినేని మాస్ కౌంటర్..!



నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ 'ఔఃఐ-111'. 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ గ్యాంగ్‌స్టర్‌గా నటిస్తున్న ఈ సినిమాలో ఇప్పటికే లేడీ సూపర్ స్టార్ నయనతార మెయిన్ హీరోయిన్‌గా ఖరారైన సంగతి తెలిసిందే. తాజాగా, ఈ చిత్రంలో మరో యంగ్ బ్యూటీని ఎంపిక చేసుకున్నట్లు పలు పోస్టులు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. సెకండ్ పార్ట్ కోసం మరో హీరోయిన్ అవసరమని, ఆ పాత్ర కోసం డింపుల్ హయాతిని ఎంపిక చేసినట్లు టాక్. 'ఇంత హైప్ ఉన్న సినిమాను ఎలా చెడగొట్టాలో మేకర్స్‌ను చూసి నేర్చుకోవాలి.

## ఒళ్లు దగ్గర పెట్టుకుని మేకింగ్ నేర్చుకోండి.....



బాక్సాఫీస్ దగ్గర 'ధురంధర్: ది రివెంజ్' సృష్టిస్తున్న ప్రభంజనం చూస్తుంటే టాలీవుడ్, బాలీవుడ్ అని తేడా లేకుండా రికార్డులన్నీ గాలిలో కలిసిపోతున్నాయి. ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణవీర్ సింగ్ హీరోగా వచ్చిన ఈ చిత్రం, ఏకంగా రాజమౌళి 'ఖీఖీఖీ' కలెక్షన్లను దాటేసి 1200 కోట్లకు పైగా వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా దుమ్మురేపుతోంది. అయితే, ఇంతటి భారీ సక్సెస్‌పై ఇండస్ట్రీలోని కొందరు ప్రముఖులు మౌనంగా ఉండటం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. తాజాగా, ఈ విషయంపై సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ట్విట్టర్ ద్వారా నిప్పులు చెరిగారు. ఈ సినిమా విజయం అందరినీ స్పేస్‌లోకి నెట్టేసిందా? అందుకే వారి చప్పట్లు ఇక్కడికి వినిపించడం లేదా? లేక ఇదంతా కేవలం ప్రచారమే అని అనుకుంటూ పాత పద్ధతిలోనే సినిమాలు తీద్దామని ప్లాన్ చేస్తున్నారా? అని వర్మ సూటిగా ప్రశ్నించారు. ఇంతటి అద్భుతమైన డైనోసార్ లాంటి సినిమాను చూసి కూడా చూడనట్లు నటించడం మూర్ఖత్వమే అవుతుందని ఆయన హెచ్చరించారు.

EDITED, PRINTED, PUBLISHED, AND OWNED BY J. NARENDER. PRINTED AT: SREE SESHASAI ENTERPRISES, 3-88, CHANDRA THEATRE MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151 AT J.N. PUBLICATION, 76-6-01, BHATSING ROAD, CHAITANYAAPTS, NEAR SWATHI CENTER, BHAVANIPURAM, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH – 521137. RNI NO.: APTEL/26/A0313 EDITOR: J. NARENDER CELL NO.: 9440897445 EMAIL: visionandhra1999@gmail.com